


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 79 | గురువారం 19 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3


## ఇరాన్‌కు వరుస ఎదురు దెబ్బలు

సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనే మరణం తర్వాత ఇరాన్‌కు దెబ్బమీద దెబ్బ తగులుతోంది. టెహ్రాన్‌పై రాత్రికి రాత్రి జరిపిన దాడుల్లో ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మయిల్ ఖతీబ్ మృతి చెందినట్టు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ బుధవారంనాడు ప్రకటించారు. ఇరాన్ సీనియర్ అధికారులు ఎవరినైనా సరే ఎలాంటి అదనపు అనుమతులు అవసరం లేకుండా మట్టుబెట్టాలని మిలిటరీకి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహు స్వేచ్ఛనిచ్చినట్టు ఆయన తెలిపారు.



## అనుకున్న సమయానికి పోలవరం పూర్తి

**గత పాలకలు తీరుతో ప్రాజెక్టులో జాప్యం**

**నిర్వాసితులతో సిఎం చంద్రబాబు సమావేశం**

**నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కు అందచేత**

2లో

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అనుకున సమయానికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత ప్రభుత్వం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. సకాలంలో పూర్తి చేసి గోదావరి జలాలను అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ సందర్భంగా ముంపు గ్రామాల నిర్వాసితులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సమావేశం నిర్వహించారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

దివ్యాంగ శక్తి పథకం ద్వారా లక్షల మందికి మేలు జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. దివ్యాంగ శక్తి ద్వారా 12.75 లక్షల మందికి ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల గౌరవాన్ని పెంచేందుకు ఈ పథకం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. బుధవారం దివ్యాంగ శక్తి పథకాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులతో కలిసి చంద్రబాబు, మంత్రి లోకేశ్ భోజనం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగ శక్తి పథకంపై లబ్దిదారులతో సీఎం మాట్లాడారు.



**దివ్యాంగ శక్తి పథకం ప్రారంభించిన సిఎం**

**12.75 లక్షల మందికి లబ్ది చేకూరుతుందని వెల్లడి**

2లో



## ఐదేళ్లలో జగన్ ఎందుకు వివేకా కేసు తవ్వలేదు

**ఎందుకు దోషులను పట్టుకునే ప్రయత్నం చేయలేదు**

**కడప ఎంపి సీటు కోసమే వివేకా హత్యజరిగింది**

**పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు**

## వాణిజ్య ఎల్పీజీ వాడకంపై కేంద్రం కీలక నిర్ణయం



దేశంలో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ (ఎల్పీజీ)కు ఎలాంటి కొరత లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రజలు ఆందోళనతో అనవసరంగా ఇంధనాన్ని కొనుగోలు చేయవద్దని, సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని భరోసా ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ ఇవాళ ఒక ప్రకటన విడుదల చేసింది. దేశీయంగా ఎల్పీజీ ఉత్పత్తిని దాదాపు 40 శాతం పెంచినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఎల్పీజీ సిలిండర్ల డెలివరీలు యథాతథంగా కొనసాగుతున్నాయని, పక్కదారి పట్టకుండా నిరోధించేందుకు ఆన్‌లైన్ బుకింగ్‌లు, డెలివరీ అథెంటికేషన్ కోడ్ (ణూజ) వాడకాన్ని పెంచామని వివరించింది. దేశీయ అవసరాలకు సరిపడా పెట్రోల్, డీజిల్ ఉత్పత్తి జరుగుతోందని, వీటి దిగుమతుల అవసరం లేదని పేర్కొంది.అదే సమయంలో వాణిజ్య ఎల్పీజీ వాడకాన్ని తగ్గించి,

## ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

రాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యులను ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, పదవీకాలం ముగిసినంత మాత్రాన ప్రజాసేవ ముగిసినట్టు కాదన్నారు. రాజ్యసభ మేధావుల వేదిక అని, ఇక్కడ లభించే జ్ఞానానికి విలువ కట్టలేమని అన్నారు. హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున్ ఖర్గే, శరద్ పవార్ వంటి దిగ్గజ నేతల సహకారాన్ని మరువలేమని, సగానికి పైగా తమ జీవితాన్ని పార్లమెంటుకే అంకితం చేశారని ప్రశంసించారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు వారి నుంచి నేర్చుకోవాల్సినది ఎంతైనా ఉంటుందని సూచించారు. రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదని ప్రధాని మోదీ అన్నారు.ఆయన రాజ్యసభలో ప్రసంగించారు. 59 మంది సభ్యులు రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. తన సందేశంతో ఆ సభ్యులకు వీడ్కోలు పలికిన ప్రధాని మోదీ మాట్లాడుతూ పార్లమెంట్ ఓ ఓపెన్ యూనివర్సిటీ లాంటిదన్నారు.



**రాజ్యసభ ఓ ఓ పెన్ యూనివర్సిటీ**

**సీనియర్ సభ్యుల సేవలు ఇతరులకు ఆదర్శం**

**రిటైర్ అవుతున్న రాజ్యసభ సభ్యుల వీడ్కోలులో ప్రధాని మోడీ**

**మాతో ప్రేమాయణం..మోడీతో అనుబంధం**

**దేవేగౌడపై ఖర్గే ఛతురోక్తులు**

2లో



2లో

## ఏపీలో రూ.70,232 కోట్లతో రైల్వే ప్రాజెక్టుల పనులు

**త్వరలో విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు**

**సిబ్బంది నియామకం పనులు పూర్తి**

**రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి**

## దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన మంత్రి నారా లోకేశ్

2లో

దివ్యాంగుల గౌరవం పెంచేలా ప్రజా ప్రభుత్వం కృషిచేస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రారంభించారు. మంగళగిరి బస్ స్టేషన్ నుంచి పెనుమాక వరకు దివ్యాంగులతో కలిసి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్ ప్రయాణించారు. అనంతరం ఉండవల్లి నివాసంలో 'దివ్యాంగ శక్తి పథకం' లబ్ధిదారులతో జరిగిన ఆత్మీయ విందు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులను ఆత్మీయంగా పలకరించిన మంత్రి లోకేశ్, తన పక్కన కూర్చొన్న శివనాగరాజు, సౌభాగ్య, ఖాశీంబి, అన్నపూర్ణమ్మలతో మమేకమై మాటామంతీ కలిపారు. వారితో కలిసి భోజనం చేశారు.






# ఏపీలో రూ.70,232 కోట్లతో రైల్వే ప్రాజెక్టుల పనులు

త్వరలో విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. విశాఖ రైల్వే జోన్‌పై ఆయన పార్లమెంట్‌లో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నియామకాలు పూర్తయ్యాయని వెల్లడించారు. జోన్ ప్రధాన కార్యాలయ భవనం పునాది పనులు పూర్తయ్యాయని చెప్పారు. ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు లైన్‌కు రూ.2,047 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఏపీలో రూ.70,232 కోట్లతో రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని వివరించారు. జోన్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీఎంఆర్‌డీఏ భవనం 'ది డెక్' సిద్ధమైందని అన్నారు. త్వరలోనే అక్కడి నుంచే పాలన జరుగుతుందని చెప్పుకొచ్చారు. రైల్వేజోన్ కోసం జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నియామకం పూర్తి చేస్తామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. 2009-2014 మధ్య సగటున రూ. 886 కోట్లు ఉంటే, 2025- 26లో ఆంధ్రప్రదేశ్‌కు రికార్డు స్థాయిలో రూ.9,417 కోట్ల కేటాయింపులు జరిగాయని స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రైల్వేట్రాక్ నిర్మాణ వేగం రెట్టింపు అయిందని వివరించారు. ప్రతి ఏటా సగటున 143 కిలోమీటర్ల మేర కొత్త ట్రాక్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఎర్రుపాలెం - అమరావతి - నంబూరు కొత్త రైల్వేలైన్ (57 కిలోమీటర్లు) కోసం రూ. 2047 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ప్రస్తుతం భూసేకరణ పక్రియ ప్రారంభమైందన్నారు. ఏపీలో ప్రస్తుతం రూ. 70,232 కోట్ల విలువైన 39 రైల్వే ప్రాజెక్టులు (కొత్త లైన్లు, డబ్లింగ్) పనులు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. విజయవాడ - గూడూరు మూడవ రైల్వేలైన్, గుంతకల్ - గుంటూరు డబ్లింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు.

# వాణిజ్య ఎల్పీజీ వాడకంపై కేంద్రం కీలక నిర్ణయం



పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) వైపు మళ్లేలా ప్రోత్సహించే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు 10 శాతం అదనపు వాణిజ్య ఎల్పీజీ కోటాను కేటాయించనున్నట్లు ప్రకటించింది. హోటళ్లు, రెస్టారెంట్లు, ఆసుపత్రులు వంటి వాణిజ్య సంస్థలు పీఎన్జీ కనెక్షన్లు తీసుకోవాలని సూచించింది. ఇందుకోసం సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) కంపెనీలు ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నాయని తెలిపింది. ప్రత్యామ్నాయ వంట ఇంధనంగా రాష్ట్రాలకు అదనంగా 48,000 కిలోలీటర్ల కిరోసిన్‌ను కేటాయించామని, గృహ అవసరాలు, సీఎన్జీ రవాణా వంటి కీలక రంగాలకు గ్యాస్ సరఫరాలో ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశవ్యాప్తంగా సీజీడీ నెట్‌వర్క్‌ను విస్తరిస్తూ, పరిశుభ్రమైన ఇంధన వాడకాన్ని ప్రోత్సహించడమే లక్ష్యమని ప్రభుత్వం వివరించింది.

# అనుకున్న సమయానికి పోలవరం పూర్తి

పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కును సీఎం అందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి జీవనాడి అని, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. గత పాలకులు నిర్వాసితులను పట్టించుకోకుండా, వరదల్లో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారని సీఎం విమర్శించారు. ప్రాజెక్టు కోసం తమ ఇళ్లు, భూములను త్యాగం చేశారని సీఎం తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా రూ.226.6 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రకటించారు. గతంలో సంక్రాంతి సందర్భంగా మొదటి విడతగా రూ.800 కోట్లు, దీపావళి సమయంలో రెండో విడతగా రూ.916 కోట్లు చెల్లించినట్లు గుర్తుచేశారు. 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు మొత్తం రూ.1,943.53 కోట్లు చెల్లించామని వివరించారు. మూడోసారి గోదావరి పుష్కరాల నిర్వహణకు ముందే ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ పూర్తికి మరో రూ.5 వేల కోట్లు అవసరమని, ఒక వంతెన కూడా నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలం పోలవరం ప్రాజెక్ట్ అని సీఎం పేర్కొన్నారు. నిర్వాసితులకు పారదర్శకంగా చెల్లింపులు జరుపుతున్నామని చెప్పారు. దళారులను నమ్మవద్దని సూచించారు. ప్రాజెక్ట్ ప్రారంభానికంటే ముందే నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. పోలవరం నిర్వాసితుల పట్ల కూటమి ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉందని.. నిర్వాసిత యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కూడా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రాజెక్ట్ రెండు దశలుగా నిర్మాణం జరుగుతోందన్నారు సీఎం. తొలి దశలో 38,068 మంది నిర్వాసితులు ఉన్నారని తెలిపారు. ప్రతి నిర్వాసితుడికి ఇంటి నిర్మాణానికి రూ.3.5 లక్షలు ఇస్తున్నామని, ఇంటి జాగా కోసం రూ.2 లక్షలకు పెంచినట్లు వివరించారు. కేంద్ర ప్రాజెక్ట్ అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనులు చేపడుతోందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతిన్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో రూ.440 కోట్ల వ్యయంతో కట్టిన డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని.. ఇప్పుడు మళ్లీ రూ.వెయ్యి కోట్లతో నిర్మాణం చేపట్టామన్నారు. 6 -7 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ ఆలస్యమై పోయిందని.. ప్రాజెక్టు ఏమైనా పర్వాలేదనే అహంకార ధోరణితో గత పాలకులు వ్యవహరించారని మండిపడ్డారు. వారం రోజుల్లో డయాఫ్రం వాల్ పూర్తవుతుందని, ప్రాజెక్ట్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఫేర్‌వెల్ లాంటి సందర్భాల్లో పార్టీల మధ్య ఉన్న విబేధాలు సమసిపోతాయన్నారు. మనలో ఒకేరకమైన భావోద్వేగం వస్తుందని, మనతో ఇన్నాళ్లు పనిచేసిన తోటి సభ్యులు తమ జీవితంలో మరో మార్గాన్ని అన్వేషించబోతున్నారని గ్రహిస్తామని ప్రధాని పేర్కొన్నారు. అయితే మళ్లీ రాజ్యసభకు రాలేని వారిని ఉద్దేశిస్తూ.. రాజకీయాల్లో ఫుల్ స్టాప్ అంటూ ఉండదని, మీ కోసం భవిష్యత్తు ఎదురుచూస్తోందని, ఈ దేశ నిర్మాణం కోసం మీ అనుభవాలు చాలా అవసరం ఉంటుందని ప్రధాని తెలిపారు. డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చాలా మృదుస్వభావి అని అన్నారు. కానీ నిత్యం కార్యాచరణలో నిమగ్నమై ఉంటాడన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే గురించి మాట్లాడుతూ ఆయన నిజంగా ఎవర్‌గ్రీన్ అన్నారు. సభ బయట కూడా ఆయన వ్యంగాన్ని , హాస్యాన్ని ప్రదర్శించాలని ఆశించారు. పార్లమెంట్ పక్రియలో ఉన్న ఉభయసభల విధానం గురించి ప్రధాని మోదీ ప్రస్తావిస్తూ.. ఓ చట్టానికి ఆమోదం దక్కాలంటే రెండో అభిప్రాయం అవసరమని, అలాంటి విధానం వల్ల ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఒక సభలో తీసుకున్న నిర్ణయం.. రెండో ఓపీనియన్ కోసం మరో సభకు వెళ్తుందని, అక్కడ జరిగిన చర్చతో నిర్ణయాత్మక విధానం కొత్త రూపు సంతరించుకుంటుదని ప్రధాని అన్నారు. రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యుల వీడ్కోలు సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం నాడు కాసేపు నవ్వులు పూయించారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడను ఉద్దేశించి మాట్లాడుతూ, గత 54 ఏళ్లుగా ఆయన తనకు తెలుసని, ఆయనతో కలిసి పనిచేశానని చెప్పారు. 'అయితే ఏమి జరిగిందో తెలియదు కానీ, ఆయన మాతో ప్రేమ సాగించి మోదీని పెళ్లి చేసుకున్నారు' అంటూ చమత్కరించారు. దీంతో సభలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సహా సభ్యులంతా నవ్వులు చిందించారు. దేశానికి సేవ చేయాలనే తపన కలిగిన వారు రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఎన్నడూ అలసిపోరని ఖర్గే అన్నారు. దేవెగౌడ 1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత సుమారు ఒక ఏడాది పాటు ప్రధానమంత్రిగా ఉన్నారు. దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతిచ్చింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో హెచ్‌డీ దేవెగౌడ 'జేడీఎస్'తో కాంగ్రెస్ పొత్తు సాగించింది. ఆ కూటమి విజయం సాధించింది. దేవెగౌడ కుమారుడు హెచ్‌డీ కుమారస్వామి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2019లో పలువురు కాంగ్రెస్, జేడీఎస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేయడంతో కుమారస్వామి ప్రభుత్వం కూలిపోయింది. ఆ తర్వాత బీజేపీతో జేడీఎస్ పొత్తు పెట్టుకుంది. కాగా, రాజ్యసభ సభ్యుల వీడ్కోలు సెషన్‌లో శరద్ పవార్, డీఎంకే నేత తిరుచ్చి శివతో తన అనుబంధాన్ని కూడా ఖర్గే గుర్తుచేసు కున్నారు. అయితే పవార్, తిరుచ్చి శివ తిరిగి రాజ్యసభకు రాబోతున్నారు. ఖర్గే తన ప్రసంగంలో కేంద్ర మంత్రి, ఆర్‌పీఐ(ఏ) చీఫ్ రామ్‌దాస్ అథవాలేపై కూడా ఛలోక్తులు విసిరారు. 'ఆయన ఎప్పుడూ తన కవితల్లో మోదీని పొగుడుతుంటారు. ఆయనకు మరే ఇతర కవితలు తెలియవేమో' అంటూ చమత్కరించారు.

# దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

ప్రజాసంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని సీఎం చంద్రబాబు వివరించారు. ఇవాళ ప్రారంభించిన ఈ దివ్యాంగ శక్తి పథకం తనకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తోందని చెప్పుకొచ్చారు. తాను, పవన్ కల్యాణ్, లోకేశ్ కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి దివ్యాంగులతో ప్రయాణించటం ఆనందంగా ఉందని చంద్రబాబు అన్నారు. దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వారని తెలిపారు. గతంలో 'చేయూత' కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశామని ప్రస్తావించారు. ట్రైసైకిళ్లతో పాటు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి టూ వీలర్లను అందించామని గుర్తుచేశారు. రూ.500 ఉండే దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచి ఇస్తున్నామని స్పష్టం చేశారు. తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉండే దివ్యాంగులకు రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది పింఛన్ల కోసం రూ.33 వేల కోట్లు ఖర్చుచేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో ఇప్పుడు ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎలాంటి ఛార్జీలు లేకుండా ఐదు రకాల బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించవచ్చని అన్నారు. ఈ సౌకర్యం ద్వారా నెలకు ఒక్కొక్కరికీ రూ.2 వేల దాకా దివ్యాంగులకు ఆదా అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత ఆనందంగా చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమేనని చెప్పుకొచ్చారు. దివ్యాంగులకు అండగా నిలబడాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మహిళల స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ 52 కోట్ల ప్రయాణాలు జరిగాయని ప్రస్తావించారు. దివ్యాంగ సమస్యలపై ఎప్పుడూ పోరాటాలు చేసే మందకృష్ణ మాదిగ, గోనుగుంట్ల కోటేశ్వరావులను తాను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన మంత్రి నారా లోకేశ్

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దివ్యాంగుల గౌరవం పెంచాలని, వారిలో పట్టుదల ఎక్కువ అని అన్నారు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. వారి నుంచి ఎంతో నేర్చుకోవచ్చని అన్నారు. వికలాంగుల ఆత్మగౌరవం ముఖ్యమని లోకేశ్ పేర్కొన్నారు. సమాజంలో కూడా మహిళలను కించపరిచే పదాలను అందరూ విడనాడాలని, ఇందుకోసం తాను పోరాడుతున్నానని అన్నారు.

**ప్రతి ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల** "కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే డీఎస్సీ ద్వారా 16వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేశాం. ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల చేస్తున్నాం. ఇకపై ప్రతి ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల చేసేలా చర్యలు తీసుకుంటాం. ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు రావడం ద్వారా ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి కల్పన జరుగుతుంది. అందుకే అనేక కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నాం. మంగళగిరిలో ప్రభుత్వ భూమి లభ్యత చాలా తక్కువగా ఉంది. అందుకే కాజా వద్ద 75 ఎకరాల భూమి కొనుగోలు చేస్తున్నాం. మంగళగిరికి 4,5 ఐటీ కంపెనీలను తీసుకువస్తాం. సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తుంది" అని లోకేశ్ తెలిపారు.

**అమెరికా వెళ్లడం నా జీవితంలో అత్యుత్తమ నిర్ణయం** స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఎంతో లబ్ధి చేకూరుతోందని లోకేశ్ అన్నారు. స్త్రీలు ఎవరిపై ఆధారపడకూడదని అభిప్రాయపడ్డారు. ఇంటర్ తర్వాత అమెరికా వెళ్లడం తన జీవితంలో అత్యుత్తమ నిర్ణయమని తెలిపారు. అందుకే నా సొంత కాళ్లపై నిలబడగలిగానని, దాదాపు 8 ఏళ్లు నేను అమెరికాలో ఉన్నానని వెల్లడించారు. చదువుతో పాటు ఉద్యోగం చేశానని, దీంతో తనకు ఎంతో అవగాహన వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల యోగక్షేమాలను, ప్రభుత్వం నుంచి అందుతున్న లబ్ధిని ఈ సందర్భంగా మంత్రి అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ అందుకున్న తర్వాత ఐవీఆర్ఎస్ కాల్స్, సీఎం సందేశం వస్తున్నాయా అని వాకబు చేశారు. తమ పిల్లలకు ఉద్యోగ అవకాశం కల్పించడంతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా మంత్రిని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వంలో అన్నివిధాల అండగా ఉంటామని మంత్రి లోకేశ్ వారికి హామీ ఇచ్చారు. వారితో కలిసి ఫోటోలు దిగారు.

# ఐదేళ్లలో జగన్ ఎందుకు వివేకా కేసు తవ్వలేదు

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. ఐదేళ్ల పాలనలో జగన్ ఎందుకు ఈ కేసును తేల్చలేక పోయారని అన్నారు. దీనికి ఎందుకు న్యాయం చేయలేదని నిలదీసారు. బుధవారం విశాఖపట్నంలో షర్మిల పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడారు. కడప ఎంపీ

అవినాశ్‌రెడ్డి.. వివేకా కుమార్తె సునీత మీద చేసిన వ్యాఖ్యలకు తాను చాలా బాధపడ్డానని అన్నారు. వివేకాకు గుండెపోటు వచ్చిందని సునీతనే చెప్పారని.. అవినాశ్‌రెడ్డి మాట్లాడటం చాలా దారుణమని అన్నారు. అవినాశ్‌రెడ్డికి పలుకుబడి, డబ్బు ఉందని, ఎన్ని తప్పులు చేసిన తప్పించుకోవచ్చని అనుకుంటున్నారా..? అని ప్రశ్నించారు. సోషల్ మీడియాను చేతిలో పెట్టుకుని వ్యక్తిత్వ హననం చేయాలనుకుంటున్నారని ధ్వజమెత్తారు. వివేకానంద గుండెపోటుతో చనిపోయారని సాక్షి మీడియాలోనే మొదటగా ప్రచారం చేశారని షర్మిల ప్రస్తావించారు. స్థానికంగా ఉన్న అవినాశ్‌రెడ్డి, సాక్షి యజమాని భారతిరెడ్డి ఎందుకు గుండెపోటని ప్రచారం చేశారో సమాధానం చెప్పాలని నిలదీశారు. ఈ హత్య ముమ్మాటికీ కడప ఎంపీ టిక్కెట్టు విషయంలోనే జరిగిందని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై వివేకానంద స్వయంగా తనతో చర్చించారని తెలిపారు. అవినాశ్‌రెడ్డికి టిక్కెట్టు ఇస్తే, వివేకానంద సపోర్ట్ చేశారని గుర్తుచేశారు. ఎప్పటికైనా వివేకానంద బతికి ఉంటే, తనకు ఇబ్బంది అవుతుందనే కారణంతోనే అవినాశ్‌రెడ్డి ఈ హత్య చేశారని ఆరోపించారు. వివేకా హత్య కేసులో మొదటగా సీబీఐ విచారణ కావాలని జగన్ అన్నారని, ఆ తర్వాత వద్దని కూడా ఆయనే చెప్పారని తెలిపారు. వివేకా కేసును సిట్ అధికారులతో విచారణ చేయిస్తే సరిపోతుందని జగన్ చెప్పారని అన్నారు. ఈ కేసులో సీబీఐ అన్ని ఆధారాలను సేకరించిందని, ప్రధానంగా అవినాశ్‌రెడ్డి పేరును ప్రస్తావించిందని తెలిపారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో ఎందుకు ఒక్క ఆధారం కూడా బయటపెట్టలేక పోయారని ప్రశ్నల వర్షం కురిపించారు. సునీతారెడ్డి చంద్రబాబు కోసం పనిచేస్తున్నారని చెబుతూ.. అవినాశ్‌రెడ్డిని కాపాడుకోవాలని జగన్ ప్రయత్నిస్తున్నారని షర్మిల అన్నారు. సునీతకు ప్రాణహాని ఉందని, అయినా ఆమె పోరాటం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తన తండ్రి హత్య వెనుక ఉన్న నిజాన్ని బయటకు తీసుకురావాలని సునీత పోరాటం చేస్తున్నారని అన్నారు. 'జగన్ అన్నకు కూసింతైనా కనికరం లేదా..? ఇలాంటి అన్న ఉంటే శత్రువులు అనవసరం.. అన్నా అనే పదానికే ఆయనో కళంకం. జగన్ మోహన్‌రెడ్డి బాధితులపట్ల కాకుండా నిందితులపట్ల నిలబడ్డారనే విషయం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి తెలిస్తే ఎంతగానో బాధపడేవారు. వివేకా హత్య కేసులో న్యాయం కోసమే చంద్రబాబును కలిశారని.. నిరంతరం పోరాటం సాగిస్తున్నారని.. కానీ న్యాయం మాత్రం జరగట్లేదని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు.

## పండగల పరమార్థం సేవ జాగ్రత్తలు తీసుకుంటూ నడవాలి

శ్రీ పరాభవ నామ సంవత్సరంలో వ్యక్తిగతంగానూ.. సామాజికంగానూ .. ఆలోచలను సక్రమంగా ఉంచే కాలమని పండితులు చెబుతున్నారు. మార్చి19న ప్రారంభమయ్యే పరాభవనామ సంవత్సరంలో ప్రతి విషయంలో స్పష్టత ఉండే అవకాశంఉంది. ఇంకా విద్యారంగంలో పెనుమార్పులకు అవకాశం.. సమాజ సేవ.. ఐకమత్యత మొదలగు విషయాల్లో గణనీయమైన ప్రభావం ఉంటుంది. ఆర్థిక పరంగా మెరుగైన ఫలితాల కోసం దీర్ఘకాలిక అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పండితులు అంటున్నారు. ఏ పండుగ అయినా.. వ్యక్తిగత శ్రేయస్సుతో పాటు సమాజ శ్రేయస్సు కూడా ముఖ్యం. ప్రతి రోజు సమాజ సేవ చేయడానికి ఎవరికి అవకాశం ఉండదు. అందువలన కొత్త సంవత్సరం రోజు శ్రీ పరాభవ నామ సంవత్సరంలో సేవా సంకల్పంతో ముందడుగు వేసి.. విద్య, వైద్యం, పునరావాస సేవలకు మన వంతు సహకారం అందించి. .వికలాంగులకు..అనాథ పిల్లలకు.. పేదవారికి చేయూత నిచ్చి . వెలుగు అనే ఆశను నింపుదాం. . .. అసలైన పుణ్యకార్యంలో భాగస్వాములయి.. . సమాజానికి మనవంతు సేవ చేద్దాం. ఈ ఏడాది దేశ భవిష్యత్? ఎలా ఉంటుంది.. ఏ పండితుని పంచాంగ శ్రవణం వినాలి.. అనే విషయాల గురించి చర్చించుకుంటున్నారు.. కొత్త సంవత్సరం పరాభవనామ సంవత్సరం.. ప్రపంచానికి సవాళ్ల సంకేతమా.. అవమానాలు.. అపజయాలు ఎలా ఉంటాయి.. అన్న సంశయాలు ఉన్నాయి. జ్యోతిషశాస్త్రం ప్రకారం తెలుగు కొత్త సంవత్సరం శ్రీపరాభవ నామ సంవత్సరంలో రాజకీయంగా సంచలనాలు.. పెనుమార్పులు జరిగే అవకాశం ఉందిం. పలు దేశాల్లో రాజకీయ సంక్షోభానికి దారితీసే పరిస్థితులు ఎక్కువుగా ఉన్నాయి. ఇక ఆర్థిక విషయాలను పరిశీలిస్తే అనేక విధాలుగా ఒడిదుడుకులు ఉండే అవకాశం ఉందని జ్యోతిష్య నిపుణులు చెప్తున్నారు. ఇప్పటికే రష్యా.. ఉక్రెయిన్? యుద్ధం నాలుగేళ్లుగా కొనసాగుతుంది. ఇప్పుడు ఓ పక్క అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు.. ఇరాన్ తో తలపడుతుంది. అటు కొన్ని దేశాలు.. ఇటు కొన్ని దేశాలు ఇప్పటికే తమ మద్దతును ప్రకటించాయి. హార్మోజ్ జలసంధి నుంచి అమెరికా యుద్ధ నౌకలు వెళ్లేందుకు చైనా అభ్యంతరం తెలిపింది. ఇదే బాటలో మరికొన్ని దేశాలు కూడా ఉన్నాయి. అమెరికా ఏమాత్రం వెనక్కుతగ్గడం లేదు. అక్కడ పరిస్థితి అలా ఉంటే పాకిస్థాన్?.. ఆఫ్ఘనిస్తాన్ కూడా ఒకరిపై మరొకరు బాంబులు విసురుకుంటున్నారు. ఈ పరిణామాలు పరాభవనామ సంవత్సరంలో ఇంకా పెచ్చే మీరే అవకాశాలతో పాటు .. ప్రపంచంలో ఆర్థిక పరిస్థితిలో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో ఆటంకాలు, అవరోధాలు, సవాళ్లు, సమస్యలు, అవమానాలను సూచిస్తోంది. కొన్ని దేశాలకు అపజయాలు తప్పవంటున్నారు పండితులు.అంచనా వేస్తున్నారు. . వీటి ప్రభావం పాలకుల మీద, ప్రజల మీద తీవ్రస్థాయిలో ఉండబోతోందని చెబుతున్నారు జ్యోతిష్య పండితులు. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో అవాంఛనీయ ఘటనలు జరిగే అవకాశం ఉందని... ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. పరాభవ నామ సంవత్సరమనే పేరు ముఖ్య ఉద్దేశం అహంకారాన్ని వదిలిపెట్టి జ్ఞానంతో, వినయంతో లోపాలను సరిదిద్దుకుని అధిగమించడం, పురోగతి చెందడమే అయినా.. ప్రజలు.. పాలకులు..తీసుకొనే నిర్ణయాలతో ప్రతికూల పరిణామాలు జరిగే అవకాశం ఉంది. ఏది ఏమైనా కొత్త సంవత్సరంలో ఎవరికి వారు జాగ్రత్తగా ఉంటే విజయాలు, సాఫల్యాలను సాధించే అవకాశం కూడా ఉందని కూడా పండితులు చెబుతున్నారు.

## ఉగాది పచ్చడి వైశిష్ట్యం కాలంలో మార్పులను తట్టుకునే ఔషధం

తెలుగువారి కొత్త సంవత్సరం ప్రారంభం కానుంది. తెలుగు పంచాంగం ప్రకారం చైత్రమాసం శుద్ధ పాడ్యమి రోజున ఉగాది పండుగతో కొత్త సంవత్సరం ఆరంభం కానుంది. ఈ ఏడాది ఉగాది పండుగ మార్చి 19న వచ్చింది. ఉగాది పండుగ రోజు అందరూ కచ్చితంగా ఉగాది పచ్చడి తినాలని పండితులు చెబుతుంటారు. అసలు ఆ రోజు ఉగాది పచ్చడి ఎందుకు తినాలి. ఎన్ని రోజులు వసంత గమన శుభవేళ.. పచ్చగా కళకళలాడే ప్రకృతి పరంగా.. రేవతి నక్షత్ర ప్రవేశంతో.. చైత్ర శుద్ధ పాడ్యమి గురువారం రోజున ఉగాది పండుగ .. శ్రీ పరాభవ నామ సంవత్సర కాలగమనం ఆరంభమవుతుంది. ఉగాది పచ్చడిని ఒక్కో చోట ఒక్కో విధంగా తయారు చేస్తుంటారు. అందులో తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులను తప్పకుండా ఉండేలా చూస్తారు. ఈ పచ్చడి కోసం చెరకు, అరటి పళ్ళు, మామిడి కాయలు, వేప పువ్వు చింతపండు, జామకాయలు, బెల్లం, జీలకర్ర, మిరపకాయ వంటివి వాడుతుంటారు. ఇన్ని కలిపి చేసిన ఉగాది పచ్చడిని ఒక మహాఔషధమని అంటారు పెద్దలు. ఈ ఉగాది పచ్చడిని ఈ పండుగ నుంచి శ్రీరామనవమి వరకూ లేదాచైత్ర పౌర్ణమి వరకు ప్రతిరోజూ ఉంటే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని. ఆ సంవత్సరమంతా రోగాలేవీ దరిచేరవనే నమ్మకం కూడా ఉంది. ఆయుర్వేద శాస్త్రం ప్రకారం ఉగాది పచ్చడిని నింబకుసుమ భక్షణం...అశోకకళికా ప్రాశనం అంటారు. రుతువులలో వచ్చే మార్పుల వల్ల వచ్చే రోగాల నుంచి రక్షణగా, ఈ పచ్చడిని ఔషధంగా తీసుకోవడం పూర్వం నుంచే అనవాయితీగా వస్తోంది. పచ్చడిలో ఉండే వేప పువ్వు కడుపులో ఉన్న నులిపురుగులను చంపేస్తుంది. వేపగాలి ఆటలమ్మ అమ్మోరు వంటి అంటురోగాలను దగ్గరకి రానివ్వకుండా కాపాడుతుంది మామిడి యాంటీ వైరల్ లక్షణాలు కలిగి ఉంది. మిరియాలు దగ్గు జలుబు, పైత్యాలను అదుపులో ఉంచుతాయి. బెల్లం రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చింతపండు మలబద్ధకాన్ని, నీరసాన్ని తగ్గిస్తుంది. ఉప్పు ఎండాకాలంలో వచ్చే హైడ్రేషన్ని తగ్గిస్తుంది. సంవత్సరం అంతా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సమానంగా తీసుకోవాలనే సందేశాన్ని కూడా ఉగాది పచ్చడి ఇస్తుంది. బెల్లం- తీపి అనేది సంతోషానికి, ఉప్పు- జీవితంలో ఉత్సాహానికి... వేప పువ్వు- చేదు బాధ తాలూకు అనుభవాలకు, చింతపండు- పులుపు నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులకు, పచ్చి మామిడి ముక్కల పులుపు- కొత్త సవాళ్లకు.. కారం సహనం కోల్పోయేట్టు చేసే పరిస్థితులకు సంకేతం అని చెప్తారు.ఉగాది పచ్చడి ఒక మహాఔషధమని పెద్దలు చెబుతుంటారు. ఈ ఉగాది పచ్చడిని శ్రీరామ నవమి వరకూ లేదా చైత్ర పౌర్ణమి వరకు ప్రతిరోజూ తీసుకోవాలి. అలా 9 లేదా15 రోజుల పాటు ఈ ఉగాది పచ్చడి తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందంటారు. ఉగాది పచ్చడిలో ఉండే వేప పువ్వు కడుపులో ఉన్న నులిపురుగులను చంపేస్తుంది. వేపగాలి ఆటలమ్మ, అమ్మోరు మొదలైన వ్యాధులను దగ్గరకు రానీయదు. మామిడి యాంటీ వైరల్ లక్షణాలు కలిగి ఉన్నది. ఇది కఫము, వాతము, పైత్యాలనే మూడు దోషాలను అదుపులో ఉంచుతుంది. మనకు వచ్చే జబ్బుల్లో చాలా వరకూ వీటివల్లే వస్తాయి.. 'శతాయుర్వజ్ర దేవయ సర్వ సంపత్రాయచ.. సర్వతిష్ట వినాశయ నిబంకదళ బక్షణమ్' అనే శ్లోకం పఠించి ఉగాది ప్రసాదాన్ని స్వీకరించాలి. పంచాంగ శ్రవణం వినాలి. మంచి ఆశయాలతో ముందడుగు వేయాలి.

# దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





## 'దివ్యాంగ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 18 ( నంది పత్రిక )** దివ్యాంగులు సమాజంలో ఆత్మగౌరవంతో, సమాన అవకాశాలతో జీవించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇంద్రధనుస్సు' కార్యక్రమంలో భాగంగా 'దివ్యాంగ శక్తి' (ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం) పథకాన్ని స్థానిక నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి ఫరూక్ దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు 100% ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా వారిపై ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా, వారు స్వేచ్ఛగా తిరిగేలా ప్రభుత్వం భరోసా ఇస్తోందని తెలిపారు . ఈ పథకం ద్వారా దివ్యాంగులు విద్య, ఉపాధి, మరియు ఆరోగ్య అవసరాల కోసం ఎక్కడికైనా సులభంగా వెళ్లవచ్చు అని . ఇది వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని అన్నారు . ఏ ఒక్క పౌరుడు వివక్షకు గురికాకూడదనే లక్ష్యంతో, అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్న ముఖ్యమంత్రి గారి సంకల్పానికి ఈ కార్యక్రమమే నిదర్శనం అన్నారు. అనంతరం మంత్రి ఫరూక్ లబ్ధిదారులతో నేరుగా ముఖాముఖి నిర్వహించి, పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. 10వ తరగతి పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ అంతరాయం లేని మార్గాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , రజియా సుల్తానా, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య స్థానిక క్లస్టర్ మరియు యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, ఏపీఎస్ఆర్టీసీ, రెవెన్యూ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో దివ్యాంగ లబ్ధిదారులు పాల్గొన్నారు.







# ఎండల నుండి ప్రజలను కాపాడాలి సిపిఎం

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 18 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని శ్రీనివాస సెంటర్, సంజీవనగర్, గాంధీ చౌక్ సెంటర్,మున్సిపల్ కార్యాలయం ఎదురుగా, తదితర ప్రధాన సెంటర్లలో చలువ పందిళ్ళను ను ఏర్పాటు చేసి ప్రజలను ఎండల నుండి కాపాడాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దర్శనం.లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ వేసవికాలం రావడంతో ఎండలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, రాష్ట్రంలోనే అత్యధికంగా నంద్యాలలో ఇప్పటికే 42 డిగ్రీల పైనే ఎండ తీవ్రత ఉందని, ముఖ్యంగా శ్రీనివాస సెంటర్ నుండి సంజీవనగర్ గేట్ వరకు రోడ్డు నిర్మాణం చేపడుతుండడంతో ఇబ్బందులు తప్పడం లేదని, అలాగే గాంధీచౌక్ నుండి నూనెపల్లి కు వచ్చే ప్రధాన రహదారిలో రామనాథ్ థియేటర్ నుండి రాజ్ థియేటర్ (టీడీపీ కార్యాలయం )వరకు రావాలంటే 30 నిమిషాల సమయం పడుతుండడంతో ఎండలకు తట్టుకోలేక వాహనదారులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, బయటకు రావాలంటే ట్రాఫిక్ లో ఎక్కడ ఇరుక్కుపోయి ఎండకు తట్టుకోలేక కింద పడిపోతానేమో అన్న భయంతో ప్రజలు ఉన్నారని, ముఖ్యంగా రంజాన్,ఉగాది, ఈస్టర్ పండుగలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలు పండగ సరుకులు,వస్తువులను కొనుక్కునేందుకు వెళుతున్నారని రద్దీ బాగా పెరుగుతుందని,అందువలన ట్రాఫిక్ భారీగా పెరిగిపోతుందని ట్రాఫిక్ సిగ్నల్స్ పడిన సమయంలో ఎక్కువసేపు నిలుచుండడంతో ఆరోగ్యం క్షీణించుతుందని ప్రజలు వాపోతున్నారని, విద్యార్థులకు పరీక్షలు ఇదే సమయాలలో ఉండడం వలన చాలావరకు పూర్తిగా ట్రాఫిక్ నిలిచిపోతుందని, వెంటనే విద్యార్థులను ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించాలని ప్రధాన సెంటర్లలో చలువ పందిళ్ళను ఏర్పాటు చేసి ప్రజలను ట్రాఫిక్ సమస్యల నుండి,ఎండల తీవ్రత నుండి కాపాడాలని డిమాండ్ చేశారు. అభివందనములతో దర్శనం లక్ష్మణ్ సిపిఎం పట్టణ కార్యదర్శి నంద్యాల

# దివ్యాంగులకు ఉగాది, రంజాన్ పండుగ సరుకుల కిట్ల పంపిణీ

**డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మహమ్మద్ రఫీ ల సౌజన్యంతో 30 మంది పేద దివ్యాంగులకు పండుగ కిట్లు అందజేశారు**

**దివ్యాంగులకు ఐఎంఏ వైద్యుల సహకారం కొనసాగిస్తాం: డాక్టర్ మధుసూదన్ రెడ్డి**



**నంద్యాల సిటీ బ్యూరో ?మార్చి 18 ( నంది పత్రిక )** ఉగాది, రంజాన్ పండుగలు పురస్కరించుకుని బుధవారం నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో, నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నంద్యాల కార్యదర్శి ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ మహమ్మద్ రఫీ ల సౌజన్యంతో 30 మంది పేద దివ్యాంగులకు పండుగ సరుకుల కిట్లను ఐఎంఏ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ మహమ్మద్ రఫీ లు మాట్లాడుతూ ఐఎంఏ నంద్యాల తరపున దివ్యాంగులకు నిరంతరం సహకారం అందజేస్తున్నామని, హిందూ ముస్లింలకు ప్రధాన పండుగలైన ఉగాది, రంజాన్ పురస్కరించుకుని పేద దివ్యాంగులకు పండుగ సరుకులు అందజేయడం జరిగిందని అన్నారు. దివ్యాంగులు పండుగ బాగా చేసుకునేందుకు తోడ్పడే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేశామన్నారు. దివ్యాంగులకు నంద్యాల వైద్యుల సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామన్నారు. ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి.రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం, లయన్స్ క్లబ్ సభ్యుడు రామయ్య, కళారాధన కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి, దివ్యాంగులు పాల్గొన్నారు

# అధికారులకు కలిసి వస్తున్న శిక్షణలు

**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 18 :** శిక్షణల పేరుతో సభ్యులకు నిర్వహిస్తున్న సమావేశాలు కొందరు అధికారులకు కల్పవృక్షంలా మారుతూ ఉన్నాయి. దీంతో కొందరు అధికారులు శిక్షణ ద్వారా వచ్చిన సొమ్మును గుట్టు చప్పుడు కాకుండా జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు గుప్పు మంటున్నాయి. మండల పరిషత్ కార్యాలయాల్లో నెలలో ఏదో ఒక విధంగా సభ్యులకు కిందిస్థాయి సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయి. సమావేశంలో పాల్గొనే సభ్యులకు భోజన సౌకర్యాలతో పాటు, స్వల్పంగా బత్తారూపంలో ప్రభుత్వం చెల్లిస్తూ ఉంటుంది. ఈ చెల్లింపు విధానంలో కొందరు సిబ్బంది చేతివాటాన్ని పరదర్శిస్తున్నారని విమర్శలు వినవస్తున్నాయి. బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మూడు నెలల కాలంలో పదికి పైగా సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. సమావేశాలకు హాజరైన వారికి పెళ్లి భోజనాలు గుర్తుకొచ్చేలా పసందైన వంటకాలతో శిక్షణకు వచ్చిన సభ్యులకు రుచి చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే శిక్షణకు వచ్చిన సభ్యులు పదుల సంఖ్యలో లేనప్పటికీ వందల సంఖ్యలో హాజరైనట్లుగా నమోదు చేసి వారికి బత్తాల రూపంలో వచ్చే సొమ్మును కొందరు నొక్కేస్తున్నారని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఉగాది పండుగ సమీపిస్తున్న వేళ శిక్షణ కార్యక్రమం ఇద్దరు సిబ్బందికి కలిసొచ్చింది. నిన్నటికి నిన్న బండి ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల అభివృద్ధి పై సుస్థిర అభివృద్ధి అనే అంశంపై ప్రత్యేకంగా వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ సర్పంచులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని అధికారులు బహిర్గతం చేయకపోవడం విమర్శలకు దారితీస్తూ ఉంది. బండి ఆత్మకూరు మండలంలో 200 పైగా గ్రామ వార్డు సభ్యులు ఉండగా 15 మంది గ్రామపంచాయతీ సర్పంచులు ఉన్నారు. నిన్న జరిగిన సమావేశానికి కడమల కాలువ వెంగళరెడ్డిపేట బండి ఆత్మకూరు చెందిన ఆరు మంది సభ్యులు మాత్రమే హాజరయ్యారు. హాజరైన సభ్యులకు భోజన సౌకర్యంతో పాటు కలిపి ఒక్కొక్కరికి 290 రూపాయలు చెల్లించాల్సి ఉంది. సమావేశానికి ఆ సభ్యుడు హాజరై ఉంటేనే బత్తా చెల్లించాల్సి ఉంటుంది. సమావేశానికి వచ్చిన సభ్యుడు హాజరైనట్లు ఆన్లైన్లో నమోదు చేసుకొని అటెండెన్స్ వేసుకోవాల్సి ఉంటుంది. ఆధార్ ఓటిపి ద్వారా అటెండెన్స్ వేసుకొని సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. శిక్షణ కార్యక్రమానికి సభ్యులు తక్కువగా హాజరు కావడంతో మిగిలిన సొమ్మును ఎలా రాబట్టుకోవాలని అధికారులు జిమ్మిక్కులు చేసే ప్రయత్నాలు చేశారు అందుబాటులో ఉన్న కార్యదర్శులను సిబ్బందిని కార్యాలయానికి రప్పించుకొని వాళ్ల ద్వారా ఓటీపీల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశారనేది చర్చనీయాంశమౌతూ ఉంది. సమావేశానికి సభ్యులు పదుల సంఖ్యలో కూడా హాజరు కాలేదన్న విషయాన్ని ఎంపీడీవో దృష్టికి తీసుకొని వెళ్తే, ఎంపీడీవో గాయత్రి వేరే విధంగా సమాధానం ఇచ్చారు. సభ్యులు సమావేశానికి రాకపోవడం ఏమిటి? టంచనుగా అందరూ భోజన సమయానికి హాజరయ్యారు కదా! అంటూ చెప్పుకొచ్చారు. ఇలా అధికారులు ఒకరికొకరు పొంతనలేని సమాధానాలు చెబుతూ ఉండటం వల్ల, కార్యాలయంలో జరుగుతున్న శిక్షణలు కింది స్థాయి సిబ్బందికి కలిసి వస్తున్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహమే లేదు. సమావేశాలకు భోజనాలు తెప్పించే విషయంలో, బత్తాల చెల్లి విషయంలో కార్యాలయంలో ఇద్దరు కింది స్థాయి సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారన్న విషయం కూడా ప్రస్తుతం గుప్పుమంటూ ఉంది. భోజనాలు తెప్పించే విషయంలో ఆ ఇద్దరే కక్కుర్తి పడుతున్నారు అన్న విషయాన్ని తెలుసుకున్న కొందరు కిందిస్థాయి సిబ్బంది ముక్కున వేలు వేసుకుంటూ వారు ప్రవర్తిస్తున్న తీరును అసహ్యించుకుంటున్నారు.

# మాటల మాంత్రికుడుడ ఎమ్మార్వో ఉదయ భాస్కర్ రాజును సస్పెండ్ చేయాలి: కేవీపీఎస్




**బద్వేల్, మార్చి 18: (నంది పత్రిక)**మండల తహసీల్దార్‌గా పనిచేసిన ఉదయ భాస్కర్ రాజును వెంటనే సస్పెండ్ చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జకరయ్య డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించకుండా నెలల తరబడి ఆఫీసు చుట్టూ తిప్పుతూ నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజా స్పందన కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదులు, ఆర్డీవో కార్యాలయం నుంచి పంపిన అర్జీలు ఎమ్మార్వో కార్యాలయానికి చేరినా వాటిలో ఒక్కటీ పరిష్కారం కాలేదన్నారు. ప్రజలు నేరుగా అర్జీలు ఇవ్వడానికి వెళ్లినప్పుడు కూడా అవమానకరంగా మాట్లాడటం, కార్యాలయంలోనే హేళన చేయడం జరుగుతుందని విమర్శించారు. క్రింది స్థాయి సిబ్బంది అయిన వీఆర్వోలు, వీఆర్ఏలను కూడా అర్జీదారుల ముందే తిట్టడం వంటి ఘటనలు జరిగినట్లు తెలిపారు. ఉదయ భాస్కర్ రాజుపై పూర్తి స్థాయి విచారణ జరిపితే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. ఎన్ఓసీ, ఆన్‌లైన్ పనుల పేరుతో కొంతమంది నుంచి లక్షల రూపాయలు తీసుకుని పనులు పూర్తి చేయకుండా వాయిదా వేస్తున్నారని ఆరోపించారు.ఇలాంటి అధికారిని వెంటనే సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని, లేకపోతే పోరుమామిళ్ల మండలానికి వస్తే ప్రజలతో కలిసి ఆందోళనలు చేపడతామని జిల్లా అధికారులను హెచ్చరించారు.

# దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్







## నంద్యాల కలెక్టరేట్ ప్రాంగణంలో ఆత్మీయ కలయిక దివ్యాంగుల సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి ఫరూక్

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 18 ( నంది పత్రిక )** దివ్యాంగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న ఆదరణకు, మమకారానికి నేడు నంద్యాల కలెక్టరేట్ సాక్ష్యంగా నిలిచింది. 'దివ్యాంగ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించిన అనంతరం, రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో దివ్యాంగులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మంత్రి ఫరూక్ స్వయంగా దివ్యాంగుల మధ్య కూర్చుని, వారితో కలిసి భోజనం చేస్తూ ఆత్మీయంగా మాట్లాడారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలు వారికి అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. భోజన సమయంలో దివ్యాంగులు తమ ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకురాగా, వాటిని సానుకూలంగా విన్న ఆయన, తక్షణమే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని భరోసా ఇచ్చారు. భోజనం అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఈ రోజు మీ అందరితో కలిసి కూర్చుని భోజనం చేయడం నాకు ఎంతో తృప్తినిచ్చిందని . మిమ్మల్ని దివ్యాంగులుగా చూడటం లేదు, నా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని అన్నారు . మీ చిరునవ్వులే మా ప్రభుత్వానికి అసలైన బలం." అని తెలిపారు. భోజన సమయంలో మీరు నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను నేను స్వయంగా నోట్ చేసుకున్నానని . వీటన్నింటినీ తక్షణమే పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించానని తెలిపారు . అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఇప్పటివరకు ప్రయాణం కోసం మీరు ఇబ్బందులు పడేవారు. కానీ ఇప్పుడు 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా మీరు ఎక్కడికైనా ఉచితంగా వెళ్లవచ్చు అని . ఇది కేవలం పథకం కాదు, మీ ఆత్మగౌరవ ప్రయాణం." అని తెలిపారు శారీరక వైకల్యం మీ ప్రతిభకు అడ్డంకి కాకూడదని . విద్య, ఉపాధి రంగాల్లో మీరు రాణించేలా ప్రభుత్వం అన్ని రకాల మద్దతు ఇస్తుందని . మీలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే మా సంకల్పం అన్నారు. ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో మాది సంక్షేమ పాలన అని, వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే మా ధ్యేయం." అన్నారుమంత్రి ఫరూక్ గారు ప్రోటోకాల్ పక్కన పెట్టి తమతో కలిసి సామాన్యుడిలా భోజనం చేయడం పట్ల దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆత్మీయ భోజన కార్యక్రమంలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, రజియా సుల్తానా, దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఇతర రెవెన్యూ మరియు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారి(67)పై ప్రమాద ప్రాంతాలను పరిశీలించిన...డీఎస్పీ





**మర్రిపాడు మార్చి 18నంది పత్రిక :** నెల్లూరు – ముంబై జాతీయ రహదారి(67) ప్రమాదాల నివారణలో భాగంగా ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల సమీపంలో పలు బ్లాక్ స్పాట్ ప్రదేశాలను డీఎస్పీ వేణుగోపాల్ పరిశీలించారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ రావు, ఆధ్వర్యంలో మర్రిపాడు సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాస్ రావు, ఆత్మకూరు ఎస్ఐ జిలాని పోలీస్ సిబ్బంది కార్యక్రమం లో పాల్గొన్నారు .బ్లాక్ స్పాట్ల ప్రాంతాలైన నెల్లూరు పాలెం, డి. సి పల్లి, నందవరం కూడలి, మర్రిపాడు అచ్చమాంబ తదితర ప్రాంతాలలో డిఎస్పీ పర్యటించారు జాతీయ రహదారిపై డ్రోన్లు ఆపరేట్ చేసి ప్రమాదాలకు కారణాలను గుర్తించారు రోడ్డు ప్రమాదాలు నియంత్రించాలంటే ఎలాంటి పరిష్కారాలు, ముందస్తు జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, క్యాట్ ఐస్, లైటింగ్, రంబబుల్ స్ట్రిప్స్ ఏర్పాటుపై డిఎస్పీ సంతృప్తి వ్యక్తం చెసారు.మర్రిపాడు పోలీస్ స్టేషన్ ను సందర్శించి జాతీయ రహదారి ఫై ఏర్పాటు చేసిన ప్రమాద నివారణ లో వేగ నియంత్రణ కు ఏర్పాటు చేసిన ఇసుక డ్రమ్ములు చూసి సంతృప్తి వ్యక్తం చెసారు. ఈ కార్యక్రమం లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ రావు, మర్రిపాడు సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాస్ రావు, ఆత్మకూరు ఎస్ఐ జిలాని పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు సిద్ధం కావాలి






## -ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం

**నంద్యాల ప్రతినిధి. మార్చి 18 . (నంది పత్రిక ):**నంద్యాలలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ మరియు సొసైటీ సంయుక్తంగా "అలుమ్ని మెంటార్‌షిప్: క్రాఫ్టింగ్ యువర్ కెరీర్ పాత్" అనే అంశంపై ఒక రోజు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల పూర్వ విద్యార్థులు మిస్టర్ బి. మాధవ రావు (ఫిజికల్ డిజైన్ ఇంజనీర్, ఇంటెల్ కార్పొరేషన్, బెంగళూరు), మిస్టర్ ఎన్. సురేష్ (వెరిఫికేషన్ ఇంజనీర్, మేవిన్ సిస్టమ్స్, బెంగళూరు) మరియు మిస్టర్ ఎన్. ఆదిత్య రెడ్డి (జూనియర్ డిజైన్ వెరిఫికేషన్ ఇంజనీర్, మేవిన్ సిస్టమ్స్, బెంగళూరు) హాజరయ్యారు.విద్యార్థులు తమ చదువు పూర్తి చేసిన తర్వాత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎలా సిద్ధం కావాలి మరియు సెమీకండక్టర్ రంగంలో ఉన్న అవకాశాల గురించి నిపుణులు వివరించారు.మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా డిజైన్ ఇంజనీరింగ్‌లో నైపుణ్యాలను ఎలా మెరుగుపరుచుకోవాలో విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, ప్రస్తుత విద్యార్థులకు మెంటార్‌లుగా ఉండి సహకరిస్తామని హామీ ఇచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఇటువంటి అలుమ్ని ప్రోగ్రామ్స్ ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈసిఈ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ డాక్టర్ వై. మల్లికార్జున రావు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బి. ఆలేఖ్య హిమబిందు పర్యవేక్షించగా, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటింటికి కాషాయ జెండాలు తోరణాలు పంపిణీ



**నంద్యాల ప్రతినిధి. మార్చి 18 . (నంది పత్రిక ):**చింతలపల్లె వాసు ఆధ్వర్యంలో బేటి పేట అరుణతి నగర్ లో ఇంటింటికి కాషాయ జెండాలు తోరణాలు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో పెద్దలు గోళ్ళ సుదర్శన్ పాలూరు సుబ్బారావు ఆది నారాయణ బిజెపి నాయకుడు శంకర్ సాత్విక్ రెడ్డి. అరుంధతి నగర్ కు చెందిన నర్సింహ మరియు బయట కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ మాట్లాడుతూ గతంలో కూడా వాసు భవాని బట్టలు భవాని పూజ ముగ్గుల పోటీలు మరి ఎన్నో సేవా కార్యక్రమంలో చేస్తున్నాడు ఇలాంటి కార్యక్రమాలు పేదవారికి చేయడం వల్ల వాళ్లకు మనోధైరం కలుగుతుందని తెలిపారు.మరియు పాలూరు సుబ్బారావు మాట్లాడుతూ ఈ ఉగాది నాడు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఒకరికి ఒకరు సోదరి సోదరా భావాలతో కలిగి ఉండాలని ఎల్లప్పుడూ మన హిందూ ధర్మాన్ని కాపాడుతూ ఉండాలని తెలిపారు మరియు చింతలపల్లి వాసు మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుండి ఇలాంటి సేవా కార్యక్రమంలో దాతల సహకారంతో చేస్తున్నానని దాతలు లేకుంటే నేను ఎలాంటి కార్యక్రమాలు చేసే వారిని కాదు వాళ్లకు సపోర్ట్ ఉంది కాబట్టి ముందు ముందుకు మరిన్ని కార్యక్రమాలను చేస్తానని తెలిపారు.అలాగే మనకి ఎన్ని ఇబ్బందులు వచ్చినా కూడా మనం మతం మారడం సరైన మార్గం కాదు మన హిందూ ధర్మం చాలా గొప్పది హిందువుని గర్వించు హిందువుగా జీవించు.

# ఎండల నుండి ప్రజలను కాపాడాలి -సిపిఎం



**నంద్యాల ప్రతినిధి. మార్చి 18 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలోని శ్రీనివాస సెంటర్, సంజీవనగర్, గాంధీ చౌక్ సెంటర్,మున్సిపల్ కార్యాలయం ఎదురుగా, తదితర ప్రధాన సెంటర్లలో చలువ పందిళ్ళను ను ఏర్పాటు చేసి ప్రజలను ఎండల నుండి కాపాడాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దర్శనం.లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ వేసవికాలం రావడంతో ఎండలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, రాష్ట్రంలోనే అత్యధికంగా నంద్యాలలో ఇప్పటికే 42 డిగ్రీల పైనే ఎండ తీవ్రత ఉందని, ముఖ్యంగా శ్రీనివాస సెంటర్ నుండి సంజీవనగర్ గేట్ వరకు రోడ్డు నిర్మాణం చేపడుతుండడంతో ఇబ్బందులు తప్పడం లేదని, అలాగే గాంధీచౌక్ నుండి నూనెపల్లి కు వచ్చే ప్రధాన రహదారిలో రామనాథ్ థియేటర్ నుండి రాజ్ థియేటర్ (టీడీపీ కార్యాలయం )వరకు రావాలంటే 30 నిమిషాల సమయం పడుతుండడంతో ఎండలకు తట్టుకోలేక వాహనదారులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, బయటకు రావాలంటే ట్రాఫిక్ లో ఎక్కడ ఇరుక్కుపోయి ఎండకు తట్టుకోలేక కింద పడిపోతానేమో అన్న భయంతో ప్రజలు ఉన్నారని, ముఖ్యంగా రంజాన్,ఉగాది, ఈస్టర్ పండుగలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలు పండగ సరుకులు,వస్తువులను కొనుక్కునేందుకు వెళుతున్నారని రద్దీ బాగా పెరుగుతుందని,అందువలన ట్రాఫిక్ భారీగా పెరిగిపోతుందని ట్రాఫిక్ సిగ్నల్స్ పడిన సమయంలో ఎక్కువసేపు నిలుచుండడంతో ఆరోగ్యం క్షీణించుతుందని ప్రజలు వాపోతున్నారని, విద్యార్థులకు పరీక్షలు ఇదే సమయాలలో ఉండడం వలన చాలావరకు పూర్తిగా ట్రాఫిక్ నిలిచిపోతుందని, వెంటనే విద్యార్థులను ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించాలని ప్రధాన సెంటర్లలో చలువ పందిళ్ళను ఏర్పాటు చేసి ప్రజలను ట్రాఫిక్ సమస్యల నుండి,ఎండల తీవ్రత నుండి కాపాడాలని డిమాండ్ చేశారు.

# నకిలీ డాక్యుమెంట్లతో భూమి ఆక్రమణ యత్నండ బాధితుడికి ప్రాణహాని బెదిరింపులు

**కాశినాయన, మార్చి 18: (నంది పత్రిక):** వైయస్సార్ కడప జిల్లా, కాశినాయన మండలంలోని ఇటుకులపాడు గ్రామంలో భూమి వివాదం తీవ్రరూపం దాల్చింది. సర్వే నెంబర్ 458లో ఉన్న 18.40 సెంట్ల రిజిస్ట్రేషన్ భూమిని కొందరు వ్యక్తులు నకిలీ పత్రాలతో ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ దౌర్జన్యానికి దిగుతున్నారని గ్రామానికి చెందిన గంజికుంట సుబ్బరాజేశ్వరరావు తీవ్ర ఆరోపణలు చేశారు.తన భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేసి, అప్పటి నుంచి సాగులో ఉంచుకున్నప్పటికీ, మైదుకూరు ప్రాంతానికి చెందిన వ్యక్తి పేరుతో దొంగ పాస్‌బుక్కులు సృష్టించి కొందరు స్థానికులు కుమ్మక్కై కబ్జాకు యత్నిస్తున్నారని ఆయన వెల్లడించారు. ఈ క్రమంలో తనపై బెదిరింపులు, మానసిక వేధింపులు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ఈ అంశంపై పోలీసులకు, రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరం న్యాయస్థానాన్ని



ఆశ్రయించగా, అన్ని పత్రాలను పరిశీలించిన కోర్టు బాధితుడి పక్షాన ఇంట్రీమ్ ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేసినప్పటికీ, దానిని పట్టించుకోకుండా మళ్లీ భూమిలోకి ప్రవేశించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఇటీవల సాగు చేస్తుండగా ప్రాణహాని బెదిరింపులు ఎదుర్కొన్నట్లు, దీనిపై కేసు నమోదు అయినట్లు తెలిపారు. అయినప్పటికీ, "భూమి మాది కాదు" అంటూ తప్పుడు ప్రచారం చేస్తూ పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేస్తున్నారని ఆరోపించారు.

చట్టపరమైన చర్యలు అవసరం:ఈ ఘటనపై పోలీసులు సీరియస్‌గా తీసుకుని నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగానకిలీ పత్రాల సృష్టిపై ఘాజ 420 (మోసం), 468 (ఫోర్జరీ), 471 (నకిలీ పత్రాల వినియోగం)దౌర్జన్యం, బెదిరింపులపై ఘాజ 506 (క్రిమినల్

ఇంటిమిడేషన్), 447 (ట్రెస్‌పాస్)వంటి సెక్షన్లు నమోదు చేసి కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అధికారులు వెంటనే స్పందించి, భూమి యాజమాన్యంపై స్పష్టత తీసుకువచ్చి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత ఉద్రిక్తం అయ్యే అవకాశముందని స్థానికులు భావిస్తున్నారు.

# నూతన కౌలు చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి

## -ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

**నంద్యాల ప్రతినిధి. మార్చి 18 . (నంది పత్రిక ):**కౌలు రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు నంద్యాల జిల్లాలో డిమాండ్ల సాధనకై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో నాయక్ కి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆర్గనైజిగ్ సెక్రెటరీ కె భాస్కర్ రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పి బాల నరసింహులు రైతు సంఘం నాయకుడు వెంకటపతి డిమాండ్లతో కూడిన మెమొరాండం ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో ప్రతి ఏటా పోటీ నుండి కోటి 50 లక్షల ఎకరాలు సాగు జరుగుతుండగా అందులో 80 శాతం భూమిలో కౌలు సాగులో ఉంది సాగుదారులలో 70 శాతం మంది కౌలు రైతులే ఉన్నారని ప్రొఫెసర్ రాధాకృష్ణ కమిటీ నివేదిక స్పష్టం చేసింది. ఇంతటి కీలక పాత్ర పోషిస్తున్న కౌలు రైతులకు నేటికీ బ్యాంకు రుణాలు పెట్టుబడి సాయం. ఇన్సూరెన్స్ వడ్డీ రాయితీ ఇతర పంటల సబ్సిడీ పథకాలు అమలు జరగడం లేదు. ఈ నేపథ్యంలో కౌలు రైతుల జీవితాలను మెరుగు పరచడానికి ప్రభుత్వం తక్షణమే ఈ క్రింది డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వానికి తెలియజే యుచున్నాం.ఎన్నికల హామీ మేరకు కౌలు రైతులకు నూతన చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి. గ్రామ సభల ద్వారా అసలైన కౌలు రైతులను గుర్తించి. భూ యజమాని ప్రమేయం (సమ్మతి) తొ సంబంధం లేకుండానే కౌలు గుర్తింపు కార్డులు ఏప్రిల్ నుండి జారీ చేయాలి.సాగు చేస్తున్న ప్రతి కౌలు రైతు పేరును ఈ - పంట పోర్టల్ నమోదు చేసి వారికి ప్రభుత్వం అందించే వివిధ పథకాల ప్రయోజనాలు కౌలు రైతులకు అందేలా చూడాలి.భూ యజమాని పాత బకాయిలతో నిమిత్తం లేకుండా పంట హామీపై కౌలు రైతులకు రెండు లక్షల వరకు సున్నా వడ్డీ రుణాలు బ్యాంకులు అందించాలి.అన్నదాత సుఖీభవ పథకం కింద భూమిలేని ప్రతి కౌలు రైతుకు 20వేల ఆర్థిక సాయం అందించాలి. గత రెండేళ్ల బకాయిలను కూడా వెంటనే విడుదల చేసి కౌలు రైతులకు ఇవ్వాలి.కౌలు రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలి.వ్యవసాయ. ఉద్యాన .బ్యాంకింగ్ .పథకాలు అమలు కోసం ప్రత్యేక యంత్రాంగాన్ని నియమించాలి.కౌలుకు చేసుకున్న రైతు కుటుంబాలకు భరోసా. సి.సి.ఆర్. సి.కార్డు లేకపోయినా పంచనామా నివేదిక ఆధారంగా బాధిత కౌలు రైతు కుటుంబాలకు



10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. పంట దిగుబడి పెంచేందుకు సూక్ష్మ పోషకాలు మరియు నాణ్యమైన ధ్రువీకరించబడిన విత్తనాలను యంత్ర పరికరాలు 90% రాయితీపై కౌలు రైతులకు అందించాలి.పకృతి విపత్తులు సంభవించి పంటలు దెబ్బతిన్నప్పుడు ఏ న్యూమరేషన్. చేసి ఇన్ పుట్ సబ్సిడీ అందించాలి.కిసాన్ క్రెడిట్ కార్డులు కౌలు రైతులందరికీ కిసాన్ విశిష్ట ను గుర్తింపు సంఖ్యను జారీ చేయాలి.సాగు చేస్తున్న కౌలు రైతులకు శాశ్వత కౌలు గుర్తింపు కార్డు జారీ చేయాలి. సబ్ విధానాన్ని రద్దుచేసి కిసాన్ క్రెడిట్ కార్డులు కిసాన్ విశిష్ట గుర్తింపు కార్డు సంఖ్య ఇవ్వాలి వ్యవసాయ ఉద్యాన బ్యాంకింగ్ శాఖలు అమలు చేస్తున్న అన్ని పథకాలు వర్తింపజేయాలి.పై డిమాండ్ల సాధనకై జిల్లాలో కౌలు రైతులందరిని సమీకరించి భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని రైతు సంఘం నాయకులు జి.సోమన్న ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రామాపురంలో బీజేపీ కిసాన్ మోర్చా ఏర్పాటు






**బండిఆత్మకూరు నందిపత్రిక మార్చి 18:** బండిఆత్మకూరు మండల పరిధిలో ఉన్న రామాపురం గ్రామంలో బి జె పి కిసాన్ మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో 15మందితో కూడిన బి జె పి గ్రామ కిసాన్ మోర్చా కమిటీ ని ఏర్పాటు చేశారు. జిల్లా లో భారతీయ పార్టీని బలోపేతం చేయడమే ధేయంగా జిల్లా లోని ప్రతి గ్రామంలో బీజేపీ కిసాన్ మోర్చా గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి తెలిపారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి వి యన్ మాధవ్,కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కిసాన్మోర్చా గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారని అందులో భాగంగా నంద్యాల జిల్లాలో కిసాన్ మోర్చా కమిటీలు వేస్తున్నామని బిజ్జం సుబ్బారెడ్డి తెలిపారు. ప్రధానమంత్రి మోడీ విధానాలు గ్రామ ప్రగతికి ఎంతగానో పడుతున్నాయని, అలాగే ముఖ్యంగా రైతుల కోసం వ్యవసాయ రంగం కోసం కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్న తీర్పట్ల నమ్మకంతో బిజెపికి అన్ని గ్రామాల్లో రైతులు పెద్ద ఎత్తున చేరబోతున్నారని బిజ్జం తెలియజేశారు. వచ్చే నెలలో ఏప్రిల్ 6వ తేదీ బిజెపి ఆవిర్భావ దినోత్సవం నాటికి జిల్లాలోని చాలా గ్రామాల్లో గ్రామ కిసాన్మోత్సవం కమిటీ ఏర్పాటు చేస్తామని విజయం తెలిపారు. కిసాన్ మోర్చా గ్రామ కమిటీల సహకారంతో మన ఊరు మన జెండా కార్యక్రమం 10 గ్రామంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అభివృద్ధి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని విజయం సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డోలు శంకరయ్య, బేరి హరిబాబు, డోలు రామకృష్ణుడు,నీలకంఠం శ్రీకాంత్,గాజుల వెంకటేష్, సాయన్నగారి రామకృష్ణ, గుంటూరు మహేష్,ఎర్రమోహన్, గుండూరి వెంకటరమణ, దబడపల్లి వెంకటరమణ, బంగి వెంకటేష్,చాకలి ఎల్లయ్య,వడ్డే ఎల్లయ్య, రామశెట్టి భాస్కర్, తో పాటు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్




**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 18 ( నంది పత్రిక )** గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో మార్చి 25 తేదీ స్థానిక ఎన్టీఆర్ షాది ఖానా నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న , స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి తో కలిసి మంత్రి ఎన్ఎండి ఫరూక్ పోస్టర్లను రిలీజ్ చేశారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 13 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనబోతున్నాయని . దాదాపు 920 పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు . ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రివర్యులు నారా లోకేష్ గారు సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు

# చిన్నారులకు ఉచిత దంత పరీక్షలు




**నంద్యాల ప్రతినిధి. మార్చి 18 . (నంది పత్రిక ):**ప్రపంచ నోటి ఆరోగ్య పరిరక్షణ దినోత్సవం సందర్భంగా నంద్యాల టెక్కె మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాయలసీమ బ్రాంచి, నంద్యాల దంత వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ దంత వైద్యులు డా "కె.కిశోర్ కుమార్,డా"వరుణ్ కుమార్,డా"సూర్య ప్రకాష్,డా"సునీల్ జాషువా,డా"జయసింహ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులకు దంత పరీక్షలు జరిపి, దంతధావనం గురించి అవగాహన కల్పించారు.110 మంది విద్యార్థులకు,6 మంది ఉపాధ్యాయులకు పేస్ట్ లు ఉచితంగా పంపిణీ చేశారు.



# ఉగాది పురస్కారాలు



బండిఆత్మకూరు నందిపత్రిక మార్చి 18: పశు సంవర్ధక శాఖలో విశిష్ట సేవలు అందించినందులకు గాను ఆ శాఖలోని అధికారులకు ఉగాది పురస్కారాలు లభించాయి. రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా పశు సంవర్ధఖ శాఖలో ఈ అవార్డుల కార్యమాన్ని ప్రవేశపెట్టింది. వెలుగోడు పశుసంవర్ధక శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేస్తున్న ఆకుల వెంకటేశ్వర్లు,బోయేరేవుల లో ఆహా శంకర్ నాయక్,బండిఆత్మకూరు పశువైద్యాధికారి నాగేళ్ల అనూష పురస్కారాలకు ఎంపిక అయ్యారు.జిల్లా కేంద్రంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు ఏ డి వెంకటేశ్వర్లు ను,డాక్టర్ అనూష ను ఆహా శంకర్ నాయక్ ను శాలువాలతో,మేమెంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగస్థులు వారిని అభినందించారు.

## జిల్లా ప్రజలకు ఉగాది , రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలిపిన ...
## కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



కర్నూలు నంది పత్రిక......కర్నూలు జిల్లా ప్రజలకు ఉగాది , రంజాన్ పండుగల శుభాకాంక్షలను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ మాట్లాడుతూ... శ్రీ పరాభవ నామ” ఉగాది తెలుగు ప్రజల నూతన సంవత్సర ఆరంభాన్ని సూచించే శుభపర్వదినమని పేర్కొన్నారు.రంజాన్ పండుగ పరస్పర స్నేహభావం, సహానానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. కర్నూలు జిల్లా ఎల్లప్పుడూ మత సామరస్యానికి ప్రతీక గా ఉంటుందన్నారు. జిల్లా ప్రజలు ఈ పండుగలను ప్రశాంతంగా, ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మరోసారి జిల్లా ప్రజలకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శుభాకాంక్షలు తెలియజేశారు .

# దివ్యాంగుల పాలిట వరం 'దివ్యాంగ శక్తి' పథకం..!





**ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి జేసీ డా. నిధి మీనా తోకలిసి 'దివ్యాంగ శక్తి' పథకం బస్సు సేవలు ప్రారంభోత్సవం**

**జిల్లాలో 540 బస్సుల్లో దాదాపు 3000 మంది లబ్ధిదారులకు చేకూరనున్న లబ్ది**

కడప, బ్యూరో చీఫ్ మార్చి 18 : నంది పత్రిక ఉగాది కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'దివ్యాంగ శక్తి' పథకం.. దివ్యంగుల పాలిట వరం... అని రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి ప్రశంశించారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు... మంగళగిరి ఆర్టీసీ బస్టాండు నుండి దివ్యంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించే “దివ్యంగ శక్తి“ పథకానికి శ్రీకారం చుట్టారు. జిల్లా స్థాయిలో కడప ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి.. జేసీ డా. నిధి మీనా తోకలిసి 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఉచిత బస్సు పాసులను అందజేసి.. 'దివ్యాంగ శక్తి' బస్సులను పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అపురూపమైన ఉగాది కానుకగా.. 'దివ్యాంగ శక్తి' పథకాన్ని అమలు చేసి ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం అభినదనీయం అన్నారు. ఈ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుందని మరోసారి నిరూపించింది. గతేడాది డిసెంబర్ 3న నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని మాటిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ మాట నిలబెట్టుకుని నిజమైన నాయకుడిగా ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నారన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని కల్పించిన ముఖ్యమంత్రి.. మరో అడుగు ముందుకేసి.. దివ్యంగ శక్తి పథకం ద్వారా దివ్యంగులకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని కల్పించడం గర్వించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రంలో 2.38 కోట్ల మంది మహిళలు స్టర్ శక్తి పథకం ద్వారా...లబ్ది పొందుతుండగా.. పథకం ప్రారంభం నటి నుండి ఇప్పటి వరకు.. వైయస్సార్ కడప జిల్లా ఆర్టీసి మహిళల ఉచిత ప్రయాణానికి సుమారు 100 కోట్ల రూపాయలు ఖర్చుచేయడము జరిగిందన్నారు. ఈ ఖర్చు ప్రభుత్వానికి భారం అయినా కుడా.. దివ్యంగులకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలనే ఆలోచనతో.. 'దివ్యాంగ శక్తి' పథకానికి ట్రీకరం చుట్టారన్నారు.

**'స్త్రీశక్తి' బస్సులే 'దివ్యాంగ శక్తి'కి వర్తింపు** ప్రస్తుతం 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు, 100 శాతం కంటి చూపు కోల్పోయిన వాళ్లకు, 100 శాతం మూగ, చెవిటి వారికి, అలాగే 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న మానసిక దివ్యాంగులు మాత్రమే ఏపీఎస్ ఆర్టీసీ సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో వీరికి 50 శాతం రాయితీ లభిస్తోందన్నారు. 100 శాతం అంధత్వం, మానసిక వైకల్యం ఉన్నవారితో వచ్చే సహాయకులకు 50 శాతం రాయితీ లభిస్తోందన్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం 'దివ్యాంగ శక్తి' పథకం కింద దివ్యాంగులకు పూర్తిగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోందన్నారు. 40 శాతం, లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు అందరికీ స్త్రీశక్తి పథకం కింద వర్తించే బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. ఆ విధంగా దివ్యాంగులు ఇకపై సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఒక్క రూపాయి కూడా ఛార్జీ లేకుండా రాష్ట్రమంతా ప్రయాణం చేసే వెసులుబాటు లభించింది. అంతేకాదు, వారితో పాటు వచ్చే సహాయకులకు ఈ బస్సుల్లో 50 శాతం రాయితీని కల్పిస్తోందన్నారు.

**4 నుంచి 21 వర్గాలకు పథకం విస్తరణ** ఇప్పటివరకు కేవలం 4 వర్గాల దివ్యాంగులకు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం.. ఇకపై 21 రకాల వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఈ సౌకర్యాన్ని విస్తరించడం గర్వించదగ్గ విషయం అన్నారు. శారీరక-మానసిక దివ్యాంగులు, ఆటిజం, నాడీ సంబంధ వ్యాధులు, పార్కిన్సన్స్, తలసేమియా, హీమోఫిలియా, సికిల్ సెల్ వంటి వ్యాధిగ్రస్తులకు ఈ పథకంతో మరింత ఆర్థిక వెసులుబాటు కలుగనుందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ రవాణా వ్యవస్థలో 1.71 లక్షల దివ్యాంగులకే లబ్ది చేకూరుతుండగా... పథకం విస్తరణతో ఇకపై 11.16 లక్షల మంది దివ్యాంగులకు, 33,800 మంది సహాయకుల (50% రాయితీతో)కు కలిపి మొత్తం 12.76 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుందన్నారు. ఉచిత ప్రయాణానికి అవసరమైన డిజిటల్ పాస్‌లు మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్, ఏపీఎస్ ఆర్టీసీ యాప్ ద్వారా పొందవచ్చన్నారు. అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్లలోని 134 కౌంటర్లలో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య సేవలు అందుతాయన్నారు. జేసీ డా. నిధి మీనా మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే ప్రతీ వందమందిలో 37 మంది మగవాళ్లు ఉంటే, 63 మంది మహిళలే ఉంటున్నారు. ఇది స్త్రీ శక్తి పథకం ఎంతలా సూపర్ హిట్ అయ్యిందో చెబుతోంది. దివ్యాంగ శక్తి కూడా ఇంతే ఆదరణ పొందుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. దివ్యాంగులకు సమాజంలో సరైన స్థానం, గుర్తింపు, గౌరవం కల్పించే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'దివ్యాంగ శక్తి' పథకంను ప్రవేశ పెట్టిందన్నారు. ప్రస్తుతము కడప జిల్లాలో ఈ పథకము ద్వారా 540 బస్సులలో ఉచితముగా ప్రయాణించుటకు వీలు కలుగుతుందని, సుమారు 3000 దివ్యాంగుల బస్సు పాసులు జారీ చేయడం జరిగిందన్నారు. వీరందరూ ఈ దివ్యాంగ శక్తి పథకము ద్వారా ఉచితముగా ప్రయాణించుటకు అవకాశం కలిగిందని, ఇప్పటివరకు జారీ చేసిన పాసుల గడువు తీరెంతవరకు ఉపయోగించుకొని తదుపరి రెన్యువల్ చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. బస్సు పాసులు లేని 40% అంతకంటే ఎక్కువ వైకల్య శాతము ఉన్నవారికి దివ్యాంగ శక్తి వర్తించేలా బస్సు పాసులు ఆయా డిపోల యందు జారీచేస్తారన్నారు. ఇందుకు గాను సదరం సర్టిఫికేట్ ను పొందుపరచవలసి ఉంటుందన్నారు.

పూర్తిగా దృష్టి లోపం ఉన్న వారికి (100%), శారీరక / మానసిక వైకల్యం 69 శాతానికి పైగా ఉన్న వారికి తోడుగా ఎస్కార్టును అనుమతిస్తూ, వారికి 50% రాయితీ టికెట్ జారీచేస్తారన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్నట్లుగానే నాన్-స్టాప్, ఇంటర్ స్టేట్, అల్ట్రా డీలక్స్, సప్తగిరి బస్సులలో దివ్యాంగులకు 50 శాతము రాయితీతో ప్రయాణ సౌకర్యము అలాగే కొనసాగుతుందన్నారు.దివ్యాంగ శక్తి పథకము అమలవుతున్న సంధర్భముగా ప్రయాణీకుల పట్ల, ప్రత్యేకించి దివ్యాంగుల పట్ల మర్యాద పూర్వకముగా ప్రవర్తించవలెనని కోరారు. బస్ స్టేషన్ మేనేజర్లు/ కంట్రోలర్స్ / ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వారి పట్ల మర్యాద పూర్వకముగా ప్రవర్తించాలని, వారు అడిగిన వాటికి వినయపూర్వకముగా సమాధానాలు చెప్పాలని ఆదేశించడమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి వెంకటపతి, జిల్లా ప్రజా రవాణా అధికారి వేణు గోపాల్ రెడ్డి, కడప ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్. చైతన్య నిరంజన్, ఆర్టీసీ అధికారులు, స్థానిక నాయకులు శ్రీనివాసులు రెడ్డి, లబిదారులైన దివ్యంగులు, వారి సహాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

**అల్ మేవా ను అభినందించిన జిల్లా కలెక్టర్**

**పేదలను ఆదుకోవాలి - జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు, నంది పత్రిక....ముస్లిం మైనారిటీ ఉద్యోగుల సంఘం ద్వారా పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ఆల్ మైనారిటీ వెల్ఫేర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణి కలెక్టర్ చేతులమీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పండుగను సంతోషంగా జరుపుకోలేని స్థితిలో ఉన్న సుమారు 200 మంది పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి లబ్ధిదారునికి ₹600 విలువైన నిత్యావసర సరుకులు (బియ్యం, కిరాణా) మరియు పాలు, స్వీట్లు వంటి పండుగ ఖర్చుల కోసం ₹400 నగదును కలిపి మొత్తం ₹1000 విలువైన తోఫాను అందచేయడం జరిగిందన్నారు. పేదలను ఆదుకోవడం పుణ్య కార్యక్రమమని ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు..కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ సబిహా పర్వీన్, జిల్లా ముస్లిం మైనారిటీ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ ముక్తియార్ బాషా, జనరల్ సెక్రెటరీ రియాజ్ బాషా, వైస్ ప్రెసిడెంట్ జాకిర్ హుస్సేన్, ఫైనాన్స్ సెక్రటరీ షఫీ అహ్మద్, ఉమెన్ సెక్రెటరీ సహారా భాను, స్టేట్ కౌన్సిల్ మెంబర్ జమిల్ ఉద్దీన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సఫియుల్లా బైగ్, అబ్దుల్ కాలిక్, ఇంతియాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం వారు ఇచ్చే పథకాల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం



కల్లూరు నంది పత్రిక......కల్లూరు మండల పరిధిలోని బుధవారం నెరవాడ గ్రామంలో రైతన్న-మీకోసం కార్యక్రమం జరిగినది. ఇందులో భాగంగా వ్యవసాయ సహాయ వ్యవసాయ సంచాలకులు శాలురెడ్డి , మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి ,సయ్యద్ హుస్సేన్ పీర్ , వి ఎ ఎ రక్షిత మరియు నెరవాడ టిడిపి ఇంచార్జ్ జాఫర్ , సింగిల్ విండో డైరెక్టర్ కాంతా మోహన్ రెడ్డి, ఏపీ సిఎన్ఎఫ్ ఇంచార్జ్ చిన్న సూరన్న, గ్రామ పెద్దలు ఖడ్గప్పాని నాయుడు భాస్కర్ నాయుడు పెద్ద భాష, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు నా మద్దిలేటి, మద్దిలేటి , తిరుమలేష్ అల్లిపీర, అల్లా బకాష్, మిన్నెలా, ఫీల్డ్ అసిస్టెంట్ తిమ్మప్ప మరియు ఏడిఏ శాలు రెడ్డి మాట్లాడుతూ పంటల గురించి మెలకువలు మరియు పకృతి వ్యవసాయంలో నవ ధాన్యాల సాగు ప్రభుత్వం వారు ఇచ్చే పథకాల గురించి ప్రజలకు అవగాహన తెలపడం జరిగింది.

# రావమ్మా వసంత లక్ష్మి!

నంది పత్రిక; తొలి సంధ్య వేళలో ఉషస్సు రెక్కలు విప్పి వసంతాగమనానికి వేదికను సిద్ధం చేయగా.. చిగురించిన కొమ్మపై కోయిలమ్మ 'కుహు కుహు' గీతాలతో భూపాల రాగాల స్వాగత తోరణాలు కడుతోంది!

లేలేత మామిడి పిందెలు కొమ్మకొమ్మన రాబోయే బంగారు ఫలాల గుత్తులై మురిసిపోతుంటే.. నింగిలోని వెన్నెల కాంతిని పులుముకున్నట్లు వేపపూత పరిమళాలు మనసుల్లో నవ కాంతులు వెదజల్లుతున్నాయి!

వృక్షాలన్నీ చిద్విలాసంతో కొత్త చిగుళ్ళు తొడగగా..ప్రకృతి ప్రసాదించిన షడ్రుచుల సమ్మేళనమిది! సృష్టి ఆరంభానికి ప్రతీకైన ఈ ఉగాది పర్వదినాన వసంతం కురిపిస్తున్న శుభవేళ.. ఇది మంగళకర వేళ!

అరిషడ్వర్గాలను ప్రక్షాళన చేసే షడ్రుచులు సేవించిసుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని..నూతన సంవత్సరానికి భక్తితో ఆహ్వానం పలుకుదాం!ప్రకృతిని ప్రేమిస్తూ.. కాలుష్య రహిత నవ సమాజాన్ని నిర్మిద్దాం!నీ రాకతో ఆశలు కొత్త చిగుళ్ళు తొడగాలి..మన ఆచార వ్యవహారాలే మన ప్రగతికి అడుగులు కావాలి!పంచాంగ శ్రవణంతో కాలగతిని తెలుసుకుంటూ..మా ఇంట వెలుగులు నింపేందుకు రావమ్మా.. 'ఉగాది లక్ష్మి'!ఆరోగ్య సూత్రాలు, ఆచార సంప్రదాయాలు..పండుగ అంతరార్థం, పారమార్థిక సత్యాలు తెలుసుకుంటేనేమనుగడ ధన్యం.. ఈ మానవ జన్మ సార్థకం! నవ్వుతూ.. నవ్విస్తూ.. ఆనందంగా ఓలలాడించేందుకు

రావమ్మా వసంత లక్ష్మి!

కొప్పుల ప్రసాద్
నంద్యాల

# కౌలు రైతు సమస్యలను పరిష్కరించండి

**కౌలు రైతు సంఘం కర్నూలు జిల్లా కార్యదర్శి కే తిమ్మయ్య**




కర్నూలు నంది పత్రిక......కౌలు రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగిన ధర్నా కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగనాథం మరియు కౌలు రైతు సంఘం కర్నూలు జిల్లా కార్యదర్శి కే తిమ్మయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు చెప్పిన విధంగా కౌలు రైతు చట్టాన్ని తక్షణమే తీసుకొని వచ్చి గ్రామ సభల ద్వారా అసలైన కౌలు రైతులకు గుర్తించి భూ యజమాని ప్రమేయం లేకుండా గుర్తింపు కార్డులు ఏప్రిల్ నెల నుంచే యాడ్ చేయాలని అదేవిధంగా భూమి యజమానితో సంబంధం లేకుండా పంట హామీపై కవులు రైతుకు రెండు లక్షల వరకు సున్నా వడ్డీ రుణాలు అందించాలని ఆ దిశగా ఈ ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రతి కౌలు రైతుకు వర్తింపజేయాలని కౌలు రైతు సంక్షేమానికి ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు రైతు కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషన్ చెల్లించాలని ప్రతి కౌలు రైతుకు కిసాన్ క్రెడిట్ కార్డులు కిషన్ విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి సి మహేష్, తుగ్గలి మండలం రైతు నాయకులు నరసింహులు కల్లూరు మండలం రైతు సంఘం మండల కార్యదర్శి బి బి రాముడు, , పుల్లన్న,బి సుంకులు, భాష,ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# నగర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



కర్నూలు నంది పత్రిక..... కర్నూలు నగర ప్రజలకు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పరాభవ నామ సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. చేదు అనుభవాలను మర్చిపోతూ.. ఆత్మీయత అనుబంధాలను పెంచుకుంటూ జీవించాలని తెలియజేసే పండగ ఉగాది అని అన్నారు.

## రాజకీయాల్లోకి రావడంపై క్లారిటీ ఇచ్చిన నారా రోహిత్

టాలీవుడ్ నటుడు నారా రోహిత్ తన రాజకీయ రంగప్రవేశంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అటు సినీ, ఇటు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన భవిష్యత్ ప్రణాళికలపై స్పష్టతనిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడి కుమారుడిగా, లోకేశ్ కు సోదరుడిగా రాజకీయ నేపథ్యం ఉన్నప్పటికీ... రోహిత్ ఇప్పటి వరకు సినిమాలకే పరిమితమయ్యారు. తాజాగా ఆయన మాట్లాడుతూ, “కచ్చితంగా రాజకీయాల్లోకి వస్తాను. కానీ దానికి ఇంకా సమయం ఉంది. సరైన సమయంలో నా రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిస్తాను“ అని తెలిపారు.

# "దివ్యాంగ శక్తి" పథకం తో దివ్యాంగులకు లబ్ధి





### జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి
### పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
### " కుడా " చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు, నంది పత్రిక......**దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న " దివ్యాంగ శక్తి " పథకం దివ్యాంగులకు లబ్ధి చేకూరుతుందని , పండుగ వాతావరణంలో నిర్వహించడం ఆనందదాయకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. కర్నూలు కొత్త బస్ స్టాండ్‌లో నిర్వహించిన దివ్యాంగ శక్తి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ముఖ్య అతిథిగా హాజరై పథకాన్ని ఘనంగా ప్రారంభించారు.దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి అందుబాటులో సేవలను మరింత విస్తరించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... దివ్యాంగులకు పెన్షన్ ద్వారా జిల్లాలోని 30,150 మంది దివ్యాంగులకు ప్రతి నెల రూ.18 కోట్ల 66 లక్షల మొత్తాన్ని నేరుగా వారి ఇంటికే వెళ్లి ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో దివ్యాంగుల సాధికారత కోసం ఇప్పటి వరకు 76 ల్యాప్‌టాప్‌లు, 65 టచ్ ఫోన్లు, 40 ట్రైసైకిళ్లు, 142 వీల్‌చైర్లు పంపిణీ చేయగా, త్వరలోనే మరో 70 మోటరైజ్డ్ ట్రైసైకిళ్లు అందించనున్నట్లు తెలిపారు. అలాగే, దివ్యాంగులకు సంబంధించిన బ్యాక్‌లాగ్‌లో ఉన్న 17 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు, మిగిలిన విభాగాల్లో ఖాళీల వివరాలు సేకరించి మరో నోటిఫికేషన్ కూడా త్వరలో ఇవ్వనున్నట్లు చెప్పారు. వైజాగ్‌లో పని చేసిన అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, దివ్యాంగుల్లో ఉన్న ప్రతిభ, సంకల్పం ఎంతో గొప్పదని, సాధారణ వ్యక్తుల కంటే ఎక్కువ సామర్థ్యం ఉన్నట్లు తాను ప్రత్యక్షంగా గమనించినట్లు కలెక్టర్ తెలిపారు. క్రీడా రంగంలో కూడా అనేక మంది దివ్యాంగులు విశేష ప్రతిభ కనబరుస్తున్నారని ప్రశంసించారు. దివ్యాంగ శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రభుత్వం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ అంగ వైకల్యం ఉన్న వారు అర్హులని, సదరం సర్టిఫికెట్, డిజేబిలిటీ గుర్తింపు కార్డు ఆధారంగా ఈ సౌకర్యం పొందవచ్చని చెప్పారు. అర్హత బట్టి వారి సహాయకులకు 50 శాతం రాయితీ కూడా ఉంటుందని పేర్కొన్నారు. గుర్తింపు కార్డు లేదా పాస్ లేని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మార్చి 18 నుండి ఈ ఉచిత ప్రయాణ సదుపాయం అమలులోకి వచ్చినట్లు, డిజిటల్ పాస్‌లు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రయాణ సమయంలో తప్పనిసరిగా ఒరిజినల్ పాస్ వెంట ఉంచుకోవాలని సూచించారు.ఆర్టీసీ ద్వారా అందిస్తున్న సేవలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడానికి ఐవీఆర్ఎస్ కాల్స్ నిర్వహిస్తున్నట్లు, బస్ స్టేషన్లలో త్రాగునీరు, శౌచాలయాలు, శానిటేషన్ వంటి సౌకర్యాల మెరుగుదల కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో రూ.50 లక్షలు ఖర్చు చేయగా, మరిన్ని పనుల కోసం రూ.1.2 కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేస్తున్నామని వివరించారు. ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్ లకు సరైన సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోరారు.జిల్లాలో అక్షరాస్యత శాతం పెంపునకు "అక్షరాంధ్ర" కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున మహిళలకు విద్య అందిస్తున్నట్లు, జిల్లాలో 1,62,000 మందికి పరీక్షలు నిర్వహించగా 99.08 శాతం ఉత్తీర్ణత సాధించడం సంతోషకరమని తెలిపారు. బాల్యవివాహాలను అరికట్టి, ఆడపిల్లల విద్యపై దృష్టి సారించాలని, పాత ఆలోచనలను విడిచిపెట్టి వారికి ఉన్నత విద్య అందించాలని మరియు ప్రోత్సహించాలని సూచించారు.పండగ వాతావరణంలో దివ్యాంగులకు ఉచిత బస్సు సదుపాయం వారి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళలకు అందించిన విధంగానే, దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు సదుపాయం అందించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. పేదల పట్ల ముఖ్యమంత్రికి ప్రత్యేక శ్రద్ధ ఉందని, సూపర్ సిక్స్ వంటి పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ సంక్షేమ పథకాలను నిరంతరం అమలు చేస్తుండటం కూటమి ప్రభుత్వం నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఇటువంటి దూరదృష్టి కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , దేశంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఉండటం రాష్ట్ర ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దివ్యాంగులకు మూడు చక్రాల మోటార్ సైకిళ్లు అందజేసి వారికి సహాయపడిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పదవిలో చంద్రబాబు నాయుడు ఉన్నంతవరకు రాష్ట్ర ప్రజలకు ఎటువంటి భయం అవసరం లేదని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి పలు పరిశ్రమలు తీసుకువచ్చి, అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈరోజు దివ్యాంగులకు అందించిన ఈ సదుపాయం కూడా ఆ దిశలోనే ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. రాష్ట్రంలో పేదరికం నిర్మూలననే ముఖ్యమంత్రి లక్ష్యమని తెలిపారు. కర్నూలు జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన తక్కువ కాలంలోనే ప్రధానమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ సభాముఖంగా అభినందించారు , ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.విభిన్న ప్రతిభావంతులకు గౌరవంసంక్షేమ పథకాలతో మెరుగైన జీవనం

**జిల్లా టి. డి.పి అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ** ఈ సందర్భంగా గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ... ఒకప్పుడు దివ్యాంగుల పరిస్థితి బాగుండేది కాదని , ప్రస్తుతం ప్రభుత్వం వారిని గౌరవంగా "విభిన్న ప్రతిభావంతులు"గా సంబోధిస్తూ వారి గౌరవాన్ని పెంచిందని తెలిపారు. సమాజంలో వారికి సమాన స్థానం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు దేవుడు ప్రత్యేకమైన ప్రతిభను ప్రసాదించాడని, ఆ ప్రతిభను గుర్తించి అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. కూటమి ప్రభుత్వం వారి సంక్షేమానికి కట్టుబడి ఉండి, జీవనోపాధి, సామాజిక భద్రత, గౌరవప్రదమైన జీవనానికి అనువైన చర్యలు చేపడుతోందని వివరించారు. రాష్ట్రంలో సుమారు 11 లక్షల విభిన్న ప్రతిభావంతులు ఉన్నారని పేర్కొంటూ, వారికి అందిస్తున్న పెన్షన్‌ను రూ.3000 నుండి రూ.6000కి పెంచడం ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. అలాగే 40 శాతం దివ్యాంగత కలిగిన వారికి ఉచిత బస్సు సౌకర్యాన్ని "దివ్యాంగ శక్తి" పథకం ద్వారా అందించడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యమంత్రి చేపట్టిన "ఇంద్రధనస్సు" కార్యక్రమం ద్వారా విభిన్న ప్రతిభావంతులకు వివిధ రంగాల్లో సహాయం అందిస్తూ, వారి సామర్థ్యాలను వెలికితీయడంలో ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. సమాజంలో వారికి గౌరవప్రదమైన స్థానం కల్పించడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విభిన్న ప్రతిభావంతులకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని గుడిసె కృష్ణమ్మ తెలిపారు.కార్యక్రమం అనంతరం కలెక్టర్ బస్ స్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు బస్సులో ప్రయాణించి దివ్యాంగ శక్తి టికెట్లను అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొందుల కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింహ, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు, కర్నూల్ డిపో మేనేజర్ సుధారాణి , ఎడి డిజేబుల్ ఫాతిమా రయీస్ , జాతీయ అంధుల సమాఖ్య అధ్యక్షులు పుష్ప రాజ్ , ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ జేమ్స్, జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు ఎల్లప్ప, జిల్లా విభిన్న ప్రతిభావంతుల ప్రభుత్వ ఉద్యోగస్తుల అధ్యక్షులు కృష్ణుడు, బదిరుల సంఘం అధ్యక్షుడు సాదిక్ భాష , జనసేన జిల్లా అధ్యక్షులు హర్షత్, తదితరులు పాల్గొన్నారు.




## స్థానిక సంస్థల ఎన్నికలకు
## ఓటర్ల మ్యాపింగ్ పొరపాట్లు ఉండరాదు

### ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించే విధానం 100% అమలు కావాలి.
### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక....**స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల మ్యాపింగ్ లో పొరపాట్లకు తావ్వివకుండా చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి డిపిఓ భాస్కర్ ను టెలి కాన్ఫరెన్స్ లో ఆదేశించారు.బుధవారం ఓటర్ల మ్యాపింగ్, త్రాగునీటి సమస్య, శానిటేషన్ అంశాల పై తీసుకోవాల్సిన చర్యల గురించి కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... 484 గ్రామ పంచాయతీలలో ఓటర్లను మ్యాప్ చేసేటప్పుడు కరెక్ట్ గా చేశారా? లేదా ? అనేది చూసుకోవాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. ఏ వార్డుకు ఆ వార్డు సరిగ్గా మ్యాప్ అయిందా? లేదా అనే అంశాలను పరిశీలించాలన్నారు. కరెక్ట్ గా మ్యాపింగ్ చేయడం అనేది చాలా ముఖ్యమన్నారు. రాండమ్ గా తాను కూడా ఒకసారి వెరిఫై చేస్తానన్నారు. ఎక్కడైనా తప్పు దొరికితే మాత్రం సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.త్రాగునీటి సమస్యలు లేకుండా బోర్ వెల్స్ డీపెనింగ్ (లోతు చేయడం), ఫ్లషింగ్ చేయడం, లీకేజీలు రిపేర్ చేయడం, పైప్‌లైన్ రిపేర్లు చేయడం లాంటివి చేశామని కలెక్టర్ తెలిపారు. ఇంకా ఎక్కడైనా రిపేర్లు ఉన్నట్లయితే సంబంధిత వివరాలు త్వరితగతిన పంపాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. మిగిలిన రిపేర్ లను కూడా త్వరితగతిన పూర్తి చేసి ఎక్కడా కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్ని చర్యలు చేపట్టినప్పటికీ కూడా ఎక్కడైనా పత్రికలలో త్రాగునీటి సమస్య ఉందని ప్రతికూల వార్తలు వచ్చినట్లయితే సంబంధిత పంచాయతీ సెక్రటరీ, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈ ల మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు .పరిశుభ్రత కి సంబంధించి డోర్-టు-డోర్ గార్బేజ్ కలెక్షన్ ఇంకా 100% జరగడం లేదన్నారు. ఖచ్చితంగా డోర్-టు-డోర్ గార్బేజ్ కలెక్షన్ 100 శాతం జరగాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. ఎస్.డబ్ల్యూ.పి.సి షెడ్లకు సంబంధించి ఏమైనా మరమ్మతులు చేయించుకోవలసి ఉంటే వెంటనే చేయించుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో తడి చెత్తను కాంపోస్ట్ గా మార్చాలని ఆదేశించారు .టెలి కాన్ఫరెన్స్ లో డిపిఓ భాస్కర్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక....**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలుగు నూతన సంవత్సరాది శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ ఉగాది ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ ఏడాది సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, అన్ని వర్గాల ప్రజలూ ఆనందంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

**రంజాన్ పండుగ శుభాకాంక్షలు:-** పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్ఠగా, అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం గడిపిన ముస్లిం సోదర సోదరీమణులందరికీ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు..క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దానధర్మాలు, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరింప చేసిన రంజాన్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులందరూ సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సకల శుభాలు కలగాలని కలెక్టర్ కాంక్షించారు.

## ప్రత్యేక అధికారిగా బాధ్యతల స్వీకరణ



**కర్నూలు నంది పత్రిక....** నందికొట్కూరు పురపాలక సంఘానికి ప్రత్యేక అధికారిగా కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ బాధ్యతలు చేపట్టారు. బుధవారం కర్నూలులోని క్యాంపు కార్యాలయంలో సి.ఆర్ దస్త్రంలో ఆయన సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి విశ్వనాథ్ మాట్లాడుతూ.. పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ జె.వెంకటరమణ రెడ్డి, ఏఈ దినేష్ పట్టణ స్థితిగతులను వివరించి, కొనసాగుతున్న పనులపై నివేదిక సమర్పించారు.పట్టణ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## జిల్లా ప్రజలకు, అధికారులకు ఉగాది శుభాకాంక్షలు...ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు నంది పత్రిక...** జిల్లా ప్రజలకు, అధికారులకు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు..మన సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసే పండుగే ఉగాది అన్నారు...శ్రీ పరాభవ నామ సంవత్సరం అందరికీ శుభాలు కలగజేయాలని ఆకాంక్షించారు... అందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఉగాది పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఎంపీ సూచించారు...

## ప్రశాంతంగా పది పరీక్షలు



**కొత్తపల్లి - నంది పత్రిక :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో రెండవ రోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. కొత్తపల్లి, గోకవరం పరీక్షా కేంద్రాలకు ముందుగా విద్యార్థులు చేరుకొని హిందీ పరీక్షను రాశారు. కొత్తపల్లి పరీక్షా కేంద్రంలో 156 మంది విద్యార్థులకు గాను 156 హాజరుఅయి పరీక్ష రాశారని పరీక్షల నిర్వహణ అధికారి సుబ్బారెడ్డి, గోకవరం పరీక్షా కేంద్రం నందు 91 మంది విద్యార్థులకు గాను 86 మంది హాజరు కాగా 5 మంది విద్యార్థులు గైహాజరు అయ్యారని పరీక్షల నిర్వహణాధికారి వెంకటస్వామి తెలిపారు. కాగా గోకవరం పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ ఉమారాణి, ఎంఈఓ నాగరాజులు తనిఖీ చేశారు. పరీక్షలు విద్యార్థులు ప్రశాంతంగా రాయాలని, మాస్ కాఫీంగ్కు పాల్పడకుండా ఉండాలని సూచించారు.

## "శ్రీ పరాభవ" నామ సంవత్సర గ్రీటీంగ్స్ ఆవిష్కరించి ప్రముఖులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జమాఆతె ఇస్లామీ హింద్, నంద్యాల శాఖ.

### పుడమి పై శాంతి, సామరస్యం పరిమళించాలని ప్రార్థిస్తూ "శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని శుభ సంకల్పంతో.. ఆహ్వానిద్దాం -- సమద్

**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 18 ( నంది పత్రిక )** ప్రతి తెలుగు నూతన సంవత్సరం ఉగాదిని ఆహ్వానిస్తు రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖులను కలిసి జమాఆతె ఇస్లామీ హింద్ శుభాకాంక్షలు తెలుపటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో నంద్యాల జేఐహెచ్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో "శ్రీ పరాభవ" నామ సంవత్సర ఉగాది గ్రీటింగ్ కార్డ్స్ ను నంద్యాల అధ్యక్షులు అబ్దుల్ సమద్ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా సమద్ దేశవిదేశాలలో, తెలుగు రాష్ట్రాలలో మరి ముఖ్యంగా నంద్యాల వాసులకు " శ్రీ పరాభవ" నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కాలం అమూల్యమైన ధనం, జీవితం అంతకన్నా విలువైన వనం అని నందన వనం లాంటి ఈ దేశాన్ని ప్రేమిస్తూ, కాపాడుకుంటూ " శ్రీ పరాభవ" నామ సంవత్సరాన్ని శుభ సంకల్పంతో ఆహ్వానిస్తున్నామన్నారు. అనంతరం నంద్యాల తహశీల్దార్ శ్రీనీవాసులు ,మాజి ఎంఎల్ శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, తాతిరెడ్డి తులసీ రెడ్డి, ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్,ప్రముఖ వైశ్య నాయకులు కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు సుబ్బ గురుమూర్తి, చింతల మోహన్ రావు, రాష్ట్ర కాంగ్రేస్ కార్యదర్శి; ప్రముఖ న్యాయవాది రావినూతల దుర్గా ప్రసాద్, తాలుకా పోలీస్ స్టేషన్ ఎస్సై తదితర పుర ప్రముఖులను, మీడియా సోదరులను, వ్యాపారస్తులను కలిసి గ్రీటింగ్ కార్డులు, గీటురాయి పత్రికా ఇస్తూ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖులు స్పందిస్తూ ఇది మంచి సాంప్రదాయమని, హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలిచే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించే జమాతె ఇస్లామి సేవలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ షోయబ్ జమా, వరంగల్ సలీం, ముహమ్మద్ షఫీ, ముహమ్మద్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు. ఇంకా రెండు మూడు రోజులు ప్రజలకు వ్యక్తిగతంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతాయి సమద్ తెలిపారు.




## దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

### ఉగాది కానుకగా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం
### మంత్రాలయంలో దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన టిడిపి ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం , మార్చి 18, :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేశారని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి , జనసేన పార్టీ ఇన్చార్జ్ బి .లక్ష్మన్న , బీజేపీ పార్టీ ఇన్చార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మంత్రాలయం రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు విభిన్న ప్రతిభావంతులు (దివ్యాంగులు) కోసం అమలు చేస్తున్న దివ్యాంగం శక్తి పథకాన్ని మంత్రాలయం ఆర్టీసీ బస్టాండ్‌లో టీడీపీ ఇన్చార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి , జనసేన ఇంచార్జి లక్ష్మన్న, బిజెపి ఇంచార్జి విష్ణువర్ధన్ రెడ్డి ,టీడీపీ యువ నాయకులు ఎన్.రాకేష్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అర్హత ఉన్న ప్రతి దివ్యాంగుడికి ప్రయోజనం 40శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఈ పథకం వర్తిస్తుందన్నారు దివ్యంగం శక్తి ద్వారా ఏటా రూ .12.76 లక్షల మందికి రూ. 207 కోట్ల రూపాయలను ఏపిఎస్ఆర్టీసీకి కూటమి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తున్నాయని పేర్కొన్నారు. దివ్యాంగులకు ఆర్థిక భారం తగ్గిస్తూ, స్వయం ఆధారిత జీవనానికి దోహదపడే ఈ పథకం ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు , టీడీపీ పట్టణ అధ్యక్షులు వరదరాజుల



# గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి








**వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు**

**చేపట్టాలి : ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని**

**సమస్యలపై గళం విప్పిన ప్రజాప్రతినిధులు**

**మండలంలో వెదురు పెంపకంకు ప్రోత్సాహం**

**ప్రతి ఒక్కరైతు ఏపీ ఏఐఎంఎస్ యాప్**

**డౌన్లోడ్ చేసుకోవాలి**

మహానంది మార్చి 18 (నంది పత్రిక):- గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ బుడ్డా రెడ్డి యశస్విని పేర్కొన్నారు.బుధవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్ దౌలా ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్దామని తెలిపారు.అధికారులు సకాలంలో అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు.గ్రామాల్లోని నెలకొన్న విద్యుత్, డ్రైనేజీ, పలు సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.అనంతరం ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు.వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ మూడవ విడత రూ.6000 రూపాయలు రైతన్నలకు ప్రభుత్వము అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు.ప్రతి ఒక్క రైతు పంట నమోదు,ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు.ఈనెల 16వ తేదీ నుంచి రైతన్న మీకోసం ద్వారా ప్రజల ఇంటికి వెళ్లి వ్యవసాయ పంటలు,పనులు, పంచ సూత్రాలు,అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఏపీ ఏఐఎంఎస్ ద్వారా వ్యవసాయ శాఖ సమస్త సమాచారం,ఏఐ ద్వారా సలహాలు సూచనలు తెలియజేయడం జరుగుతుందన్నారు.ప్రతి రైతు ఇంటికి వెళ్లి ఏపీ ఏఐఎంఎస్ యాప్ డౌన్లోడ్ చేయించడం జరుగుతుందన్నారు.రెవెన్యూ శాఖ తరపున ఆర్ఐ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో గ్యాస్ సిలిండర్ల కొలత లేదన్నారు.బుకింగ్ చేసుకున్న రెండు రోజుల నుంచి వారం రోజుల లోపల గ్యాస్ డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పశు వైద్యాధికారి కరుణాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం గాలికుంటు నివారణకు పశు వులన్నింటికీ వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్ మాట్లాడుతూ వేసవికాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే తమకు తెలియజేయాలన్నారు. తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భగవాన్ దాస్ మాట్లాడుతూ 14 ఏళ్ళు నిండిన వారికి హెచ్పీవీ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు.ఏపీఎం తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం నూతనంగా పొదుపు సంఘాలతో పాటు మహిళా రైతు సంఘాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.రైతు సంఘాలకు వ్యవసాయ పనులకు పెట్టుబడి సాయం కింద రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.భర్తకు పొలం ఉన్న మహిళను కూడా మహిళా రైతుగా పరిగణించడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం మండలంలో వెదురు పెంపకంను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.రుద్రవరం, మహానంది,కొత్తపల్లి మండలాలను పైలెట్ ప్రాజెక్టుల కింద వెదురు పెంపకంకు సెలెక్ట్ చేసినట్లు తెలిపారు.అడవుల్లో కాకుండా మినిమమ్ 30 సెంట్లు భూమి ఉంటే వెదురు పెంపకంకు ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.దీని ద్వారా సంవత్సరానికి లక్ష రూపాయల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.వివోఏలకు ఒక్క రూపాయి కూడా డబ్బులు ఇవ్వకూడదన్నారు.ఎవరైనా డబ్బులు అడుగుతే తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు..

**సమస్యలపై గలం విప్పిన ప్రజాప్రతినిధులు...** మహానంది మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు సమస్యలపై గళం విప్పారు.తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు సరిగా అందుబాటులో ఉండడం లేదని వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు నూలు వెంకటరంగయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.అబ్బీపురం గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి నీటి సమస్యలు ఉన్నాయన్నారు.పలు గ్రామాల్లో విద్యుత్,డ్రైనేజీ,అధికారులకు విన్నవించారు.గాజులపల్లెలో గత కొన్ని నెలల నుంచి విద్యుత్ స్తంభాలు ఉన్న వైరింగ్ కనెక్షన్లు లేవని, ప్రభుత్వ అధికార కార్యక్రమాలకు ప్రోటోకాల్ పాటించకుండా పిలవడం లేదని గ్రామ సర్పంచ్ గడ్డం చంటి ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలన్నింటినీ వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్ రెడ్డి,డిప్యూటీ ఎంపీడీవోలు భార్గవి లత, సంజీవ కుమార్,ఏపీవో మల్లికార్జున,ఎంఈఓ 2 విజయ్ కుమార్,ఐసిడిఎస్ సూపర్వైజర్

తోట కవిత,పంచాయతీ రాజ్ శాఖ ఏఈ వెంకట రాముడు,హౌసింగ్ ఏఈ షఫీవుల్లా,సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ సెక్రటరీలు వివిధ శాఖల మండలాధికారులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న కర్నూలు జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి



మంత్రాలయం , మార్చి 18,;- అమావాస్య ను పురస్కరించుకుని మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు కర్నూలు జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి బుధవారం వచ్చారు. ఆలయ మఠం అధికారులు స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ ను దర్శించుకొని ,ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు పన్నగా వెంకటేష్ స్వామి , నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి , బీసీ సెల్ సెక్రటరీ వట్టెప్ప నరసింహ , టీడీపీ నాయకులు కృష్ణమోహన్ రెడ్డి , హండే హనుమంతు , చిన్నసుంకప్ప , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మనమిత్ర వాట్సాప్ గవర్నమెంట్ సేవలు సద్వినియోగం చేసుకోండి

**- తహసిల్దార్ ఉమారాణి**

కొత్తపల్లి - నంది పత్రిక : మనమిత్ర యాప్ ద్వారా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు 161 సర్వీసులు ప్రజలకు అందుబాటులోకి వచ్చయని తహసిల్దార్ ఉమారాణి అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మనమిత్ర యాప్ ద్వారా ప్రజలకు సులభతరంగా సమయము వృధా కాకుండా త్వరితగతిన సర్టిఫికెట్లు పొందుటకు తీసుకున్న నిర్ణయం అని అన్నారు ఇందులో భాగంగా తొలి దశలో దేవాదాయ ఆర్టీసీ విద్యుత్ రెవిన్యూ హెల్త్ కార్డులు సీఎంఆర్ఎఫ్ మరియు మున్సిపల్ సేవల కోసం వాట్సాప్ నుంచి 955 2300009 నెంబర్కు హాయ్ అని మెసేజ్ చేయాలి రిప్లై ఇస్తారు వెంటనే మీకు అవసరమైన శాఖను ఎన్నుకొని మీకు కావలసిన సమాచారం పొందవచ్చు మరియు మండల రైతులకు తెలియజేయడమేమనగా రీ సర్వే పూర్తి అయిన గ్రామాలలో ఉన్న రైతులకు జాయింట్ ఎల్పీఎంలు ఉన్నయెడల రైతులను వేరువేరుగా సబ్ డివిజన్ చేసుకొనుటకు గాను వెంటనే 50 రూపాయల రుసుముతో దరఖాస్తు చేసుకుని మీ యొక్క పొలమునకు సంబంధించి మీ యొక్క ఎల్పీఎం ను వెంటనే సపరేట్ చేసుకోవాలన్నారు

## నవోదయ పాఠశాలకు విద్యార్థుల ఎంపిక







మద్దిపాడు మార్చి 18నంది పత్రిక : జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతి ప్రవేశం కోసం నిర్వహించిన పరీక్షలో మండలానికి చెందిన పలువురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది.మండలంలోని సింగనపల్లి ఎస్సీ ప్రాథమిక పాఠశాల చెందిన శ్రేయాన్ శ్రీకర్,చుంచులూరు ఎస్సీ ప్రాథమిక పాఠశాల చెందిన యోషిక,నెర్దనం పాడు ప్రాథమిక పాఠశాలకు చెందిన వెంకట అజయ్,ఇర్లపాడు ప్రాథమిక పాఠశాలకు చెందిన వరుణ్ సందేశ్,ఖాన్ సాహెబ్ పేట ప్రాథమిక పాఠశాలకు చెందిన జోషిక ప్రియ,ఏపిలగుంట మెయిన్ ప్రాథమిక పాఠశాల చెందిన రేచల్ నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి అర్హత సాధించినట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవీంద్ర రెడ్డి,రత్నయ్య, ఎం.శ్రీనివాసులు,సుబ్బరాయుడు, శ్రీనివాసులు,సుధాకర్ తెలియచేశారు.మండలం లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నవోదయ కు ఎంపిక కావడం పట్ల మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య,ధనలక్ష్మి,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,సహచర ఉపాధ్యాయులు, బంధుమిత్రులు,గ్రామస్తులుతదితరులుఅభినందనలు తెలియజేశారు.







## దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం.

### దివ్యాంగుల ఆదరణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరియాదాస్ ఆధ్వర్యంలో రిబ్బన్ కటింగ్.



శిరివెళ్ల.(నంది పత్రిక)ఉగాది ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలోని దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేలా "దివ్యాంగ శక్తి" పథకాన్ని ఆళ్లగడ్డలో దివ్యాంగుల ఆదరణ సేవా సమితి వ్యవస్థాపకులు మరియదాస్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఆళ్లగడ్డలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో నిర్వహించిన "దివ్యాంగ శక్తి" పథకాన్ని ప్రారంభించడానికి వచ్చిన అధికారులు, నాయకులు, రిబ్బన్ కటింగ్ చేశారు. అనంతరం శిరివెళ్ల విలేకరులతో మరియదాసు మాట్లాడుతూ దివ్యాంగులకు ఉగాది కానుకగా ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలోని దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేలా "దివ్యాంగ శక్తి" పథకాన్ని ప్రారంభించడం సంతోషమన్నారు. దివ్యాంగులు ఇకపై ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ ,బస్సుల్లో ఒక్క రూపాయి కూడా చార్జీ లేకుండా రాష్ట్రమంతా ప్రయాణం చేసే వేసలపాటు లభించినందుకు కారణమైన కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలతో స్వాగతం పలుకుతారని అనుకుంటున్నాము. దివ్యాంగుల తో పాటు వచ్చే సహాయకులకు ఈ బస్సుల్లో 50% రైతు లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ వికలాంగుల రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్, మహిళా అధ్యక్షులు శివ నాగమ్మ, పాల్గొన్నారు.

## దివ్యంగ హక్కుల పై అవగాహన



బనగానపల్లె మార్చి 18నందిపత్రిక స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం దివ్యాంగుల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా బనగానపల్లె గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టరు మంజునాథ రెడ్డి వీరాపురం చెలిమే డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు

**దివ్యాంగులు జీవితంలో ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి** దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని బనగానపల్లె గ్రామీణ సిఐ మంజునాథ్ అన్నారు సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన వికలాంగుల సభను ఉద్దేశించి వికలాంగులకు తెలియజేశారు దివ్యాంగుల పట్ల సమాజంలోని వ్యక్తులు సానుకూలంగా దయతో మెలగాలే గాని వారిని కించపరిచే విధంగా మాట్లాడకూడదని ఆయన తెలియజేశారు దేవుడు వీరికి అవయవాల లోపం ఉంది కానీ వీళ్లు ముందుకు వెళితే అన్ని విజయాలే వర్తిస్తాయని ఆయన దివ్యాంగులను ఉద్దేశించి మాట్లాడారు జిల్లా దివ్యాంగ జేఏసీ అధ్యక్షులు అందనం దేవరాజు మాట్లాడుతూ సుదీర్ఘ దివ్యాంగుల పోరాట ఫలితంగా ఒక్కొక్క డిమాండ్ ను దివ్యాంగులు నెరవేర్చుకుంటున్నారని ఇది రాబోవు రోజుల్లో దివ్యాంగులకు మంచి పరిణామం అన్నారు. అనంతరం ఈ సదస్సుకు ఆర్థికంగా సహకరించిన రూలర్ సీఐ మంజునాథ రెడ్డి కి చెలిమే డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ రామకృష్ణారెడ్డి కి దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు దేవరాజు గ శాలువా కప్పి సత్కరించారు.



## మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ జనార్ధన్



మహానంది, మార్చి 18 (నంది పత్రిక):- మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి పాఠశాల పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ కానిస్టేబుల్ జనార్ధన్ మానవత్వం చాటుకున్నారు. బుధవారం దివ్యాంగురాలు ఆర్.వెంకట జ్యోతికి పరీక్ష ఉందని తల్లిదండ్రులు వదిలి వెళ్లారు.అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పరీక్ష కేంద్రం వద్ద కూర్చుని ఉన్న బాలికను విచారించారు.ఈ రోజు పరీక్ష లేదని 21వ తేదీ ఉందని చెప్పి మానవతా సాయంతో స్పందించారు. ఉపాధ్యాయుడు రియాజ్ సాయంతో ద్విచక్ర వాహనంపై ఇంటిదగ్గర వదిలిపెట్టారు.దీంతో సమయానికి స్పందించి తమ కూతురిని ఇంటి దగ్గరకు చేర్చినందుకు పోలీసు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అరుదైన శస్త్రచికిత్సతో 15 ఏళ్ల బాలుడికి ప్రాణరక్షణ

కర్నూలు నంది పత్రిక.....కడప జిల్లా ఒంటిమెట్ట గ్రామానికి చెందిన 15 ఏళ్ల బాలుడు పెంచలయ్య గత రెండు నెలలుగా నల్లటి మలం (మెలినా), రక్త వాంతులు (హీమాటెమేసిస్) మరియు తీవ్ర బలహీనతతో బాధపడుతున్నాడు. ఈ లక్షణాల కారణంగా అతనిని మొదట కడపలో పరీక్షించగా, డ్యూడెనమ్‌లో రక్తస్రావం కలిగించే పుండ్లు ఉన్నట్లు గుర్తించారు. జనవరిలో అతనికి ఎండోస్కోపీ ద్వారా ప్యాడ్‌లాక్ క్లిప్ అమర్చినా, రక్తస్రావం పూర్తిగా ఆగలేదు. ఆ సమయంలో అతని హీమోగ్లోబిన్ స్థాయి కేవలం 2.5 గ్రాములు మాత్రమే ఉండటం గమనార్హం.తదుపరి మెరుగైన చికిత్స కోసం 17-02-2026న కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. అక్కడ యూజీఐఈ (ఖ+×జు) పరీక్షలో మళ్లీ రక్తస్రావం జరుగుతున్న డ్యూడెనల్ అల్సర్ గుర్తించి, ఆర్గాన్ ప్లాస్మా కోగ్యులేషన్ (ఝాజ) ద్వారా చికిత్స చేశారు. అనీమియా తగ్గించేందుకు రక్త మార్పిడి కూడా చేశారు.అయితే రక్తస్రావం కొనసాగుతుండడంతో వైద్యులు శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో మొదటిసారిగా లాపరోస్కోపిక్ గైడెడ్ ఎంటెరోస్కోపీ నిర్వహించారు. శస్త్రచికిత్సలో భాగంగా చిన్న ప్రేగులోని (ప్రాక్సిమల్ ఇలియమ్) భాగంలో ఎంటెరోటమీ చేసి ఎండోస్కోపీ నిర్వహించారు. ఇందులో ఆంజియోఎక్టేసియా (రక్తనాళాల అసాధారణ విస్తరణ) గుర్తించి, దానిపై కూడా ఝాజ చికిత్స అందించారు.అదే సమయంలో డ్యూడెనల్ అల్సర్ నుండి రక్తస్రావం కొనసాగుతుండడంతో ఎండోస్కోపీ నిర్వహించిన తరువాత, ఎక్స్‌ప్లోరేటరీ లాపరోటమీ చేశారు. గ్యాస్ట్రోడ్యూడెనల్ ఆర్టరీ ను లిగేషన్ చేసి రక్తస్రావాన్ని పూర్తిగా నియంత్రించారు. శస్త్రచికిత్స మొత్తం సుమారు 8 గంటలపాటు కొనసాగింది.శస్త్రచికిత్స అనంతరం బాలుడు కోలుకుని, డిశ్చార్జ్ సమయానికి అతని హీమోగ్లోబిన్ స్థాయి 10 గ్రాములకు పెరిగింది. ప్రస్తుతం అతని ఆరోగ్యం స్థిరంగా ఉంది.ఈ క్లిష్టమైన కేసును శస్త్రచికిత్స విభాగం యూనిట్2 చీఫ్ డా. ఆర్. రామకృష్ణ నాయక్, శస్త్ర గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. సురేష్ ఆధ్వర్యంలో, అసోసియేట్ ప్రొఫెసర్ డా. సబీరా, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. ప్రణీత్ మరియు డా. ప్రశాంతి సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం ప్రొఫెసర్ డా. మోహన్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. ప్రవీణ్ కుమార్ రెడ్డి, డా. సందీప్ రెడ్డి , డా. అర్షియా, అనస్థీషియా విభాగం హెచ్ఓడీ & ప్రొఫెసర్ డా. సుధీర్, ప్రొఫెసర్ డా. రామశివ నాయక్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. మురళీ ప్రభాకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. సౌజన్య, డా. గీతా శ్రావణి కూడా ఈ చికిత్సలో కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కర్నూల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు , మరియు సర్జరీ విభాగం అధిపతి డాక్టర్ పి. హరిచరణ్ శస్త్రచికిత్స బృందాన్ని అభినందించారు.వైద్యులు మరియు పీజీలు సమిష్టి కృషితో ఈ బాలుడికి ప్రాణరక్షణ సాధ్యమైంది.



## పరువు కోసం యువకుడి ఆత్మహత్య



బండి ఆత్మకూరు నందిపత్రిక మార్చి 18 : పరువు కోసం పాకులాడి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకుని నిండు నూరేళ్ల జీవితాన్ని బలి చేసుకున్నాడు. ఈ సంఘటనకు సంబంధించి న పూర్వాపరాలు ఈ విధంగా ఉన్నాయి. బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కడమలకాలువ గ్రామానికి చెందిన తలారి రాముడు భార్య ఐదు సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన మాల బాలేష్ అనే వ్యక్తితో ఇంటి నుండి వెళ్లిపోయిందని తెలుస్తోంది. కొంతకాలానికి తిరిగి మరలా ఒక నెల కిందట ఆమె ఇంటికి వచ్చినదని ఎస్ఐ జగన్మోహన్ పేర్కొన్నారు. అప్పటినుండి ఆమె కుమారుడు వెంకటేశ్వర్లు తరచూ తన తల్లితో గొడవ పడుతూ ఉండేవాడని ఎస్సై తెలిపారు. తన తల్లి అనవసరంగా తిరిగి గ్రామానికి రావడం వల్ల గ్రామంలో మా పరువు పోయింది అంటూ తరచూ మదనపడుతూ తన తల్లితో రోజు గొడవ పడుతూ ఉండేవాడని ఎస్ఐ తెలిపారు. పరువు పోవడం వల్ల ఇంట్లో ఉండటం కంటే చనిపోవడమే మేలని అనుకుంటు బుధవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని చనిపోయాడు అని ఎస్ఐ తెలిపారు. అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్ఐ వివరించారు.

## దివ్యాంగ శక్తి పథకం ప్రారంభించిన మంత్రి

బనగానపల్లె మార్చి 18నందిపత్రిక దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించెందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన దివ్యాంగ శక్తి పథకాన్ని బనగానపల్లె లో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి బుధవారం లాంచనంగా ప్రారంభించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో పథకాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి దివ్యాంగులతో కలిసి బస్సు లో ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రములోని ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని కోరుకునే వ్యక్తి అని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాగా ఇప్పుడు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా దివ్యాంగులు మనో ధైర్యంతో ముందుకు సాగుతారని పేర్కొన్నారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యం



**వాణిజ్య, పరిశ్రమలు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి భరత్.**

**జోహారపురం డంపింగ్ యార్డు శుభ్రతకు శ్రీకారం.**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**

**కర్నూలు, నంది పత్రిక.....** చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమలు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి భరత్ పేర్కొన్నారు.బుదవారం సాయంకాలం కర్నూలు మండలం జోహారపురం గ్రామంలోని 19 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఉన్న డంపింగ్ యార్డులో చెత్త తొలగింపు కార్యక్రమాన్ని రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ మరియు వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంయుక్తంగా ప్రారంభించారు. ఆధునిక యంత్రాలను వినియోగిస్తూ శుభ్రత పనులను వేగవంతంగా చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ... గతంలో జోహారపురం గ్రామాన్ని "జహారాపురం డంపింగ్ యార్డ్"గా పిలిచే పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. ప్రస్తుతం డంపింగ్ యార్డులో ఉన్న చెత్తను ఇప్పటికే 50 నుండి 60 శాతం వరకు తొలగించామని తెలిపారు. గతంలో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని ప్రస్తుత ప్రభుత్వం మరింత వేగవంతంగా కొనసాగిస్తూ పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. జోహారపురంలో ఉన్న ఈ 19 ఎకరాల భూమి అత్యంత విలువైనదిగా ఉండి, ఎకరానికి సుమారు రూ.50 కోట్ల విలువ ఉందని, మొత్తం భూమి విలువ దాదాపు రూ.1000 కోట్లకు చేరుకుంటుందని మంత్రి తెలిపారు. ఇంత విలువైన భూమి చాలా కాలంగా చెత్తతో నిండిపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ సమస్యను పురపాలక శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి చెత్త తొలగింపునకు రూ.5 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు మంత్రి వివరించారు. ప్రస్తుతం డంపింగ్ యార్డులో ఉన్న లక్ష మెట్రిక్ టన్నుల చెత్తను రెండు నెలల వ్యవధిలో పూర్తిగా తొలగించనున్నట్లు తెలిపారు. చెత్త తొలగింపు అనంతరం ఈ భూమిని మున్సిపల్ కార్పొరేషన్ అవసరాలకు అనుగుణంగా వినియోగంలోకి తీసుకురానున్నట్లు చెప్పారు. ప్రజల



ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రజలు ఆశీర్వదిస్తే మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలను చేపడతామని మంత్రి టి.జి. భరత్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ...జోహారపురం గ్రామంలోని డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తను ఆధునిక యంత్రాల సహాయంతో రెండు నెలల వ్యవధిలో పూర్తిగా తొలగించి పరిసరాలను శుభ్రంగా మార్చుతున్నామని కలెక్టర్ తెలిపారు. శుభ్రత కార్యక్రమం పూర్తయిన అనంతరం ఈ స్థలాన్ని పచ్చదనంతో నింపేందుకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కల పెంపకం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ గుర్రప్ప యాదవ్, మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలలో రెండవ రోజు 5 మంది విద్యార్థులు గైర్హాజరు



**మహానంది మార్చి 18 (నంది పత్రిక):–** మహానంది మండలంలో రెండవ రోజు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 5 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ రామ సుబ్బయ్య తెలిపారు.మండలంలో బుధవారం నాడు జరిగిన పరీక్షా కేంద్రాలలో 524 మంది విద్యార్థులకు 519 పంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 226 మంది విద్యార్థులకు 224 మంది, గాజులపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 127 మంది విద్యార్థులకు 124 మంది విద్యార్థులు, క్రీస్తు జ్యోతి పాఠశాలలో 171 కి 171 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద మహానంది ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

# బండిఆత్మకూరులో పట్టపగలు చోరీ

**బండిఆత్మకూరు నందిపత్రిక మార్చి 18:** బండిఆత్మకూరు లో బుధవారం పట్టపగలు చోరీ జరిగింది.స్థానికుడైన మీదుతూరి శ్రీనివాసులు తన భార్య లైసమ్మతో కలసి తన ఇంటికి తాళంవేసి తాళంచెవిని ఇంటిబయట ఉన్న కిటికీలో పెట్టి పొలం వెళ్లారు.తిరిగి ఉదయం 10.50ప్రాంతంలో ఇంటి వద్దకు వచ్చే సరికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తి తమ ఇంటిలోనుండి బయటకు వస్తున్న విషయాన్ని భార్యాభర్తలు గుర్తించారు.ఎవరు నువ్వు, మా ఇంటిలోనుండి ఎందుకు వస్తున్నావు,అని అడిగేలోపలే సదరు వ్యక్తి పారిపోయినాడు. శ్రీనివాసులు ఇంట్లోకి వెళ్లి చూడగా,బీరువాలో ఉన్న సుమారు ఒకటి పాయింట్ ఐదు తులాల బంగారు నక్లీసు తో పాటు 30 వేల రూపాయల నగదు మాయమైనదని ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ఎస్ ఐ జగన్మోహన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**పథకం ప్రకారమే చోరీ** బండిఆత్మకూరు లో మిద్దూరి శ్రీనివాసులు ఇంటిని ఒక పథకం ప్రకారమే చోరీ చేసాడని కథనాలు వినిపిస్తూ ఉన్నాయి. నిందితుడు గత మూడు రోజుల నుండి ఈ ప్రాంతంలో తిరిగాడని స్థానికులు కొందరు పెట్టుకొంటూ వు న్నారు. మొదటి రోజు ఇల్లు బాడుగకు కావాలని ఆ ప్రాంతంలో కొందరు మహిళలను అడిగాడని చెబుతున్నారు. రెండవ రోజు రజకులు ఎవరైనా ఇక్కడ ఉన్నారా అని వాకబు చేసాడని కూడా అంటున్నారు.ఈ క్రమంలోనే శ్రీనివాసులు ఇంటికి తాళం వేయకుండానే పొలం వెళుతున్నాడన్న విషయాన్ని నిందితుడు గుర్తించి ఉంటాడని పలువురు భావిస్తున్నారు. బుధవారం నాడు తాపీగా ఇంట్లోకి ప్రవేశించి తన పని కానిచ్చాడు. అప్పటికే పొలం నుండి ఇంట్లోకి వస్తున్న శ్రీనివాసులు ఆ వ్యక్తిని గుర్తించేసరికే పల్సర్ వాహనం పై ఉడా యించాడు. బుధవారం సాయంత్రం క్లూస్ టీమ్ బృందం వచ్చి ఈ ప్రాంతా న్ని పరిశీలించి వెళ్లారని తెలుస్తోంది.అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త గా ఉండాలని పోలీసులు పదే పదే హెచ్చరిస్తున్నప్పటి ప్రయోజనం లేకుండా పోతూవుంది.

# శాలివాహన చక్రవర్తి - కవయిత్రి మొల్ల సాంస్కృతిక వైభవ సభను విజయవంతం చేయండి!

**కర్నూలులో పోస్టర్ విడుదల చేసిన బీజేపీ ఓబీసీ మోర్చా మరియు కుమ్మరి శాలివాహన సంఘం**

**ఈ నెల 22న విజయవాడలో భారీ సభ**

**జిల్లా నుండి కుమ్మరి సోదరులు భారీగా తరలిరావాలని పిలుపు**

**కర్నూలు, నంది పత్రిక....** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీన విజయవాడలో నిర్వహించ తలపెట్టిన "శాలివాహన చక్రవర్తి - కవయిత్రి మొల్ల సాంస్కృతిక వైభవం" కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను బుధవారం కర్నూలులో ఘనంగా విడుదల చేశారు. జిల్లా భారతీయ జనతా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగన్న మరియు కుమ్మరి కుల సంఘం నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు.

**కుల వైభవాన్ని చాటేలా సభ: ఉల్చాల లక్ష్మణ్ నాయుడు**

ఈ సందర్భంగా జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఉల్చాల లక్ష్మణ్ నాయుడు మాట్లాడుతూ.. మన సంస్కృతి, సాంప్రదాయాలను మరియు శాలివాహన చక్రవర్తి, కవయిత్రి మొల్ల వంటి మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేసేందుకు విజయవాడలో ఈ భారీ సాంస్కృతిక వైభవ సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కుమ్మరి శాలివాహన కులస్థుల ఆత్మగౌరవాన్ని, కళా నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ కార్యక్రమం ఉండబోతోందని ఆయన పేర్కొన్నారు. బిజెపి ఓబీసీ మోర్చా ఎల్లప్పుడూ వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి, వారి సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.



**తరలి రావాలని విన్నపం** కర్నూలు జిల్లా నలుమూలల నుండి కుమ్మరి శాలివాహన సోదరులు, యువకులు మరియు కుల బాంధవులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవాడ సభను దిగ్విజయం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సామాజిక చైతన్యంతో పాటు మన వారసత్వ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా ప్రతినిధులు, కుమ్మరి సంఘం నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి అందరూ సహకరించాలి.

**167- తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి ఎన్.మౌర్య.**



**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 18 నంది పత్రిక** నియోజకవర్గ పరిధిలో పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి మాట్లాడుతూ పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – 2026 ప్రక్రియకు గాను అన్నీ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూతు లెవెల్ ఏజెంట్లను నియమించి సదరు జాబితా ను ఆఫీసుకు ఈ వారం లోపు సమర్పించాలని ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – 2026 పై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. 2025 జాబితాలోని ఓటర్లను 2002 ఓటర్ల జాబితాలోని ఓటర్లతో మ్యాపింగ్ ప్రక్రియ చేయు నిమిత్తం అందరూ బూత్ లెవెల్ అధికారులు, సూపెర్వైజర్స్,గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించి మ్యాపింగ్ శాతాన్ని పెంచాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లిం సోదరీమణులకు 'కోట్ల' తోఫా: ప్యాపిలిలో రంజాన్ కానుకల పంపిణీ



**నందిపత్రిక -ప్యాపిలి** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్యాపిలి పట్టణంలో డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. పట్టణంలోని దాదాపు 100 మంది పేద ముస్లిం సోదరీమణులకు ఆయన రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రంజాన్ మాసం త్యాగం, దానం మరియు సానుభూతి వంటి గొప్ప విలువలను సమాజానికి నేర్పిస్తుందని అన్నారు. పేద కుటుంబాలకు తోడ్పాటు అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ఈ చిన్నపాటి సాయం ముస్లిం సోదరీమణులకు పండుగ సమయంలో కొంత మేర ఉపశమనం కలిగిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంహెచ్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్,ఖాజాపీర్, మత్తు బాబాసాహెబ్, టి శ్రీనివాసులు, సుదర్శన్, కొంగనపల్లె మధు, ఆర్ ఈ నాగరాజు, రాంమోహన్,నాగేంద్ర, చల్లా వీర,ఎస్కె వలి, వెంకటేష్,చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది సందర్భంగా బీజేపీ శ్రేణులకు కీలక సూచనలు చేసిన మాధవ్

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పార్టీ శ్రేణులకు కీలక సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని బీజేపీ కార్యాలయాల్లో ఉగాది వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని మాధవ్ ఆదేశించారు. ప్రతి కార్యాలయంలోనూ పురోహితులను పిలిపించి పూజలు నిర్వహించడంతో పాటు, కొత్త ఏడాది ఫలితాలను తెలిపే పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

ప్రతి జిల్లాలోనూ ప్రధానమైన గ్రామ దేవతలను సందర్శించాలని చెప్పారు. పార్టీ తరఫున గ్రామ దేవతలకు సంప్రదాయబద్ధంగా సారె సమర్పించే కార్యక్రమాన్నిచేపట్టాలని సూచించారు. డప్పు వాయిద్యాలు, ఊరేగింపులతో పండుగను జరుపుకుంటూ స్థానిక ప్రజలతో కలిసి వేడుకల్లో భాగస్వామ్యం కావాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.

# ప్యాపిలిలో ఘనంగా 'కోట్ల' వారి ఇఫ్తార్ విందుస్వయంగా వడ్డించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి



**నంది పత్రిక -ప్యాపిలి** పట్టణంలోని జామియా మస్జిద్ ప్రాంగణంలో బుధవారం సాయంత్రం 'కోట్ల' కుటుంబం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు. మత సామరస్యంపవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ విందులో ఎమ్మెల్యే కోట్ల స్వయంగా ముస్లిం సోదరులకు భోజనాలు వడ్డించి తన ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత సామరస్యానికి, సోదరభావానికి ఇఫ్తార్ విందులు వేదికలని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన ఆకాంక్షించారు.

**తరలివచ్చిన ముస్లిం సోదరులు** ఈ విందులో ప్యాపిలి పట్టణంలో వందలాది మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు. తమతో కలిసి భోజనం చేస్తూ, స్వయంగా వడ్డించిన ఎమ్మెల్యే కోట్ల సరళతను చూసి వారు హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజల పట్ల ఆయన చూపిస్తున్న ప్రేమకు ముస్లిం పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సీ ఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, ఎద్దుల దొడ్డి ప్రభాకర్ రెడ్డి,ఖాజాపీర్, టి శ్రీనివాసులు,రాజా నారాయణ మూర్తి, సుదర్శన్, కొంగనపల్లి మధు, ప్రసాద్ రెడ్డి, ఆర్ ఈ నాగరాజు, రామ్మోహన్, నాగేంద్ర,చల్లా వీర వెంకటేష్, రమేష్, మధు,పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు ఆత్మీయ సహృద్భావాలను పరిమళింపజేస్తాయి..





**రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి**

**జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో..**

**ఘనంగా "ఇఫ్తార్ విందు"**

**కడప, బ్యూరో చీఫ్ మార్చి 18: నంది పత్రిక** పవిత్ర రంజాన్ మాసంలో జరిగే ఇఫ్తార్ విందులు.. ప్రజల మధ్య ఆత్మీయ సహృద్భావాలను పరిమళింపజేస్తాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి పేర్కొన్నారు.బుధవారం సాయంత్రం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.. కడప నగరంలోని నుర్జాహాన్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన "ఇఫ్తార్ విందు" కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా.. రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి బాషా మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా కడప నగరం మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ప్రతి ఒక్కరిని ఆహ్వానించి అందరం ఒక్కటని, అందరం సోదర భావంతో మెలగాలనే ఆలోచనతోనే ఈ ఇస్తార్ విందు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్ శాంతియుతంగా.. సుభిక్షంగా వర్ధిల్లాలని ఈ సందర్భంగా.. ఆ భగవంతున్ని ప్రార్థించడం జరిగిందన్నారు. పవిత్ర దైవారాధనకు, ధార్మిక చింతనకు, దైవభక్తికి క్రమశిక్షణకు, దాతృత్వానికి రంజాన్ మాసం ఆలవాలం అన్నారు. మనిషి సత్ప్రవర్తనలో నడవడానికి.. రంజాన్ ఉపవాసాలు ఉపకరిస్తాయన్నారు.

సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ దైవం అనుసరించిన మార్గంలో నడవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి హిదాయ్ తుల్లా, జిల్లా నాయకులు ఆర్. శ్రీనివాసులు రెడ్డి, భూపేష్ రెడ్డి, హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, అమీర్ బాబు, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల.డైరెక్టర్లు, మైనారిటీ నాయకులు, మత గురువులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.–

# గ్రామ పంచాయతీని అకస్మాత్తుగా తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి.



**శిరివెళ్ల(నంది పత్రిక)**సిరివెళ్ల మండల కేంద్రమైన శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయనీ అకస్మాత్తుగా జిల్లా పంచాయతీ అధికారి శివారెడ్డి తనిఖీ చేశారు. ముందుగా గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, దోమల నివారణకు చేపడుతున్న చర్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీలోని రికార్డుల ను పరిశీలించారు. పన్నుల వసూలు మరియు చేపట్టిన పనుల నాణ్యతను పరిశీలించి లోపాలను సరిదిద్దెల చర్యలు తీసుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో అశ్విన్ కుమార్ కు వివరించారు.

# కర్నూలు లో ఘనంగా ఇఫ్తార్ వేడుకలు



**మహమ్మద్ ప్రవక్త సందేశాలు సమాజానికి స్ఫూర్తిదాయకం.**

**ముస్లిం సోదరులందరికీ ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు**

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్**

**జిల్లాలోని ముస్లిం సోదరులందరికీ అడ్వాన్స్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు.**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**ముందస్తు రంజాన్ పండుగ (ఈద్ ముబారక్) శుభాకాంక్షలు తెల్పిన ప్రముఖులు**

కర్నూలు, నంది పత్రిక.....మహమ్మద్ ప్రవక్త సందేశాలు సమాజానికి స్ఫూర్తిదాయకం అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు.బుధవారం స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మైనారిటీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ,జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్,మైనారిటీ సంక్షేమ అధికారి సబిహ పర్వీన్, ముస్లిం మతపెద్దలు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా రంజాన్ పండుగ నిర్వహించుకుంటున్న ముస్లిం సోదరులందరికీ అడ్వాన్స్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని ఆ పథకాలను ముస్లిం సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం తరపున కర్నూలు జిల్లా ప్రజలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం భాగ్యంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషం అని మంత్రి అన్నారు.జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని ముస్లిం సోదరులందరికీ అడ్వాన్స్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు అని తెలియజేశారు.ఈ రంజాన్ మాసాన్ని మనం ఎంత పవిత్రంగా జరుపుకుంటామో అందరికీ తెలిసిన విషయం అని శాంతి, సౌభాతృత్వం గురించి మహమ్మద్ ప్రవక్త మనకు అందరికీ చెప్పిన సందేశాన్ని గుర్తుచేసుకుంటూ వారి స్ఫూర్తితో మనం అందరం కూడా సమసమాజ నిర్మాణానికి , మహమ్మద్ ప్రవక్త ఇచ్చిన



సందేశాన్ని అందరికీ తెలియజేసుకుంటూ వారిని గౌరవించుకుంటూ అల్లాహ్ కు ప్రార్థన చేసుకోవడానికి అవకాశం ఇచ్చిన మీ అందరికీ కూడా ప్రభుత్వ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.జిల్లా యంత్రాంగం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ముస్లిం మత పెద్దలు ప్రార్థనలు ముగిసిన తరువాత ముస్లిం మత పెద్దలు, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

మంత్రి టీజీ భరత్ మరియు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఇఫ్తార్ సందర్భంగా ముస్లిం సోదరులకు భోజనం వడ్డించారు.

కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, బొందిల్ల కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, హజ్ కమిటీ మెంబర్ మన్సూర్ అలీ ఖాన్, ఎమ్ ఎస్ ఎం ఈ డైరెక్టర్ కౌశిక్, ,ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సబిహా పర్వీన్, ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు ఉగాది,రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



కడప, బ్యూరో చీఫ్ మార్చి 18 : శ్రీ పరాభవనామ తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు, ఆరోగ్య సౌభాగ్యాలను నింపాలని కోరుకుంటూ.. అలాగే పవిత్ర రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని...జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా ప్రజలందరికీ ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడులు ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలు జిల్లా ప్రజలకు తెలియజేశారు. వ్యవసాయాధారిత జీవనం సాగించే తెలుగు రాష్ట్రాలలో ఉగాది పండుగకు ప్రత్యేకత ఉందని.. పులుపు, తీపి, వగరు, చేదు, ఉప్పు, కారం అనే ఆరు రుచుల కలయికగా ఉగాది పచ్చడిని రూపొందిస్తామని, వైద్య పరంగా ఈ ఉగాది పచ్చడి వేసవి వ్యాధుల నుంచి రక్షణను అందిస్తుందన్నారు. ఈ శ్రీ పరాభవనామ తెలుగు సంవత్సరంలో ప్రకృతి అన్నివిధాలా కరుణించి.. జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి.. సిరుల పంటలు పండాలన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లా ముందడుగు వేయాలని ఈ సందర్భంగా వారు అభిలషించారు. ఆధ్యాత్మికంగా చూస్తే జీవితం సుఖదుఃఖాల మిశ్రమం అని చెప్పడమే ఉద్దేశ్యంగా ఉగాది జోష్యం చెబుతోందన్నారు. జీవన గమనం శుభాశుభాల మిశ్రమం అని గ్రహిస్తూనే, రాబోయే రోజులకి సిద్ధపడాలని సూచించే సంప్రదాయమే మన "పంచాంగం" అన్నారు. అందుకే సంవత్సరపు మొదటి రోజైన ఉగాది నాడు పంచాంగ శ్రవణం తప్పక ఆచరించడం మన ఆనవాయితీ అని గుర్తు చేశారు. పవిత్రత, క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల మేళవింపు పర్వదినమైన రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వ సుపరిపాలన, బాధ్యత, నిబద్ధత, సంక్షేమ పథకాల ఫలాలతో.. రాష్ట్ర ప్రజల జీవితాల్లో ప్రతిరోజు పండుగలా... సంతోషాల సౌరభాలు వెల్లివిరుస్తున్నాయన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు సంతృప్తస్థాయిలో అందడంతో.. ప్రతీ ఇంటా పండుగ శోభ సంతరించుకుంది. ఈ రంజాన్ పండుగ సందర్భంగా.. అందరికీ అల్లాహ్ ఆశీస్సులు, దీవెనలు అందాలని ఆకాంక్షించారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మహానంది ఖండ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవం.



సిరివెళ్ల (నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని గోవింద పల్లె గ్రామంలో గల శివాలయం నందు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మహానంది ఖండ ఆధ్వర్యంలో గోవిందపల్లి గ్రామంలో ఉగాది ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విభాగ్ సహకార్యవాహ రామాంజనేయులు గారు మహానంది ఖండ సహకారవాహ ప్రతాపరెడ్డి గారు స్వయం సేవకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువులంతా ఐక్యంగా ఉండాలి ఉగాది పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని తెలియజేశారు.

## ఆర్థిక సహాయం అందించిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు



బద్వేల్,మార్చి 18 (నంది పత్రిక): బద్వేల్ నియోజకవర్గం, పోరుమామిళ్ళ మండలం, రంగసముద్రం పంచాయతీ కమ్మవారి పల్లె చెంచు కాలనీలో నివసిస్తున్న పోతుల ఈశ్వర్ రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారు ఆయనను పరామర్శించి రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, చెరుకూరి రవికుమార్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్, చిన్న వెంకట సుబ్బయ్య, చెంద్రాయుడు, మొగల్ రహంతుల్లా, పోతిరెడ్డి రెడ్డెయ్య, ప్రహ్లాదు రెడ్డి, పామూరి బాలి రెడ్డి, వెంకట సుబ్బయ్య, నవీన్ కుమార్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి. లక్ష్మీనారాయణ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**'దివ్యాంగ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**దివ్యాంగుల శ్రేయస్సుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది - జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్**

నంద్యాల బ్యూరో, మార్చి, 18(నంది పత్రిక):- దివ్యాంగులు సమాజంలో ఆత్మగౌరవంతో, సమాన అవకాశాలతో జీవించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇంద్రధనుస్సు' కార్యక్రమంలో భాగంగా 'దివ్యాంగ శక్తి' (ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం) పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. బుధవారం స్థానిక నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో "దివ్యంగ శక్తి" పథకాన్ని రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం రజియా సుల్తానా, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, ఏపీఎస్ఆర్టీసీ, రెవెన్యూ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో దివ్యాంగ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు 100% ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా వారిపై ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా, వారు స్వేచ్ఛగా తిరిగేలా ప్రభుత్వం భరోసా ఇస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా దివ్యాంగులు విద్య, ఉపాధి, మరియు ఆరోగ్య అవసరాల కోసం ఎక్కడికైనా సులభంగా వెళ్లవచ్చు అని, ఇది వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని అన్నారు. ఏ ఒక్క పౌరుడు వివక్షకు గురికాకూడదనే లక్ష్యంతో, అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్న ముఖ్యమంత్రి సంకల్పానికి ఈ కార్యక్రమమే నిదర్శనం అన్నారు. జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల శ్రేయస్సు కోసం "దివ్యాంగ శక్తి" అనే పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా పిడబ్ల్యుడి చట్టంలోని 21 వైకల్యాలు ఉన్న దివ్యాంగులు సిటీ బస్సులు, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, మెట్రో ఎక్స్ప్రెస్, ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా దివ్యాంగులకు సహాయకులుగా వచ్చే వారికి కూడా టికెట్ ధర మొత్తంలో 50 శాతం మినహాయింపు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. అంతేకాకుండా ప్రీమియం ఏసి, డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే దివ్యాంగులకు కూడా 50% టికెట్ రుసుములో మినహాయించే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం మంత్రి ఫరూక్, జాయింట్ కలెక్టర్ దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించారు.





## మహిళా సాధికారతతో సమాజ అభివృద్ధి సాధ్యం

**జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు విజయ రహత్కర్**

**జిల్లాలో సమస్యలపై కట్టుదిట్టమైన చర్యలు**

**గత ఏడాదితో పోలిస్తే కేసులు తగ్గినట్లు వెల్లడి**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**



శ్రీశైలం/నంద్యాల, మార్చి 18(నంది పత్రిక):- మహిళా సాధికారతతో సమాజ అభివృద్ధి సాధ్యమని జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు విజయ రహత్కర్ అన్నారు. బుధవారం శ్రీశైలంలోని దేవస్థాన కార్యనిర్వహణాధికారి కార్యాలయం లోని మీటింగ్ హాల్ నందు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ చెప్పిన "సమాజ పురోగతిని మహిళల అభివృద్ధితోనే అంచనా వేయాలి" అనే సూక్తిని ప్రస్తావిస్తూ, మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా 550 జిల్లాల్లో 'మహిళా జనసునావి' కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు జిల్లాల్లో విజయవంతంగా నిర్వహించిన ఈ కార్యక్రమాల ద్వారా గృహ హింస, బలవంతపు శ్రమ, వృద్ధ మహిళలపై దౌర్జన్యాల వంటి అంశాలపై నేరుగా ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2022 ఏప్రిల్ 4న ఏర్పడిన నంద్యాల జిల్లా పరిపాలన, ఆర్థిక మరియు సామాజిక రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. 2025 ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు 20.27 కోట్లకు పైగా డిజిటల్ లావాదేవీలు నమోదై, వాటి విలువ రు.1.09 లక్షల కోట్లకు చేరినట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో డిఎపి ఎరువుల వినియోగంలో దేశంలో అగ్రస్థానంలో నిలవడం విశేషమని పేర్కొన్నారు. ఈ విజయాల్లో మహిళల పాత్ర కీలకమని కొనియాడారు. **శ్రీశైలం ప్రాధాన్యత** శ్రీశైలం దేవస్థానం వద్ద ఉగాది సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివస్తారని, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం వారి ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. శక్తిపీఠం మరియు జ్యోతిర్లింగం ఒకేచోట ఉండటం "శివ–శక్తి ఏకరూపం"కు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళలపై నేరాల్లో 4.4 శాతం తగ్గుదల నమోదవడం సానుకూల పరిణామమని తెలిపారు. 'శక్తి టీమ్', 'స్త్రీ శక్తి' పథకాలు ద్వారా మహిళలకు భద్రత, సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా కోట్లాది ప్రయాణాలను సులభతరం చేసినట్లు పేర్కొన్నారు. 'ఆపరేషన్ ట్రేస్ ' ద్వారా వేలాది అదృశ్య మహిళలు, బాలికలను గుర్తించినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గర్భిణీల కోసం 35 బర్త్ వెయిటింగ్ రూమ్‌ల నిర్మాణం, మహిళల ఉపాధి కోసం "వర్క్ ఫ్రం హోమ్" పథకం అమలు వంటి చర్యలను వివరించారు. మహిళలు, బాలికలు అదృశ్యమవుతున్న కేసులు, సోషల్ మీడియాలో అసభ్య వ్యాఖ్యలు, ఏజెన్సీ ప్రాంతాల్లో బాల్య గర్భధారణలు పెరుగుతున్న అంశాలు ఆందోళనకరమని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు సమాజానికి హెచ్చరికగా పరిగణించాలని సూచించారు. మహిళా భద్రత, సంక్షేమ పథకాల సమర్థ అమలుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని సూచించారు. ఆంగన్‌వాడీ, ఆరోగ్య, విద్యా శాఖల సమన్వయంతో బాలికల ఆరోగ్యం, పోషణపై దృష్టి సారించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ప్రోత్సాహం, బాల్య వివాహాలు, గర్భధారణ నివారణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వన్ స్టాప్ సెంటర్, 181 హెల్ప్‌లైన్ సేవలను మరింత బలోపేతం చేయాలని చైర్ పర్సన్ ఆదేశించారు. గృహ హింస నిరోధక చట్టం-2005పై విస్తృత ప్రచారం చేపట్టి, రక్షణ అధికారుల నియామకాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. మహిళా సాధికారత, భద్రత, సంక్షేమం అంశాల్లో సమగ్ర చర్యల ద్వారా నంద్యాల జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దవచ్చని అధ్యక్షురాలు ఆశాభావం వ్యక్తం చేశారు. నంద్యాల వంటి వ్యవసాయాధారిత జిల్లాల్లో మహిళల భద్రతకు 'లోకల్ కమిటీ'లు కీలక పాత్ర పోషిస్తాయని, వీటి ఏర్పాటు చట్టపరంగా తప్పనిసరని పేర్కొన్నారు. గృహ హింస చట్టం అమలులో భాగంగా రక్షణ అధికారులను నియమించాలని సుప్రీంకోర్టు ఆదేశా లను గుర్తుచేస్తూ, బాధిత మహిళలకు సమయానుకూల సహాయం అందేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. అలాగే, పని ప్రదేశాల్లో మహిళలకు న్యాయం జరిగేలా లైంగిక వేధిం పుల నిరోధక చట్టం (పి ఓ ఎస్ హెచ్ ) కింద కమిటీలు చురుగ్గా పనిచేయడం అవసరమని వివరించారు. మహిళా భద్రత విషయంలో పోలీసు విభాగం అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఫిర్యాదుపై సున్నితంగా మరియు వేగంగా స్పందించాలని కోరారు. 'శక్తి టీమ్స్' పనితీరును మరింత మెరుగుపరుస్తూ గ్రామీణ స్థాయిలో కూడా వాటి ఉనికిని పెంచాలని సూచించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా పర్యవేక్షణను బలోపేతం చేయడం అత్యవసరమని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా పోక్సో మరియు గృహ హింస కేసుల్లో త్వరితగతిన విచారణ జరిపి బాధితులకు త్వరగా న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నంద్యాల జిల్లా ఇప్పటివరకు మంచి పనితీరును కనబర్చిందని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల కోసం అధికారులు సమన్వయంతో కృషి చేయాలని మహిళా కమిషన్ అధ్యక్షురాలు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లా పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి విడిపోయి నంద్యాల జిల్లా ఏర్పడిందని కలెక్టర్ వివరించారు. ఈ జిల్లాలో ఒక పార్లమెంటరీ నియోజకవర్గం, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నట్లు తెలిపారు. భౌగోళికంగా ప్రాధాన్యం కలిగిన శ్రీశైలం క్షేత్రం నల్లమల అరణ్యాల మధ్య, కృష్ణా నది తీరాన విరాజిల్లుతూ ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి చెందిందని చెప్పారు. అక్టోబర్ 16న భారత ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలాన్ని సందర్శించడం ద్వారా ఈ ప్రాంతానికి భక్తులు, పర్యాటకుల రాక గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు.

## డోన్ లో దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి



నందిపత్రిక –డోన్ దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "దివ్యాంగ శక్తి" పథకాన్ని డోన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంగణంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ బస్సు సర్వీసులను జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 11.16 లక్షల మంది దివ్యాంగులకు ఉగాది పండుగ కానుకగా ఈ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో దివ్యాంగులు ఇకపై ఉచితంగా ప్రయాణించవచ్చు. సహాయకులకు దివ్యాంగులతో పాటు ప్రయాణించే సహాయకులకు టికెట్ ధరలో 50 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. దీనివల్ల మొత్తం 12.76 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలనే కాకుండా, ఇవ్వని హామీలను కూడా నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తోంది. దివ్యాంగుల రోజువారీ ప్రయాణ అవసరాలను సులభతరం చేస్తూ, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికే ఈ నిర్ణయం తీసుకున్నాం. వారి స్వతంత్ర జీవనానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుంది," అని స్పష్టం చేశారు. భవిష్యత్తులో దివ్యాంగుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెడతామని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ, ఫణి రాజ్, శ్రీనివాసులు, డి ఎం చలపతి, స్థానిక నాయకులు, ఆర్టీసీ అధికారులు దివ్యాంగులు పాల్గొన్నారు.

## జలదుర్గం గ్రామస్తుల దాహార్తి తీరనుంది: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి



నందిపత్రిక –ప్యాపిలి ప్యాపిలి మండల గ్రామీణ ప్రాంత ప్రజలకు సురక్షితమైన పరిశుభ్రమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం ప్యాపిలి మండలంలోని జలదుర్గం గ్రామంలో వాటర్ గ్రిడ్ పథకంలో భాగంగా నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ ట్రయల్ రన్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గోరుకల్ రిజర్వాయర్ నుండి జలదుర్గం గ్రామానికి శుద్ధి చేయబడిన తాగునీరు అందించేందుకు ఈ ప్రాజెక్టును తలపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ఈ వాటర్ గ్రిడ్ పథకం ద్వారా జలదుర్గం గ్రామ ప్రజలకు నిరంతరంగా, నాణ్యమైన తాగునీరు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమన్నారు. గతంలో ఉన్న నీటి కొరత సమస్యకు ఈ ప్రాజెక్టుతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. గోరుకల్ రిజర్వాయర్ నీటిని శుద్ధి చేసి ప్రజలకు అందించడం వల్ల ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సౌకర్యాన్ని గ్రామస్తులందరూ బాధ్యతగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎం ఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, సీమ సుధాకర్ రెడ్డి, సుదర్శన్, ఆర్ ఈ నాగరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు.

**తెలిపిన మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి**

**యువ నాయకుడు బుగ్గన అర్జున్ అమర్ నాథ్ రెడ్డి.**



బేతంచెర్ల మార్చి 18 (నందిపత్రిక ). సకల శుభాలకు ఆతిద్యం తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినమని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, యువ నాయకుడు బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి ప్రజలకు పరాభవ నామ తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. షడ్రుచుల సమాహారమే ఉగాది అన్నారు. చారిత్రక ప్రకారం బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించింది. శాలివాహనశకం ప్రారంభమైంది. శ్రీ మహావిష్ణువు మత్స్యావతరాన్ని ధరించింది. శ్రీరామచంద్రుడికి పట్టాభిషేకం జరిగింది. ధర్మరాజుకు కిరీట ధారణ చేసింది వీటన్నింటికీ ఉగాది రోజునే జరిగిందని పురాణాలు చెప్తున్నాయన్నారు. తీపి, చేదు కలగల్పిందే జీవితం. కష్టం, సుఖం ఉంటేనే నిజమైన జీవితమని ఆ జీవితంలో ఆనందోత్సాహాలని పూయించేందుకు వచ్చేదే ఉగాదినన్నారు. జీవితం అంటే సకల అనుభూతుల మిశ్రమమని, స్థిత ప్రజ్ఞత అలవరచుకోవడమే వివేకి లక్షణమని, అదే ఉగాది సందేశమన్నారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభింబించేలా, సంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురా రోగ్యాలతో, సిరి సంపదలతో, విజయాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

# ఉగాది కానుకగా దివ్యాంగులు సంక్షేమానికి మరో మైలురాయిగా "దివ్యాంగ శక్తి" పథకం.

**"దివ్యాంగ శక్తి" పథకం ద్వారా ఆర్థిక, సామాజిక పరమైన సహాయాన్ని దివ్యాంగులకు అందించడమే ప్రధాన ఉద్దేశం. దెందులూరు మండలం సత్యనారాయణపురం నుండి ఏలూరు ఏపిఎస్ ఆర్టీసీ డిపో వరకు సాధారణ బస్సులో దివ్యాంగులతో కలిసి ప్రయాణం చేసి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**

ఏలూరు/దెందులూరుబ్యూరో చీఫ్ మార్చి 18: నంది పత్రిక దెందులూరు మండలం సత్యనారాయణపురంలో బుధవారం "దివ్యాంగ శక్తి" దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్య పథకాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి లాంఛనంగా ప్రారంభించారు. దెందులూరు మండలం సత్యనారాయణపురం నుండి ఏలూరు ఏపీఎస్ ఆర్టీసీ డిపో వరకు సాధారణ ఆర్టీసీ బస్సులో దివ్యాంగులుతో ప్రయాణం చేశారు. జిల్లా కలెక్టరు టికెట్టు ఇష్యూ మిషన్ నొక్కి జీరో బస్సు టికెట్లను స్వయంగా దివ్యాంగులకు అందజేశారు. జిల్లా కలెక్టరు స్వయంగా జీరో టికెట్సు ఇవ్వటంతో దివ్యాంగులు అందరూ ఆనందంతో చప్పట్లు కొడుతూ ఆనందం వ్యక్తం చేశారు. దివ్యాంగులు కుటుంబ సభ్యులు ఆరోగ్య, తదితర వివరాలను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. మీ పిల్లలను బాగా చదివించుకుని ఐఏఎస్, ఐపియస్ ఉన్నత స్థాయి చదువులు చదివించుకుని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వెయ్యాలని అన్నారు. జిల్లా కలెక్టరుతో బస్సులో ప్రయాణం చేసే అవకాశం కలిగిందని ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని దివ్యాంగులు జిల్లా కలెక్టరుకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టరుతో సెల్ఫీలు, గ్రూపు ఫోటోలు దిగారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ దివ్యాంగులు సాధికారతను లక్ష్యంగా పెట్టుకుని రూపొందించిన "దివ్యాంగ శక్తి" పథకాన్ని దివ్యాంగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు ఆర్థిక, సామాజిక పరమైన సహాయాన్ని అందించడమే ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. దివ్యాంగులు సమాజంలో సమాన అవకాశాలు పొందేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని తెలిపారు. ఈ పథకం వలన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, శిక్షణ కార్యక్రమాలు, స్వయం ఉపాధి, బంధుమిత్రులు శుభ,తదితర కార్యక్రమాల్లో పాల్గొనుటకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చెయ్యవచ్చునని అన్నారు.అలాగే దివ్యాంగులు తమ ప్రతిభను చాటుకునే వేదికలను సృష్టించడం, వారి జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరచడం ఈ పథకం లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు సాధికారతకు ప్రాధాన్యత నిస్తూ ఉగాది కానుకగా దివ్యాంగ శక్తి పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు.



ఈ పథకం ద్వారా దివ్యాంగులకు ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ, వారి ఆత్మగౌరవాన్ని మరింత పెంపొందించడం లక్ష్యమని అన్నారు. సామాజిక, సమానత్వం కల్పించడం దివ్యాంగ శక్తి యొక్క ముఖ్యఉద్దేశ్యం అని తెలిపారు. ఉచిత ప్రయాణం 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారికి ఏపీఎస్ ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చునని తెలిపారు. దివ్యాంగులు వెంట సహాయకునిగా ప్రయాణించే ఒక్కరికి బస్సు ఛార్జీలో 50 శాతం రాయితీ వర్తిస్తుంది తెలిపారు. దివ్యాంగులకు ప్రయోజనం చేకూరనుందని, దివ్యాంగులు సమాజంలో ఎవ్వరికీ తీసిపోకుండా గౌరవంగా జీవించేలా చేయడమే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పమని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి యస్ కె.షబ్నమ్, తహాశీల్దారు బత్తుల సుమతి, ఆర్టీసీ పిఆర్వో కె.యల్.వి. నరసింహం, జిల్లా దివ్యాంగులు సంక్షేమ సంఘం (ఏడియస్ యస్) ప్రెసిడెంటు మామిడిపల్లి నాగభూషణం, జిల్లా దివ్యాంగులు ఎంప్లాయిస్ ప్రెసిడెంటు జి.డి.వి. యస్.వీరభద్రరావు, దివ్యాంగులు నాయకులు, ఆర్టీసీ బస్సు డ్రైవరు యం.రాజు, కండక్టరు జి.శ్రీనివాసు, దివ్యాంగులు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహపూరిత వాతావరణంలో దివ్యాంగులతో జిల్లా కలెక్టరు సహపంక్తి భోజనం

**మీతో కలిసి ప్రయాణం చేసాము, మీతో భోజనం చేసే అదృష్టం కలిగిందని జిల్లా కలెక్టరుకు కృత్ఞతలు తెలియజేసిన దివ్యాంగులు . మీతో గడపడం ఎంతో సంతోషాన్ని, సంతృప్తి కలిగింది జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...**

ఏలూరు బ్యూరో చీఫ్ మార్చి 18: నంది పత్రిక జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం "దివ్యాంగ శక్తి" పథకం ప్రారంభించిన అనంతరం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి దివ్యాంగులతో కలసి సహపంక్తి భోజనాన్ని చేశారు. భోజనం చేస్తూ దివ్యాంగులకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు నోటు బుక్కులను జిల్లా కలెక్టరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్హులు అయిన దివ్యాంగులు అందరికీ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామని అన్నారు. జిల్లాలో దివ్యంగులకు కేటాయించిన బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సదరన్ క్యాంపులను క్రమం తప్పకుండా నిర్వహించి అర్హులు అయిన వారికి గుర్తించి సదరన్ సర్టిఫికెట్స్ అందచేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామని తెలిపారు. దివ్యాంగులు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సక్రమంగా చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుత సంవత్సరం దివ్యాంగులు సంక్షేమం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సమాజంలో సమాన అవకాశాలు కల్పించి, సమాజంలో గౌరవంగా జీవించేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, జిల్లా దివ్యాంగులు సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్, ఏవో యన్.వి. నాంచారయ్య, జిల్లా దివ్యాంగులు సంక్షేమ సంఘం (ఏడియస్ యస్) ప్రెసిడెంటు మామిడిపల్లి నాగభూషణం, జిల్లా దివ్యాంగులు ఎంప్లాయిస్ ప్రెసిడెంటు జి.డి.వి.యస్. వీరభద్రరావు, దివ్యాంగులు నాయకులు, దివ్యాంగులు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...



## మస్కట్, ఒమన్ దేశంలో ఉపాధి నిమిత్తం వెళ్లి దురదృష్టవశాత్తు మరణించిన భారతీయుల కుటుంబాలకు ఇండియన్ ఎంబసీ ద్వారా అందిన చెక్కులు పంపిణీ..

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**



భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 18 నంది పత్రిక మస్కట్, ఒమన్ దేశంలో ఉపాధి నిమిత్తం వెళ్లి దురదృష్టవశాత్తు మరణించిన భారతీయుల కుటుంబాలకు మంజూరైన ఇన్సూరెన్స్ క్లెయిమ్, మరణ పరిహారంకు సంబంధించి ఇండియన్ ఎంబసీ ద్వారా అందిన చెక్కులను బుధవారం భీమవరం కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. పెనుమంట్ర మండలం జుత్తిగ గ్రామానికి చెందిన తాడి సూర్యనారాయణ రెడ్డి 2024 నవంబర్ 30న చనిపోగా వీరికి సంబంధించి బీమా క్లైయిమ్ రూ.11,98,154/-లు చెక్కును వారి సతీమణి తాడి మోహన సూర్యలక్ష్మి కి, అలాగే భీమవరం మండలం సరిగుట్లపాడు గ్రామానికి చెందిన తిరుమాణి కృష్ణ 2023 అక్టోబర్ 28వ తేదీన చనిపోగా వారికి సంబంధించిన మరణ పరిహారం రూ.17,25,978/- లు చెక్కును వారి సతీమణి తిరుమాణి అనంతలక్ష్మి కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బాధిత కుటుంబాలతో మాట్లాడుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విదేశాల్లో ఉపాధి కోసం వెళ్లిన కార్మికుల మరణం కుటుంబాలకు తీవ్రమైన విషాదాన్ని మిగుల్చుతుందన్నారు. అటువంటి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని, వారి ఆర్థిక భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకుంటోందని తెలిపారు. చెక్కుల ద్వారా ఆర్థిక సహాయాన్ని జాగ్రత్తగా వినియోగించుకోవాలని, ముఖ్యంగా పిల్లల విద్యాభ్యాసం మరియు భవిష్యత్తు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. పిల్లలను మంచి విద్యతో ఉన్నత స్థానాలకు తీసుకెళ్లడం ద్వారా కుటుంబాన్ని స్థిరపరచాలని సూచించారు. అలాగే, విదేశాల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ఇటువంటి దుర్ఘటనలు సంభవించినప్పుడు వెంటనే స్పందించి సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ సూర్యనారాయణ రాజు, పాల్గొన్నారు.

# కొత్త జీవితం ప్రారంభానికి సూచిక

### సంప్రదాయబద్ధంగా పండగ జరుపుకోవడం ఆనవాయితీ

ఉగాది పండుగ తెలుగు వారి జీవితాల్లో కొత్త ఆశలను నింపే పండగు. సంస్కృతి.. సంప్రదాయాలకు.. ధర్మబద్ధ జీవన విధానాన్ని ప్రారంభించిన రోజు. ఇలాంటి ముఖ్యమైన రోజున మన జీవితాలను ఆధ్యాత్మిక పరంగా.. సేవా పరంగా ఎన్నో కార్యక్రమాలు చేయాలని పండితులు చెబుతున్నారు. చైత్ర శుద్ధ పాడ్యమి తిథి ఉదయం 6.53 గంగలకు ప్రారంభమవుతుంది. పాడ్యమి తిథి మార్చి 20 ఉదయం 04:54 గంటలకు ముగుస్తుంది. కావున పండితులు తెలిసిన వివరాల ప్రకారం ఉదయం సమయంలో పాడ్యమి తిథి ప్రాబల్యం ఉండటం వల్ల మార్చి 19నే ఉగాది పర్వదినంగా భావిస్తారు.

ఉగాది రోజున ప్రాత: కాలంలో కాలకృత్యాలు తీర్చుకొని ఇంటిని శుభ్రం చేసుకోవాలి. తరువాత ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి.. గడపలను పసుపు.. కుంకుమతో అలంకరించాలి. పూజా మందిరంలో కలశాన్ని ఏర్పాటు చేసుకోవాలి. కుటుంబంలో కలశాన్ని ఏర్పాటు చేసుకొనే ఆచారం లేకపోతే అవసరం

లేదు. కుల దైవాన్ని ఆవాహన చేసుకోవాలి. ముందుగా కొత్త సంవత్సరానికి సంబంధించిన సంకల్పాన్ని చెప్పుకొని.. గణపతి పూజ చేసుకొని.. విష్ణుమూర్తిని.. లక్ష్మీదేవిని.. పరమేశ్వరునికి పూజలు చేయాలి. షోడసోపచార పూజలు చేసి.. ధూపం.. దీపం.. హారతి తరువాత ఉగాది పచ్చడిని స్వామివారికి నివేదించి ప్రసాదంగా తీసుకోవాలి. ఉగాది పచ్చడిని నైవేద్యంగా సమర్పించడం ద్వారా జీవన తత్వాన్ని గుర్తుచేసుకుంటారు.తరువాత మహానివేద్యం సమర్పించాలి. ఈ విధంగా చేయడం ఎంతో కాలంగా వస్తున్న ఆచారం..

ఇంట్లో పూజ అనంతరం... దగ్గరలోని దేవాలయానికి వెళ్లాలి. ఉగాది రోజున పంచాంగ శ్రవణం వినాలి. ఇది ఒక ప్రాచీన ఆచారమని పండితులు చెబుతున్నారు. పంచాంగం అనేది తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణం వంటి 5 ముఖ్య అంశాలను వివరిస్తుంది. కొత్త సంవత్సరంలో జరిగే ఖగోళ మార్పులు .. వాటి ప్రభావాలను తెలియజేస్తాయి. పంచాంగ శ్రవణం ద్వారా ఆ సంవత్సరంలో వర్షపాతం, వ్యవసాయం, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ స్థితిగతులు, సామాజిక శాంతి వంటి అంశాలపై సంక్షిప్త అవగాహన లభిస్తుంది. తరువాత బ్రాహ్మణులకు వస్త్రదానం .. దక్షిణ తాంబూలం ఇచ్చి.. వారి ఆశీర్వాదాలను తీసుకోవాలి.

తెలుగు పంచాంగం ప్రకారం మొత్తం 60 సంవత్సరాలు ఉంటాయి. ఇవే పునరావృతమవుతుంటాయి. ఈ ఏడాది 2026 లో మార్చి 19న కొత్త తెలుగు సంవత్సరం పరాభవనామ సంవత్సరం ప్రారంభమవతుంది. పరాభవం అంటే లోపాలను అధిగమించి ఉన్నత స్థితిని చేరుకొనే సమయాన్ని సూచిస్తుందని పండితులు చెబుతున్నారు. కొత్త సంవత్సరంలో ఆధ్యాత్మికత.. వినయం.. ఆత్మపరిశీలన.. సేవాగుణాన్ని వృద్ది చేసే సందేశాన్ని ఇస్తుంది.

## ముందస్తు ఉగాది వేడుకలు డిగ్రీ కళాశాలలో సాంస్కృతిక వెలుగు.



కేసముద్రం, మార్చి 18(నంది పత్రిక):కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు శాఖ ఆధ్వర్యంలో బుధవారం ముందస్తు ఉత్సవాలను కళాశాల ప్రిన్సిపల్ డా.డి.రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉగాది తెలుగు ప్రజల ఆది పండుగగా, కొత్త సంవత్సరానికి శ్రీకారం చుడుతుందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. విద్యార్థులు తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమాన్ని సమన్వయం చేసిన తెలుగు అధ్యాపకులు సోమ ప్రవీణ్ ఉగాది పండుగ ప్రాముఖ్యత, పంచాంగ శ్రవణం యొక్క విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. ఉగాది పచ్చడి ఆరు రుచుల ద్వారా జీవితం లోని సుఖదుఃఖాలను స్వీకరించే సందేశం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు చింతేటి మైసయ్య, గడిగెల రాజు, అలువాల యాదగిరి, సోమ ప్రవీణ్, మహమ్మద్ మున్ని, డా.జి.రమేష్, ఎస్.రవి, బి.మంజుల, కె.రమాదేవి, ఎస్ కె.సలీం, అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఉగాది పండుగను ఆనందంగా గడిపారు.

## శ్రీవివేకవర్ధినిలో ఉగాది ముందస్తు వేడుకలు.



కేసముద్రం, మార్చి 18(నంది పత్రిక):కేసముద్రం మండలంలోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్ లో బుధవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తు వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణంతో కళకళలాడగా, విద్యార్థులు తెలుగు సాంప్రదాయ దుస్తుల్లో పాఠశాలకు హాజరవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బాలురు పంచెకట్టులో, బాలికలు లంగావోణీ, చీరలతో సంప్రదాయ శోభను చాటుతూ అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ ఉగాది పర్వదినం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఉగాది పచ్చడిలో ఉండే ఆరు రుచులు తీపి, చేదు, పులుపు, కారం, ఉప్పు, వగరు మన జీవితంలోని సుఖ దుఃఖాలను సూచిస్తాయని, ప్రతి ఒక్కరూ వాటిని సమానంగా స్వీకరించాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులందరికీ ఉగాది పచ్చడిని పంపిణీ చేసి పండుగ స్ఫూర్తిని పంచుతూ ఉగాది సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు సహాయంతో సొంతగడ్డకు చేరిన శ్వేత పార్థివదేహం







కేసముద్రం, మార్చి 18(నంది పత్రిక):హన్మకొండ వికాస్ నగర్ నివాసి, ఏన్ఐటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కే.లక్మారెడ్డి-వెంకటలక్ష్మీ దంపతుల కుమార్తె శ్వేత ఇటీవల అమెరికాలో అకాల మరణం చెందారు. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన ఆమె ఆ తర్వాత భర్త సురేష్ రెడ్డి, ఇద్దరు పిల్లలతో కలిసి కాలిఫోర్నియాలో నివసిస్తున్నారు. భార్యాభర్తలిద్దరూ కూడా సాఫ్ట్ వేర్ ఉద్యోగులు, కాగా శ్వేత గుండెపోటుకు గురై ఈనెల 8న అకాల మృత్యువునకు లోనయ్యారు. ఆమె పార్థివదేహాన్ని సొంతగడ్డకు రప్పించేందుకు గాను వారి సమీప బంధువు కృష్ణారెడ్డి బిఆర్ఎస్ పార్లమెంటరీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సహాయాన్ని కోరారు. ఆ సమయాన పార్లమెంట్ సమావేశాల్లో ఉన్న ఎంపీ రవిచంద్ర వెంటనే స్పందించి విషయాన్ని హోంమంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి అమెరికాలోని భారత రాయబారి కార్యాలయ అధికారులను ఆదేశించడంతో శ్వేత మృతదేహం హన్మకొండ ఏన్జీవో కాలనీ రోడ్డులో ఉన్న నివాసానికి చేరింది. ఆమె అంతిమ కార్యక్రమాలను పద్మాక్షిగుట్ట సమీపాన ఉన్న శ్మశాన వాటికలో బుధవారం మధ్యాహ్నం నిర్వహించారు.

## నిధుల దుర్వినియోగంపై విచారించిన డిఎల్పిఓ.




కేసముద్రం, మార్చి 18(నంది పత్రిక): ఇటీవల గ్రామ పంచాయతీలకు వచ్చిన నిధుల నుండి సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు ఏకపక్షంగా కొన్ని నిధులు డ్రా చేయడంపై వార్డు సభ్యులు, గ్రామస్థులు చేసిన ఆరోపణల నేపథ్యంలో బుధవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీలో డివిజనల్ పంచాయతీ అధికారి స్వరూప విచారణ చేపట్టారు. జిపిలో ఉన్న రికార్డులను పరిశీలించారు. వార్డు సభ్యులు, గ్రామస్తుల అభిప్రాయాలను సేకరించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు, నిధుల వినియోగంపై పూర్తిగా విచారించి పై అధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ విచారణలో ఎంపీఓ హరీష్, సర్పంచ్ ఏర్పుల సునీత కుమారస్వామి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కార్యదర్శి రంజిత్, నాయకులు నూకల వెంకటేశ్వర్లు, కంచ వెంకన్న, యాకరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మపరిశీలనతో అడుగు వేయాలి

తెలుగువారి నూతన సంవత్సరం పరాభవనామ సంవత్సరం. జ్యోతిష్యశాస్త్రం ప్రకారం పరాభవం అంటే గర్వం.. అహంకారం.. స్వార్థం అని అర్థం. పండితులు తెలిపిన వివరాల ప్రకారం.. పరాభవం అంటే ఏమిటి.. కొత్త సంవత్సరం విశేషాలు.. రహస్యాలు ఏమిటి.. తెలుగు పంచాంగం ప్రకారం.. కొత్త సంవత్సరం.. పరాభవ నామ సంవత్సరం మార్చి 19న ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరం గురించి .. ఆధ్యాత్మికంగా పరిశీలించిన్లటైతే.. ఇలాంటి వ్యతిరేక లక్షణాలను లక్షణాలను జయించి వినయం వైపు నడిపించే కాలాన్ని సూచిస్తుంది. ప్రతి వ్యక్తి తన లోపాలను గుర్తించి..వాటిని అధిగమించడానికి ప్రయత్నించే సంవత్సరమని పండితులు వివరిస్తున్నారు. పరాభవం అంటే ఏమిటి.. పురాణాల ప్రకారం తెలుగు కాలచక్రంలో 60 సంవత్సరాలు ఉంటాయి. ఈ చక్రంలో పరాభవ అనేది 40వ సంవత్సరం. సంస్కృతంలో ..పరాభవ.. అంటే ఓటమి.. అపజయం .. అవమానం అనే అర్థాలు ఉన్నాయి. కాని జ్యోతిష్యనిపుణులు , ఆధ్యాత్మిక పండితుల విశ్లేషణ ప్రకారం .. పరాభవ నామ సంవత్సరానికి లోతైన తాత్పర్యం ఉందని చెబుతున్నారు. కొత్త సంవత్సరం పేరులో ప్రతికూలత ఉన్నా కాని.. మనిషి జీవితంలో మార్పు, ఆత్మపరిశీలన, ఆత్మవికాసాన్ని సూచించేందుకు ఒక సంకేతమని చెబుతున్నారు. అహంకారంపై విజయం : కొత్త సవంత్సరం.. పరాభవ నామ సంవత్సరం పేరు ఆధారంగా స్వార్థం.. అహంకారం.. గర్వం.. మొదలగు చెడు లక్షణాలను వదలి.. మంచిగా.. అందరి మన్నలు పొందేలా ఈ తెలుగు సంవత్సరం ( పరాభవ) సూచిస్తుందని పండితులు చెబుతున్నారు.ప్రతి వ్యక్తి తనలోని లోపాలను గుర్తించి.. వాటిని అధికమించేందుకు ఈ ఏడాది ప్రయత్నించే దశ అని పండితులు చెబుతున్నారు.

# దివ్యాంగుల జీవితాలలో మరొక కొత్త వెలుగు దివ్యాంగ శక్తి పథకం







**దివ్యాంగులకు మరింత ఆదరాభిమానాలు లభించేలా ప్రభుత్వం నిరంతరాయంగా ఆలోచన చేస్తున్నది**

**దివ్యాంగుల కలల సాకారానికి ఉచిత బస్సు చుక్కానిలా నిలుస్తుంది**

**విద్యార్థులు, వివిధ వృత్తులలో కొనసాగే వారికే ఉచిత బస్సు ఆర్థిక ఊతంగా నిలుస్తుంది..**

**జిల్లాలోని 220 బస్సు ద్వారా 26 వేల మంది దివ్యాంగులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనున్నది**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు**

**భీమవరం: బ్యూరో చీఫ్ మార్చి 18, నంది పత్రిక** భీమవరం కొత్త బస్టాండ్ ఆవరణలో రోడ్డు రవాణా సంస్థ ఏర్పాటుచేసిన దివ్యాంగ శక్తి పథకం క్రింద దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు ముఖ్య అతిథులుగా పాల్గొని దివ్యాంగుల ఉచిత బస్సులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా దివ్యాంగుల పింఛను మొత్తాన్ని పెద్ద మొత్తంలో పెంచి రూ.3 వేల నుండి రూ.6 వేలు, రూ.15 వేలు క్యాటగిరిగా విభజించి అందించడం మన ముఖ్యమంత్రికి దివ్యాంగుల పట్ల ఉన్న ప్రేమ, వాత్సల్యాన్ని ప్రతి ఒక్క దివ్యంగుడు గుర్తుంచుకోవలసిన విషయం అన్నారు. మన ముఖ్యమంత్రి దివ్యాంగులకు మరొక మేలును చేకూర్చే దిశగా నేడు దివ్యంగా శక్తి పథకం పేరిట రాష్ట్రమంతటా ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడం ఎంతో అభినందనీయం అన్నారు. ఎంతోమంది దివ్యాంగత్వంతో బాధపడుతూ ఆర్థికంగా కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి యెడల ఆలోచన చేసి ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా విద్యాపరంగా, వృత్తిపరంగా ఒక చోట నుండి ఇంకో చోటికి ప్రయాణం చేసిన ఆర్థిక ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని దివ్యాంగులు అన్ని రంగాల్లోనికి ముందుకు రావాలన్నారు. గత ఏడాది ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు కల్పించడంతో లక్షలాది ఉంది మహిళలు సంతోషంగా వారి ప్రయాణాలను కొనసాగిస్తున్నారు. వారికి వృత్తి, వ్యాపారాల్లో, వేడుకల్లో, బంధువులతో మమేకం అవ్వడానికి ఈ ఉచిత బస్సు ప్రయాణం ఎంతో ఆర్థిక సహకారంగా నిలుస్తున్నదని, నేడు దివ్యాంగులకు కూడా ప్రవేశ పెట్టడం ఎంతో సంతోషించదగిన విషయం అన్నారు. 21 క్యాటగిరిలకు చెందిన దివ్యాంగులకు ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రభుత్వం అందిస్తున్నదని, జిల్లాలోని పల్లె వెలుగు, ఆల్ట్రాపల్లి వెలుగు, ఎక్స్ప్రెస్ మొత్తం 220 బస్సు సర్వీసులలో ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. జిల్లాలోని 26 వేల మంది దివ్యాంగులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందనున్నట్లు తెలిపారు. భీమవరం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దివ్యాంగులకి మేలు జరగాలి, వారిని సమాజంలో ఉన్నత స్థాయిలో నిలబెట్టాలని ఆలోచినచేసి దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఇప్పటికే మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని ఎంతో సంతోషంగా ప్రయాణాలను కొనసాగిస్తున్నారన్నారు. ప్రయాణాన్ని దివ్యాంగులు కూడా పెట్టాలని ఆలోచన చేసింది ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈరోజు మీతో పాటు మేము కూడా ప్రయాణం చేసి మిమ్మల్ని మా ఇంటికి తీసుకెళ్లి భోజనం పెట్టాలని ఆలోచన కూడా చేయటం జరిగిందన్నారు. వికలాంగులు, దివ్యాంగులు అంటే చులకన భావం ఉండకూడదని, వాళ్ళని గౌరవించాలి, వాళ్ళు తోటి మన తోటి వారు, మన కుటుంబీకులు అనే భావంతో చూడాలన్నారు. పూర్తి అందత్వం కలిగిన మరియు మానసిక వికలాంగులకు సహాయకులుగా వచ్చిన వారికి కూడా ప్రయాణ చార్జీలో 50 శాతం రాయితీ కల్పించబడుతుందన్నారు. కొత్త బస్టాండ్ నుండి రెండు బస్సులలో ప్రారంభమైన ఉచిత బస్సు సౌకర్యం ఒక బస్సులో శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు ప్రయాణించి శాసనసభ్యులు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో దివ్యాంగులతో పాటు సహపంక్తి భోజనాన్ని చేయడం జరిగింది. రెండవ బస్సులో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఆర్డీవో కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం తదితరులు దివ్యాంగులతో పాటు వీరవాసరం వరకు బస్సులో ప్రయాణం చేసి కలెక్టరేట్లో దివ్యాంగులకు ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వారితో భోజనం చేసారు. బస్సు ప్రయాణంలో జిల్లా కలెక్టర్ దివ్యంగులతో మాటామంతి కలిపి వారి యోగక్షేమాలను తెలుసుకోవడంతో పాటు, వారి హక్కులను వివరించారు. సమాజంలో ఎలా మెలగాలి, సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలి అని వారికి దిశా నిర్దేశం చేశారు. బాగా చదువుకుంటే దివ్యాంగత్వాన్ని జయించవచ్చునని ఎంతోమంది దివ్యాంగులు ఉన్నత పదవులలో పనిచేస్తున్నారని ఉదాహరణగా తెలిపారు. భోజన సమయంలో జిల్లా కలెక్టర్ దివ్యాంగుల వద్దకు వెళ్లి స్వయంగా పలకరించిన సందర్భంలో వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలకు త్వరలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగ శక్తి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం ఆద్యంతం ఉల్లాసంగా ఉత్సాహంగా జిల్లా అంతట అన్ని నియోజకవర్గాల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్పర్సన్ పీతల సుజాత, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఎస్.గిరిధర్ కుమార్, భీమవరం ఆర్డీవో కే.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, భీమవరం మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ కలిదిండి సుజాత, వైస్ చైర్మన్ బండి రమేష్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మెంబర్ షబీనా బేగం, కూటమి నాయకులు వెంటే పార్థసారథి, కోళ్ల నాగేశ్వరరావు, చంద్రశేఖర్, హనుమంత రెడ్డి, శ్రీదేవి, నారాయణమ్మ, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. .







## దివ్యాంగులకు ఉచిత బస్సు సేవలు ప్రారంభించిన: డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు



**ఉండి: బ్యూరో చీఫ్ మార్చి 18, నంది పత్రిక** దివ్యాంగులకు ఉచిత బస్సు సేవలను రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు చేతుల మీదుగా ప్రారంభందివ్యాంగుల సౌలభ్యం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సేవలను బుధవారం ఉండి బస్టాండ్ వద్ద రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెండు బస్సులను ప్రారంభించి, దివ్యాంగులతో కలిసి ఉండి బస్టాండ్ నుండి కాళ్ల మండలం పెదమిరంలో ఉన్న ఉపసభాపతి క్యాంపు కార్యాలయం వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. సమాజంలో దివ్యాంగులు సమాన హక్కులతో జీవించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి కోసం అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. ఈ ఉచిత బస్సు సేవల ద్వారా దివ్యాంగుల జీవితాల్లో సానుకూల మార్పులు వస్తాయని, వారు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "దివ్యాంగ శక్తి" పథకం ఉగాది కానుకగా ప్రారంభించడం సంతోషకరమని తెలిపారు. ఈ పథకం ద్వారా ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన టికెట్ యంత్రం ద్వారా ఉచిత టిక్కెట్లు స్వయంగా జారీచేసి దివ్యాంగులకు అందజేశారు. దివ్యాంగులతో ఆప్యాయంగా మట్లాడి, వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకొని, పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహించారు. అనంతరం ఉపసభాపతి, జాయింట్ కలెక్టర్ దివ్యాంగులతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి డా. కె.సి.హెచ్. అప్పారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తిగ నాగరాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కలిదిండి రామకృష్ణంరాజు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్యాస్ కొరతలేదు ఆందోళన చెందవద్దు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి18, నంది పత్రిక** గ్యాస్ కొరత లేదని గ్యాస్ పై వస్తున్న అసత్య ప్రచారాలు నమ్మి ఆందోళన చెందవద్దని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఆరు మండలాలకు సంబంధించిన ఎమ్మార్వోలు, డిటి, గ్యాస్ ఏజెన్సీల వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్యాస్ పై వస్తున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని గ్యాస్ అందరికీ అందుబాటులో ఉందని అన్నారు. ప్రజలు ఎవరూ ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, అన్ని మండలాలకు సంబంధించి హెడ్ క్వార్టర్లలో ఎమ్మార్వో, ఏజెన్సీ, డిటి, ఎమ్మెల్యే నెంబర్లు అలాగే హెల్ప్ లైన్ నెంబర్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా తక్షణమే కాల్ చేసి పరిష్కారం పొందాలన్నారు. అలాగే హాస్టల్ లకు, స్కూల్ పిల్లలకు గ్యాస్ సదుపాయం త్వరగా అందించాలని అన్నారు. ఎవరైనా గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకుని బ్లాక్లో అమ్మితే కఠిన చర్యలు తప్పవని, అధికారులు అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందరికి గ్యాస్ అందేలాగా కృషి చేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి, మిగతా మండలాల తహశీల్దార్లు, డిటి లు, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, కౌన్సిలర్ ఉసేన్ భాష తదితరులు పాల్గొన్నారు.




## ఫ్రీ బస్సు పథకం ప్రభావం వస్త్ర వ్యాపారస్తులకు తీవ్ర నష్టం

### రెడీమేడ్ షాపులపై పడిన ప్రభావం పట్టణాలకే వినియోగదారుల మళ్లింపు



**వెలుగోడు మార్చి 18 నంది పత్రిక:** ఫ్రీ బస్సు పథకం అమలుతో గ్రామీణ ప్రాంతాల మహిళలు,యువత పట్టణాలకు సులభంగా ప్రయాణిస్తూ షాపింగ్ చేయడం పెరిగింది.ఈ పరిణామం వల్ల మండల,గ్రామ స్థాయిలో ఉన్న వస్త్ర వ్యాపారస్తులు, రెడీమేడ్ దుకాణాలు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది.ఇప్పటివరకు స్థానికంగా కొనుగోలు చేసే వినియోగదారులు, ఇప్పుడు పెద్ద పట్టణాల్లోని షోరూమ్స్,మాల్స్ వైపు మళ్లడంతో చిన్న వ్యాపారాల అమ్మకాలు గణనీయంగా తగ్గిపోయాయని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పండుగల సమయంలో కూడా అమ్మకాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.వ్యాపారస్తుల ప్రకారం,అద్దెలు, సిబ్బంది జీతాలు,విద్యుత్ బిల్లులు వంటి ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో అమ్మకాలు తగ్గిపోవడం వల్ల దుకాణాలను కొనసాగించడం కష్టంగా మారుతోంది.కొంతమంది వ్యాపారులు అప్పులు తీసుకుని వ్యాపారం నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.మరోవైపు, కొందరు వినియోగదారులు పట్టణాల్లో ఎక్కువ వేరైటీ, తక్కువ ధరలు లభిస్తున్నాయని చెబుతూ అక్కడికే వెళ్లడం మంచిదని అభిప్రాయపడుతున్నారు.అయితే స్థానికంగా కొనుగోలు చేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని వ్యాపార వర్గాలు సూచిస్తున్నాయి.ఇక నిపుణులు మాట్లాడుతూ, గ్రామీణ వ్యాపారాలను కాపాడేందుకు ప్రత్యేక రాయితీలు, ప్రోత్సాహక పథకాలు అవసరమని సూచిస్తున్నారు. స్థానిక మార్కెట్ల అభివృద్ధి,డిజిటల్ విక్రయాల ప్రోత్సాహం వంటి చర్యలు తీసుకుంటే వ్యాపారస్తులకు కొంత ఉపశమనం కలుగుతుందని అభిప్రాయపడుతున్నారు.

## జాతీయ నాయకులు ఈ తరానికి గుర్తుండిపోవాలి.



**వెలుగోడు మార్చి 18 నంది పత్రిక:**వెలుగోడు పట్టణ లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం యాజమాన్యం బుధవారం నాడు పాఠశాలలో స్వాతంత్ర సమరయోధులు, జాతీయ నాయకుల వేషధారణలతో వారి ఆహాభావాలను ప్రదర్శించి విద్యార్థుల కు పాత తరం నాయకులను మళ్ళీ ఒకసారి గుర్తించు కునేలా చేశారు. ఈ వేషధారణలో మహాత్మా గాంధీ, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీబాయి, రాజా రామ్మోహన్ రాయ్, పండిత్ జవహర్ లాల్ నెహ్రూ ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, సరోజినీ నాయుడు, సర్దార్ వల్లభాయ్ పటేల్, భగత్ సింగ్, లాలా లజపతిరాయ్, బాలా గంగాధర తిలక్, మొదలగు స్వాతంత్ర సమరయోధులు జాతీయ నాయకుల వేషధారణల తో విద్యార్థులు ఆహా భావాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.ఎఫ్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ నేటి విద్యార్థులకు మన దేశ సంస్కృతి, దేశ స్వాతంత్రం కోసం స్వాతంత్ర సమరయోధులు చేసిన ధైర్య సాహసాలు, నాటి జాతీయ నాయకులు దేశ కోసం చేసిన సేవలు నేటి విద్యార్థులకు కూడా గుర్తుపెట్టుకోవాలని మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి ఏవో అప్పియ ప్రశాంత, అనిల్, జోసెఫ్ రిచర్డ్ సన్, ఫిరోజ్ ఉపాధ్యాయ బృందం కృషి తో విజయవంతమైందన్నారు.



## భాషానగర్‌లో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**వెలుగోడు, మార్చి 18 (నంది పత్రిక):** శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం వెలుగోడు పట్టణంలోని భాషానగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.బూత్ కన్వీనర్ ముర్తుజ, క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్, నడిపి సామన్నలు టెంకాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ రోడ్డు నిర్మాణంతో స్థానికులకు రవాణా మెరుగుపడుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు ఉన్నారు.



# గ్యాస్ కోసం వేచిచూపులు... ప్రజలపై భారం పెరిగిన సంక్షోభం!






**వెలుగోడు, మార్చి 18 (నంది పత్రిక):** గ్యాస్ కొరత తీవ్ర రూపం దాల్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. రోజురోజుకూ పెరుగుతున్న డిమాండ్, అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో గ్యాస్ సరఫరా దెబ్బతినడంతో వినియోగదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా ఇరాన్అమెరికా మధ్య ఉద్రిక్తత పరిస్థితి గ్యాస్ నిల్వలు తగ్గుముఖం పట్టడం ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా కనబడుతుంది.వెలుగోడు కేంద్రంగా పనిచేస్తున్న లతా హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ ద్వారా వెలుగోడు, గడివేముల, బండి ఆత్మకూరు మండలాలకు గ్యాస్ సరఫరా జరుగుతోంది. ఈ మూడు మండలాల్లో కలిపి సుమారు 26,700 కనెక్షన్లు ఉన్నాయి. గతంలో బుకింగ్ చేసిన రెండు రోజుల్లోనే గ్యాస్ సిలిండర్ అందుకునే అవకాశం ఉండగా, ప్రస్తుతం ఒక సిలిండర్ కోసం కనీసం 8 నుంచి 10 రోజులు వేచి చూడాల్సిన పరిస్థితి.

ఏజెన్సీ నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 12వ తేదీ వరకు బుక్ చేసిన వారికి మాత్రమే గ్యాస్ అందించగలిగామని, 13వ తేదీ నుంచి బుకింగ్ చేసిన వారికి బిల్లులు ఇవ్వడం కూడా నిలిపివేశామని చెప్పారు. ప్రస్తుతం సుమారు 4,250 మంది వినియోగదారులు బుకింగ్ చేసుకున్నప్పటికీ డెలివరీ కోసం ఎదురు చూస్తున్నారు.గ్యాస్ కొరత గృహ వినియోగంతో పాటు వాణిజ్య రంగంపై కూడా పడింది. గ్యాస్ అందక కొందరు హోటళ్లు తాత్కాలికంగా మూతపడ్డాయి, మరికొందరు కట్టెల పొయ్యిలతో వంటలు చేస్తూ నష్టాలను భరిస్తున్నారు. ఇక వినియోగదారుల కు గ్యాస్ అందక బుకింగ్ చేసినప్పటికీ తీసుకోవడం మానేసినట్లు చెబుతున్నారు. ఇలాంటి వారి సంఖ్య సుమారు 1,400 వరకు ఉన్నట్లు సమాచారం.ఈ-కేవైసీ పూర్తి చేయని వ్యక్తికి బుకింగ్ సౌకర్యం లేకపోవడంతో మరిన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ-కేవైసీ వెంటనే పూర్తి చేసుకోవాలని ఏజెన్సీ నిర్వాహకులు సూచిస్తున్నారు. మరోవైపు గ్యాస్ కొరత భయంతో రోజువారీ బుకింగ్‌లు పెరిగాయి. గతంలో రోజుకు 400 నుంచి 500 బుకింగ్‌లు నమోదయ్యేవి కాగా, ప్రస్తుతం 800 నుంచి 900 వరకు పెరిగింది.పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన గ్యాస్ నిల్వలను ప్రత్యేకంగా 20 సిలిండర్లు ఉంచుతున్నామని ఏజెన్సీ వారు తెలిపారు. అయితే సాధారణ వినియోగదారులు మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంకా, 5 కిలోమీటర్ల పరిధిలో డెలివరీ ఛార్జీలు వసూలు చేయకూడదనే ప్రభుత్వ నిబంధనలు, ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కంపెనీ నిర్వాహకులు సూచన, డెలివరీ బాయ్‌ల జీతాలు, డీజిల్ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో చార్జీలు వసూలు చేస్తున్నామని తెలిపారు.గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో వినియోగదారులకు ముందే తూకం వేసి నిబంధనలు వాటిని అమలు చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ నేపథ్యంలో బుధవారం రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి గ్యాస్ ఏజెన్సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయనతో పాటు వీఆర్వో అన్వర్ ఉన్నారు. బుకింగ్ చేసి ఇప్పటికే డెలివరీ పొందిన వారి పేర్లను జాబితా నుండి తొలగించి, పెండింగ్‌లో ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అలాగే అక్రమ వసూళ్లపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఒక్కో సిలిండర్‌పై రూ.300 వరకు అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై ప్రశ్నించగా, గతంలో కొన్ని లోపాలు జరిగినప్పటికీ ప్రస్తుతం అన్ని కార్యక్రమాలను క్రమబద్ధీకరిస్తున్నామని ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు.గ్యాస్ కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యను తక్షణమే పరిష్కరించాలని, సరఫరాను సక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మహిళా సాధికారతతో సమాజ అభివృద్ధి సాధ్యం




**జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు**

**శ్రీమతి విజయ రహత్కర్**

**జిల్లాలో సమస్యలపై కట్టుదిట్టమైన చర్యలు**

**గత ఏడాదితో పోలిస్తే కేసులు తగ్గినట్లు వెల్లడి**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**

**శ్రీశైలం మార్చి 18(నంది పత్రిక)** మహిళా సాధికారతతో సమాజ అభివృద్ధి సాధ్యమని జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు విజయ రహత్కర్ అన్నారు. బుధవారం శ్రీశైలంలోని దేవస్థాన కార్యనిర్వహణాధికారి కార్యాలయం లోని మీటింగ్ హాల్ నందు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ చెప్పిన "సమాజ పురోగతిని మహిళల అభివృద్ధితోనే అంచనా వేయాలి" అనే సూక్తిని ప్రస్తావిస్తూ, మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా 550 జిల్లాల్లో 'మహిళా జనసునావి' కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు జిల్లాల్లో విజయవంతంగా నిర్వహించిన ఈ కార్యక్రమాల ద్వారా గృహ హింస, బలవంతపు శ్రమ, వృద్ధ మహిళలపై దౌర్జన్యాల వంటి అంశాలపై నేరుగా ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2022 ఏప్రిల్ 4న ఏర్పడిన నంద్యాల జిల్లా పరిపాలన, ఆర్థిక మరియు సామాజిక రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. 2025 ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు 20.27 కోట్లకు పైగా డిజిటల్ లావాదేవీలు నమోదై, వాటి విలువ రు.1.09 లక్షల కోట్లకు చేరినట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో డిఎపి ఎరువుల వినియోగంలో దేశంలో అగ్రస్థానంలో నిలవడం విశేషమని పేర్కొన్నారు. ఈ విజయాల్లో మహిళల పాత్ర కీలకమని కొనియాడారు.

**శ్రీశైలం ప్రాధాన్యత** శ్రీశైలం దేవస్థానం వద్ద ఉగాది సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివస్తారని, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం వారి ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. శక్తిపీఠం మరియు జ్యోతిర్లింగం ఒకేచోట ఉండటం "శివ-శక్తి ఏకరూపం"కు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళలపై నేరాల్లో 4.4 శాతం తగ్గుదల నమోదవడం సానుకూల పరిణామమని తెలిపారు. 'శక్తి టీమ్', 'స్త్రీ శక్తి' పథకాలు ద్వారా మహిళలకు భద్రత, సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా కోట్లాది ప్రయాణాలను సులభతరం చేసినట్లు పేర్కొన్నారు. 'ఆపరేషన్ ౧=ూాజజు' ద్వారా వేలాది అదృశ్య మహిళలు, బాలికలను గుర్తించినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గర్భిణీల కోసం 35 బర్త్ వెయిటింగ్ రూమ్‌ల నిర్మాణం, మహిళల ఉపాధి కోసం "వర్క్ ఫ్రం హోమ్" పథకం అమలు వంటి చర్యలను వివరించారు. మహిళలు, బాలికలు అదృశ్యమవుతున్న కేసులు, సోషల్ మీడియాలో అసభ్య వ్యాఖ్యలు, ఏజెన్సీ ప్రాంతాల్లో బాల్య గర్భధారణలు పెరుగుతున్న అంశాలు ఆందోళనకరమని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు సమాజానికి హెచ్చరికగా పరిగణించాలని సూచించారు. మహిళా భద్రత, సంక్షేమ పథకాల సమర్థ అమలుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని సూచించారు. ఆంగన్‌వాడీ, ఆరోగ్య, విద్యా శాఖల సమన్వయంతో బాలికల ఆరోగ్యం, పోషణపై దృష్టి సారించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ప్రోత్సాహం, బాల్య వివాహాలు, గర్భధారణ నివారణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వన్ స్టాప్ సెంటర్, 181 హెల్ప్‌లైన్ సేవలను మరింత బలోపేతం చేయాలని చైర్ పర్సన్ ఆదేశించారు. గృహ హింస నిరోధక చట్టం-2005పై విస్తృత ప్రచారం చేపట్టి, రక్షణ అధికారుల నియామకాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. మహిళా సాధికారత, భద్రత, సంక్షేమం అంశాల్లో సమగ్ర చర్యల ద్వారా నంద్యాల జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దవచ్చని అధ్యక్షురాలు ఆశాభావం వ్యక్తం చేశారు. నంద్యాల వంటి వ్యవసాయాధారిత జిల్లాల్లో మహిళల భద్రతకు 'లోకల్ కమిటీ'లు కీలక పాత్ర పోషిస్తాయని, వీటి ఏర్పాటు చట్టపరంగా తప్పనిసరని పేర్కొన్నారు. గృహ హింస చట్టం అమలులో భాగంగా రక్షణ అధికారులను నియమించాలని సుప్రీంకోర్టు ఆదేశాలను గుర్తుచేస్తూ, బాధిత మహిళలకు సమయానుకూల సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, పని ప్రదేశాల్లో మహిళలకు న్యాయం జరిగేలా లైంగిక వేధింపుల నిరోధక చట్టం (ూూా౧) కింద కమిటీలు చురుగ్గా పనిచేయడం అవసరమని వివరించారు. మహిళా భద్రత విషయంలో పోలీసు విభాగం అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఫిర్యాదుపై సున్నితంగా మరియు వేగంగా స్పందించాలని కోరారు. 'శక్తి టీమ్స్' పనితీరును మరింత మెరుగుపరుస్తూ గ్రామీణ స్థాయిలో కూడా వాటి ఉనికిని పెంచాలని సూచించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా పర్యవేక్షణను బలోపేతం చేయడం అత్యవసరమని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా పోక్సో మరియు గృహ హింస కేసుల్లో త్వరితగతిన విచారణ జరిపి బాధితులకు త్వరగా న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు మరియు చట్టాల అమలులో ఎటువంటి ఆటంకాలు లేకుండా మహిళల అభివృద్ధిని సాధించడమేనని తెలిపారు. నంద్యాల జిల్లా ఇప్పటివరకు మంచి పనితీరును కనబర్చిందని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల కోసం అధికారులు సమన్వయంతో కృషి చేయాలని మహిళా కమిషన్ అధ్యక్షురాలు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లా పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి విడిపోయి నంద్యాల జిల్లా ఏర్పడిందని కలెక్టర్ వివరించారు. ఈ జిల్లాలో ఒక పార్లమెంటరీ నియోజకవర్గం, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నట్లు తెలిపారు. భౌగోళికంగా ప్రాధాన్యం కలిగిన శ్రీశైలం క్షేత్రం నల్లమల అరణ్యాల మధ్య, కృష్ణా నది తీరాన విరాజిల్లుతూ ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి చెందిందని చెప్పారు. అక్టోబర్ 16న భారత ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలాన్ని సందర్శించడం ద్వారా ఈ ప్రాంతానికి భక్తులు, పర్యాటకుల రాక గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు.

**మహిళా, శిశు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి** జిల్లాలో మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాల అమలుపై చీజౌ ప్రతినిధి శైలజ సమీక్ష నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనలో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తోందని, ఈ కృషిని శైలజ గారు అభినందించినట్లు చెప్పారు. కౌమార దశలో ఉన్న బాలికల ఆరోగ్యం, సాధికారత కోసం "కిషోరీ బాలిక వికాసం" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. అలాగే, జిల్లాలో 1663 అంగన్‌వాడీ కేంద్రాలు కార్యకలాపాలు నిర్వహిస్తూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నాయని తెలిపారు. పిల్లల్లో స్టంటింగ్, వేస్టింగ్ సమస్యలను తగ్గించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు.

**మహిళల రక్షణకు మౌలిక వసతులు** జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మహిళల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పలు కీలక విభాగాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనాథ, నిరాశ్రయ పిల్లల కోసం శిశు గృహం ఏర్పాటు చేసామన్నారు. బాలల రక్షణ కోసం డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు వన్ స్టాప్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక, ఉద్యోగినుల కోసం జిల్లాకు రెండు వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ మంజూరయ్యాయని, ప్రస్తుతం అద్దె భవనాల్లో కార్యకలాపాలు ప్రారంభించి, త్వరలో శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించామని అధికారిణి తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే కేసుల సంఖ్య 722 నుండి 500కు తగ్గి గణనీయమైన తగ్గుదల నమోదైందని చెప్పారు. జూన్ 24 తర్వాత వివాహాలు అధికంగా జరిగే అవకాశముండటంతో, అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుని మరింత కఠినంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కేవలం కౌన్సెలింగ్ ద్వారా ఆశించిన ఫలితాలు రావడం లేదని, అందువల్ల ఎఫ్ఐఆర్ నమోదు చేయడం వంటి కఠిన చర్యలు కూడా అమలు చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ జిల్లా ఏర్పాటైనప్పటి నుండి మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పలు సమర్థవంతమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు జిల్లాలోని మొత్తం 40 పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక మహిళా హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రతి సోమవారం ప్రత్యేక పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ (ౄ+=ా) నిర్వహిస్తూ మహిళల సమస్యలను వేగంగా పరిష్కరించే చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వుమెన్ పోలీస్ స్టేషన్‌లో ఇద్దరు సీఐలు, ఇద్దరు ఎస్సైలు మరియు 20 మంది సిబ్బంది సేవలందిస్తున్నట్లు ఎస్పీ ఇటీవల సంవత్సరాల్లో మహిళలపై జరిగే నేరాల నియంత్రణలో గణనీయమైన పురోగతి కనిపిస్తోందన్నారు. 2024తో పోలిస్తే 2025లో మహిళలపై నేరాలు సుమారు 10 శాతం తగ్గగా, ముఖ్యంగా అత్యాచార కేసులు 60 శాతం వరకు తగ్గాయన్నారు. జిల్లాలో శక్తి బృందాలు (రాష్ట్రూన్‌ఊ ంఖుఎం) కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. మొత్తం ఆరు బృందాలు పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో పర్యటిస్తూ మహిళా రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదనంగా, నేరాలు జరిగే అవకాశమున్న హాట్‌స్పాట్ ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తూ అప్రమత్తత పెంచుతున్నామన్నారు

## ఉగాది పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు



**అమరావతి బ్యూరో చీఫ్ మార్చి 18 నంది పత్రిక** తెలుగు ప్రజల సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే ఉగాది పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్ మరియు పాడి పరిశ్రమల శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది కొత్త ఆరంభాలకు, ఆశయాలకు సంకేతమని, ఈ నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, రైతుల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో సమర్థవంతంగా పనిచేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులు, కార్మికులు, మహిళలు, యువత అన్ని వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఉగాది సందర్భంగా రైతులకు 'అన్నదాత సుఖీభవ 3.ూ', దివ్యాంగ శక్తి వంటి పథకాలను అమలు చేసి ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం అనే ద్వంద్వ లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఈ తెలుగు నూతన సంవత్సరం రాష్ట్రానికి మరింత అభివృద్ధి, ప్రజలకు మరింత సంతోషం తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ ఉగాది పండుగ రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం నింపాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పరాభవనామ ఉగాది !

కాలం ఒక ప్రవాహం! కాలం దైవ స్వరూపం. నిరంతరంగా సాగుతూనే ఉంది. ఈ ప్రకృతి ఎప్పుడు మొదలయ్యిందో తెలియదు కానీ..మానవుడు తనకు ఊహ తెలిసి, జ్ఞానం సముపార్జించాక సూర్యచంద్రుల గతులను బట్టి..కాల నిర్ణయం చేశాడిన చెబుతారు. పురాణాల ప్రకారం కాలం అనంతం. కాలానికి తగ్గట్టుగా కర్మలు నెరవేర్చడంతోనే మనిషి 'జ్ఞాన ప్రయాణం' మొదలైంది. అదే ఈ యుగానికి.. 'ఆది' అయింది. కాల మహిమను గుర్తు చేసుకుంటూ తెలుగు వారు చేసుకునే మొదటి పండుగే ఉగాది! చైత్రమాసం...వసంత రుతువు కూడా కాలానికి మార్పుగా గుర్తించాలి. ఉగాది నుంచే బ్రహ్మదేవుడు సృష్టి ఆరంభించాడని, యుగాది కాస్తా ఉగాది అయ్యిందన్న ప్రచారం కూడా ఉంది. కాలాన్ని ఆపడం, దానికి ఎదురెళ్లడం ఎవరి తరమూ కాదు. అయితే, మనిషి తన అవసరాలకు అనుకూలంగా కాలాన్ని విభజించుకున్నాడు. అలా కాలాన్ని పరిశీలించుకుంటూ దానికి తగ్గట్లు నడుచుకుంటూ తన బుద్ధికి పదును పెట్టుకున్నాడు. అలా ఉగాది పండుగను తొలి అడుగుగా గుర్తించాడు. చైత్రశుద్ధ పాడ్యమి సూర్యోదయ సమయంలో బ్రహ్మ ఈ జగత్తును సంపూర్ణంగా సృష్టించాడు. అని సమాధానం చెప్పాడు. ఇది ఇలా ఉంచితే మన దేశంలో పుష్య-మాఘ మాసాలు పంటలు పండి ప్రకృతి రసభరితంగా ఉండేకాలం. ప్రజలు తమ శ్రమ ఫలితాన్ని కట్టెదుట చూస్తూ పొంగి పోతారు.ఇదే మొదట్లో మన సంవత్సరాది. దీనిని సూచించే దినం మకర సంక్రమణం.ఇది మార్గశిర- పుష్య-మాఘమాసాల మధ్యన వచ్చేది విషువత్కాలం. విషువత్కాలమంటే పగలూ రాత్రీ సరిసమానంగా ఉండే కాలం. సమరాంత్రిందివే కాలే విషువత్ అన్నాడు అమరసింహుడు. ఈ విషువత్తులు రెండు.మకర సంక్రాంత్రి అలాంటి విషువత్తు లలో ఒకటి. ఈనాటి నుంచి ప్రకృతిలో క్రొత్త క్రొత్త మార్పులు కలగడం ఆరంభం అవుతుంది.మనకొక సంవత్సరమైతే దేవతలకొక దినం. వారి దినం మేషంతో ప్రారంభమౌతోంది; మానవుడు ఋతువులు తన లెక్కలకు ముందు వెనుకలుగా రావడం చూచి, సూర్యచారాన్ని తక్కిన గ్రహాల చారాన్ని లెక్కలు కట్టసాగాడు.సూర్యుడు విషువత్తులో ప్రవేశించిన నాటినుంచి లెక్కకట్టి రాసులు విభజించాడు. ఈవిధంగా నభో మండలం- 12 భాగాలు అయినది. ఆరాసులతోనే మాస సంకేతం చేసుకున్నాడు. సూర్యుడు ఒక రాశినుంచి మరొకరాశికి ప్రవేశించడానికి దాదాపు 30, 31 దినాలవుతుంది. కాని చంద్రుని వృద్ధిక్షయాలతో ఏర్పడిన నెలకు, తర్వాత సూర్యమానపు నెలకూ క్రమంగా నెలవారా రావడం మొదలైంది. చంద్రమానానికి 19 సం.లకు ఏడు అదనపు నెలలు చేర్చి రెండు మానాలను సర్దుకోవలసి వచ్చింది.కనుకనే ప్రతి మూడోఏటా చంద్రమాన సం.లో ఒక అధిక మాసం వస్తూవుంటుంది. నిజానికి చంద్రమానమే వేదకాలం నుంచి ఆచరణలో ఉన్నదేమో!! సౌరమానం వ్యవహారంలో ఉన్న ప్రాంతాలలోనూ వైదిక కర్మలకు చంద్రమానాన్ని అనుసరించడమే దీని ప్రాచీనతకు ప్రమాణం. ఉత్తరాయణం వసంత రుతువు శుక్ష పక్షం ప్యాడ్యమి తిథి.. ఉగాది పండుగ ఈ ఏడాది మార్చి 19న వచ్చింది. అనాదిగా వస్తున్న ఈ ఉగాది.. 'యుగాది'. అన్న సంస్కృత పదం నుంచి పుట్టింది. మన వేదాలకు మంత్ర సృష్టి జరిగిన రోజు. సూర్యుడు మేషరాశిలో ప్రవేశించే రోజు. కాలం వసంతంలోకి అడుగు పెట్టిన రోజునే ఉగాది. పండుగగా, కొత్తసంవత్సరాదిగా తెలుగువాళ్లు జరుపుకుంటున్నారు. వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో ఈ ఉగాది జరుపుకోవడం ఆచారంగా వస్తోంది. మన సంప్రదాయంలో ఏ పండుగను చూసినా అది ప్రకృతితో ముడిపడి ఉంటుంది. అందులోనూ ఉగాది అయితే దాన్ని ఏకోణంలో చూసినా ప్రకృతి ఆధారంగానే కనిపిస్తుంది. వసంత రుతువు వచ్చిందని తెలియజేసే పండుగఉగాది. ఉగాది నాటికి చుట్టు పక్కన ఏ చెట్టును చూసినా లేత ఆకులతో పచ్చగా కనువిందు చేస్తుంటుంది. ఆ సంతోషం కోయిల పాటల్లో, నెమలి నాట్యాల్లో కనిపిస్తుంది. ఉగాది పండుగ వెనక ఉన్న కథనాన్ని ఒక్కొక్కరూ ఒక్కో విధంగా చెప్తారు. ఉగాది.. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. జన్మ ఆయుష్షు అని అర్థాలు ఉన్నాయి. వీటికి అది ఉగాది అంటే ఈ ప్రపంచంలో పుట్టిన ప్రతి జీవి ఆయుష్షుడు మొదటిరోజునే ఉగాదిగా మారిందంటారు. చైత్ర శుద్ధ పాడ్యమి నాడే కలియుగం మొదలైందని.. త్రేతాయుగంలో ఉగాది రోజే శ్రీరాముడికి పట్టాభిషేకం జరిగిందని మరో కథనం.. ఈ రోజే శ్రీమహావిష్ణువు మత్స్యావతారంలో సోమకాసురుని సంహరించి వేదాలను బ్రహ్మకు అప్పగించాడని, బ్రహ్మదేవుడు సృష్టిని మొదలు పెట్టిన రోజే ఉగాదని అంటారు. మొదటి తెలుగు చక్రవర్తి శాలివాహనుడు. ఉగాది రోజునే సింహాసనాన్ని అధిష్టించాడనేది కూడా ప్రచారంలో ఉంది. ఉగాది రోజు నుంచే తెలుగు సంవత్సరం మొదలవుతుంది. కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగగా పేరుగాంచింది. అయితే, తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉగాదిని గొప్పగా జరుపు కుంటారు.. కర్నాటకలో ఉగాదిమహారాష్ట్రలో గుడిపాడ్వా, తమిళనాడులో 'పుత్తాండు అనే పేరుతో, కేరళలో 'విషు', పంజాబ్‌లో 'వైశాఖీ', బెంగాల్లో పొయ్లా బైశాఖ్ ' అనే పేర్లతో ఉగాది జరుపుకుంటారు. రెండు మూడు రోజుల ముందు నుంచే పండగ పనులు మొదలవుతాయి. ఉగాది రోజు పొద్దున్నే ఇంటిని శుభ్రం చేసుకుంటారు. తైల అభ్యంగన స్నానం చేసి గుమ్మానికి మామిడి తోరణాలు, వేపాకు తోరణాలు కడతారు. కొత్త బట్టలు వేసుకొని కొత్త కుండ కొనడంతో సందడి మొదలవుతుంది. ఒకవైపు పచ్చడి తయారు చేస్తుంటే..మరోవైపు వేడివేడిగా భక్ష్యాలు తయారవు తుంటాయి. ఉగాది పచ్చడి...వంటలు ఇష్టమైన దేవునికి నైవేద్యంగా పెట్టి కొత్త సంవత్సరం అంతా శుభం కలగాలని కోరకుంటారు. తర్వాత ఇంటిల్ల పాది పరగడపున ఉగాది పచ్చడి తిని, తర్వాత.. భక్ష్యాలు తింటారు. కొత్త పనులు, కొత్త వ్యాపారాలు కూడా ఉగాది నాడు మొదలు పెడుతుంటారు కొందరు. ఉగాది రోజు పంచాంగ శ్రవణం చేస్తారు. ఈ పంచాంగ శ్రవణం వినడం పట్ల ఈ సంవత్సరంలో జరగబోయే మంచి చెడులతో పాటు పరిణామాలు తెలుసుకుంటారు. కలియుగంలో నక్షత్ర ఫలితాలతో పాటు రాశిఫలాలు.. ఆదాయ వ్యయాలు, రాజపూజ్య అవమానాలు తెలుసుకుంటారు. ఇది జాగ్రత్తగా నడుచుకోవడానికి ఉపయోగపడుతుంది.

## ఉగాది రోజు ఆలయదర్శనం శుభం

తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని మార్చి 19వ తేదీ గురువారం ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. ఈ రోజు ఏం చేస్తే.. ఏడాదంతా అదే జరుగుతుందనే ఒక భావన తెలుగు ప్రజలలో బలంగా ఉంది. గతేడాది కొంత కష్టంగా ఉంది. ఈ ఏడాది అయినా బాగుంటుందా అని చాలా మంది అనుకుంటూ ఉంటారు. అలాంటి వారు ఉగాది పర్వదినం వేళ.. ఇలా చేయడం వల్ల ఏడాదంతా శుభ ఫలితాలు పొందవచ్చని పండితులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల కష్టాలు తొలగి.. ఆనందంగా ఉండొచ్చని అంటున్నారు. కొత్త ఏడాది ఎలా ఉండబోతోంది.. గ్రహాల ప్రభావం ఏ రాశుల మీద ఎలా ఉందనేది పండితుల ద్వారా తెలుసుకోవచ్చు. ఈ పండగ రోజు.. దేవాలయానికి వెళ్లి దర్శనం చేసుకుంటే కుటుంబానికి శుభం కలుగుతుందని పండితులు చెబుతారు. ఆ రోజు పెద్దల ఆశీర్వాదం తీసుకోవాలి. అలా తీసుకోవడం వల్ల ఆయురారోగ్యాలు, విజయాలు కలుగుతాయి. ఉగాది వేళ.. మీకు తోచిన వాటిని దానం చేస్తే ఎంతో పుణ్యం కలుగుతుంది. అన్నదానం, వస్త్రదానం ఇలా ఏదైనా చేయవచ్చు. ఉగాది రోజు కొత్త పనులు ప్రారంభిస్తే మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com